16-10Pg1exHMNWJQE.qxd:16-10Pg1exHMNWJQE.qxd 01/01/01 9:48 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 258 పేజీలు: 12 వెల: 6.50




ఏపిలో రోడ్ల అభివృద్ధికి రూ.400 కోట్లు కేంద్రమంత్రి గడ్కరీ 2లో

జమ్ము-కాశ్మీర్‌లో నేడే ఒమర్ సర్కార్ ప్రమాణం 9లో

## మహారాష్ట్ర, జార్ఖండ్‌కు మోగిన నగారా




### నవంబరు 13, 20న అసెంబ్లీ ఎన్నికలు
### 23న ఫలితాల వెల్లడి
### యుపిలోని 9 అసెంబ్లీ సీట్లు, కేరళ వాయనాడ్ ఎంపి సీటుకు కూడా 13నే పోలింగ్
### షెడ్యూలు విడుదల చేసిన సిఇసి రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. అదే నెల 23న ఫలితాలు వెల్లడిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన 30వ తేదీన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబరు 4వతేదీలో ముగుస్తుంది. అదే నెల 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది.

**జార్ఖండ్‌లో రెండు విడతలు:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జర గనున్నట్లు సిఇసి రాజీవ్‌కుమార్ ప్రకటించారు. తొలి విడత నవంబరు 13, రెండో విడత నవంబరు 20న జరుగుతుంది. తొలివిడతఎన్నికలకు ఈ నెల18న నోటిఫికేషన్ వెలువడుతుంది. >>2

## వచ్చే ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి

### పారిశ్రామికీకరణలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలుపుతాం
### 'సూపర్ సిక్స్' అమలుకు ప్రాధాన్యం
### ప్రభుత్వ విధానాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇబ్బంది కలిగించొద్దు: సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై అత్యంత విశ్వసనీయతను కలిగి ఉన్నారని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రానున్న 5 ఏళ్ళలో 20లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు.ఇందుకు ప్రణాళికను రూపొందించినట్లు స్పష్టం చేసారు. ప్రభుత్వ విధానాలకు ఇబ్బంది కలిగించే రీతిలో కూటమి ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు వ్యవహరించకూడదని సీఎం ఆదేశించారు.ఈ విషయంలో తాను చాలా కచ్చితంగా వ్యవహరిస్తానని తెలిపారు. ఇసుక,మద్యం పాలసీలతో సహా పలు పాలసీలపై వరుసగా రెండవ రోజు సీఎం చంద్రబాబు సమీక్షించారు.ఆర్థికశాఖపైన ఆయన రివ్యూ చేసారు.ఏపీ సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికలల్లో ఇచ్చిన వాగ్దానాలకు అమలకు అనుగుణంగా అనేక చర్యలు చేపట్టారు. సూపర్ సిక్స్ అమలుపై ఆయన ప్రత్యేక దృష్టిపెట్టారు.ఎన్నికల వాగ్దానాల్లో అధికారం చేపట్టిన వెంటనే పెన్షన్ పెంపును రూ.4వేలు చేసి అమలు చేస్తున్నారు.అందుబాటులోకి అన్నా క్యాంటీన్లు వచ్చాయి. దీపావళి నుంచి ఉచిత మూడు గ్యాస్ సిలెండర్లు అందజేయడానికి సన్నద్ధమవుతున్నారు.అనుసరణగా ఈ క్రమంలో ఉచిత మహిళ బస్సు ప్రయాణం అమలులోకి తీసుకుని రానున్నారు,.ప్రభుత్వ కార్యక్రమాలపై నిరంతర సమీక్షల్లో భాగంగా ఆయన అనేక కార్యక్రమాలు అమలుపై క్రియాశీలక ఆలోచన చేస్తూ,అధికారులకు మార్గదర్శనం చేస్తున్నారు. తెలుగు దేశం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో ముఖ్యమంనరతి చంద్రబాబు నాయుడు భేటీ అవనున్నారు. ఈ నెల 18న ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలతో సమావేశం అవనున్న సీఎం పార్టీ బలోపేతం, సభ్యత్వం ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం ఇసుక వ్యవహారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటి అవుతున్నారు. అలాగేఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు దరఖాస్తుల దాఖలు దవలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే, మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనే ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తి >>2

## పోలవరం డయాఫ్రం వాల్ 2025 నవంబరుకు పూర్తి

### తర్వాత రెండేళ్లలో ప్రాజెక్టుకు తుదిరూపం: మంత్రి నిమ్మల

**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబరులో ప్రారంభించి 2025 నవంబరు నాటికి పూర్తి చేయాలని జలవనరులశాఖ ప్రణాళిక రూపొందించింది.రాష్ట్ర జలవనరులశాఖమంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వ రరావులు పోలవరం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. అవసరమైన పరిశోధనలు పరీక్షలు పూర్తి చేసుకుని డిజైన్లు రూపొందించికుని ప్రధాన డ్యాం నిర్మాణం మొత్తం 2025 నవంబరులో ప్రారంభించి 2027 జులై నాటికి పూర్తి రూపం ఇవ్వాలని ప్రతిపాదించారు. పోలవరం అధికారులు, నిర్మాణ ఏజెన్సీ తదితరులు కలిసి ప్రాథమికంగా ఈ షెడ్యూలును రూపొందించారు. విదేశీ నిపుణుల బృందం, కేంద్ర జలసంఘం, డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ నిపుణులు పోలవరం అధికారులతో నవంబరు మొదటి వారంలో వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. డిజైన్ల నుంచి నిర్మాణం వరకు అందులో సమగ్రంగా చర్చిస్తారు. అక్కడే ఈ నిర్మాణ షెడ్యూలుకు స్పష్టమైన రూపం రానుంది. చీఫ్ ఇంజినీరు నరసింహమూర్తి నిర్మాణ ప్రక్రియకు సంబంధించిన ప్రణాళిక సమర్పించారు. డయాఫ్రంవాల్ డిజైన్లను అఫ్రి డిజైన్ కన్సల్టెన్సీ అక్టోబరు 16 నాటకి పూర్తి చేసి పోలవరం ప్రాజెక్టు అథారిటీకి సమర్పించనుంది. ఈ డిజైన్లపై నవంబరు మొదటివారంలో జరిగే వర్క్‌షాపులో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు కేంద్రజలసంఘం, విదేశీ నిపుణుల బృందం ఈ డిజైన్లను నవంబరు 15వ తేదీలోపు ఆమోదించాల్సి ఉంటుంది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణంలో మెటీరియల్‌ను ఎలా సమ్మిళితం చేయాలన్న దానిపై తిరుపతి ఐఐటీ నిపుణుల ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. వర్క్‌షాపులోవాటిని సమర్పించి చర్చిస్తాం. డయాఫ్రం వాల్ కట్టడంలో ప్యానెల్ నిర్మాణానికి కట్టర్‌ను ఏర్పాటు చేసే వాల్‌ప్లాట్‌ఫాం డిసెంబరుకు ప్రారం >>2



మంగళవారం అధికారులతో పోలవరంపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

## జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులు వీరే

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొందరు మంత్రులకు రెండు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. శ్రీకాకుళం-కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం-వంగలపూడి అనిత, పారతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ-అచ్చెన్నాయుడు, విశాఖపట్నం-డోలా బాలవీరాంజనేయస్వామి, అల్లూరి సీతారామరాజు-గుమ్మిడి సంధ్యారాణి, అనకాపల్లి- కొల్లు రవీంద్ర, కాకినాడ-పొంగూరు నారాయణ,తూర్పుగోదావరి-నిమ్మల రామానాయుడు, ఏలూరు - నాదెండ్ల మనోహర్, పశ్చిమగోదావరి, పల్నాడు - గొట్టిపాటి రవి కుమార్, ఎన్టీఆర్- సత్యకుమార్ యాదవ్, కృష్ణా-వాసంశెట్టి సుభాష్, గుంటూరు-కందుల దుర్గేష్, బాపట్ల-కొలుసు పార్థసారథి, ప్రకాశం-ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు-ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల- పయ్యావుల కేశవ్, అనంతపురం-టీజీ భరత్, శ్రీసత్యసాయి, తిరుపతి-అనగాని సత్యప్రసాద్, వైఎస్ఆర్-ఎస్.సవిత, అన్నమయ్య-బీసీ జనార్ధన్ రెడ్డి, చిత్తూరు-మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నియమితులయ్యారు.

## పలు ప్రాంతాలకు అతిభారీ వర్ష సూచన

**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. తదుపరి రెండు రోజులలో పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, దక్షిణకోస్తా తీరాల వైపు కదలనుంది. దీని ప్రభావం మరో 48గంటలు దక్షిణకోస్తా, రాయలసీమలో విస్తృతంగా వర్షాలు కురవనున్నాయి. కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలుచోట్ల అత్యంత భారీ వర్షాలకు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇవాళ పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్‌జిల్లా, గుంటూరు, బాపట్ల ,పల్నాడు,ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పారు. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35-55 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని మత్స్యకారులు వేటకు వెళ్లరా >>2



### ఎగువ వర్షాలతో ప్రకాశం బ్యారేజీకి వరద

**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎగువన మహారాష్ట్ర తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా నదిలోకి మళ్లీ వరద చేరతోంది. సోమవారం ప్రకాశం బ్యారేజీకి 45వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చినట్లు ఏఈ దినేశ్ తెలిపారు. ఆ వరదను సముద్రంలోకి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు >>2

## కొత్త మద్యం పాలసీ నేటి నుంచి అమలు



### గణనీయంగా పెరిగిన డిజిటల్ చెల్లింపులు

**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో నూతన మదనయం పాలసీ తేదీ ఖరారైంది. ఈనెల 16 నుంచి రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది. ప్రతి మద్యం దుకాణంలోనూ డిజిటల్ పేమెంట్స్ జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది . గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకువచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. జూన్ నుంచి ప్రతినెలా 9%పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని అవలంబించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయనుంది ప్రభుత్వం. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ ప్రక్రియ విజయ వంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకుగాను 89882 దరఖాస్తులు వచ్చాయి. వీటిని లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించారు.ఆ విధంగా 3,396వరకు మద్యం షాపులను దరఖాస్తుదారులక కేటాయించారు.రాష్ట్రంలో అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40, అత్యధికంగా తిరుపతి జిల్లాల్లో 227 దుకాణాన్ని నోటిపై చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయ్యేసరికి మొత్తం 3396 మద్యం దుకాణాలకు రాష్ట్రవ్యాప్తంగా 89882 దరఖాస్తులు వచ్చాయి. నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో ప్రభుత్వానికి రూ.1797.64 కోట్ల మేర ఆదాయం సమకూరింది. తిరుపతి, శ్రీసత్యసాయి,బాపట్ల అన్నమయ్య, ప్రకాశం, పల్నాడు వంటి జిల్లాల్లో దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. ఆయాజిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో ముఖ్యనేతలు దరఖాస్తులు వేయనివ్వ కుండా అడ్డుకోవటం, కొన్నిచోట్ల మద్యం వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడడంతో ఈ పరిస్థితి తలెత్తింది. తాడిపత్రి, కమలాపురం వంటి నియోజకవర్గాల్లో ఒక్కో దుకాణానికి రెండు మూడేసి దరఖాస్తులే వచ్చాయి. రాష్ట్రంలో సగటున ఒక్కో మద్యం దుకాణానికి 26 దరఖాస్తులు దాఖలయ్యాయి. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 51-52 దరఖాస్తులు పడ్డాయి.సగటున ఒక్కో దుకాణానికి ఏలూరు >>2

## అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం

### లక్షలాది మంది భక్తులు హాజరు
### భారీ ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసిన ఉత్సవం
### అశోక్ గజపతి రాజుతో పాటు మంత్రులు కొండపల్లి, సంధ్యారాణి హాజరు



మంగళవారం విజయనగరంలో సిరిమాను సంబరం,సిరిమానుపై అధిరోహించిన పూజారి వెంకటరావు

**విజయనగరం,అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కేంద్రం విజయనగరంలో మంగళవారం ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లమ్మ సిరిమాను సంబరం అంబరాన్ని తాకింది.లక్షలాది మంది భక్తులు ఈ ఉత్సవాన్ని వీక్షించి తరించారు. మెయిన రోడ్డులో ఉన్న పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి ఈ సిరిమాను సమీపంలోని విజయనగరం పూసపాటి గజపతుల కోట వరకు మూడు సార్లు తిరిగింది. సిరిమాను పై పూజారి బంటుపల్లి వెంకటరావు సాంప్రదాయ బద్ధంగా కూర్చుని ఉండగా భక్తులు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం సిరిమానును కదిలించి అమ్మవారి ఆలయం నుంచి కోట వరకు మూడు సార్లు తిప్పారు.ఈ సిరిమాను ఉత్సవం చూసేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు హాజరై సిరిమాను వేడుకను తిలకించారు. సిరిమానుకు ముందు బెస్తవారి అంజలి రథం, తెల్లఏనుగు తదితర వాహనాలు కూడా తిరిగాయి. ముందు నుంచి పగడ్బందీగా చేసిన ఏర్పాట్లు మేరకు ఎలాంటి ఆలస్యం జరుగకుండా సకాలంలోనే సిరిమాను ఊరేగింపును నిర్వహించారు. సుమారు 3.30 గంటల ప్రాంతంలో సిరిమాను తొలి సారి కదలగా 5.15 గంటల సమయానికి మూడు సార్లు పూర్తయి తిరిగి సిరిమాను ఆలయ సమీపంలోని మూడులాంతర్లకు చేరింది. ఎలాంటి అపశృతులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండానే ఉత్సవం విజయవంతం కావడంతో దేవాదాయశాఖ అధికారులతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.గతంతో పోలిస్తే ఈ ఏడాది జన ప్రవాహం ఎక్కువే వచ్చినప్పటికి పోలీసులు నాలు గు వైపులనుంచి కోట సమీపానికి పెద్ద సంఖ్యలో భక్తులు రాకుండా ఎక్కడికక్కడ బారికేడ్లు కట్టి భక్తులను నిలువరించడంతో ఎలాంటి రద్దీ లేకుం డా ఉత్సవం పూర్తయింది .భక్తులు దూరం నుంచే సిరిమానును వీక్షించి నమస్కారం చేసుకునా న్నరు. మొక్కులు చెల్లించుకున్నారు. సిరిమాను ఉత్సవం అనంతరం ఆలయం వద్దకు మొత్తం జనం చరుకునేందుకు ప్రయత్నించడంతో ఆ ప్రాంతం రాత్రి వరకు కిక్కిరిసింది. విజయనగరం ఎస్పి వకుల్ జిందల్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట యింది. కాగా సిరిమాను ఉత్సవాన్ని పూసపాటి వంశీయులకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఆయన సతీమణి సునీలా గజపతిరాజు, ఆయన కుమార్తె విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజులతో పాటు రాష్ట్ర ఎంఎస్ఎంఇశాఖ >>2



## సజ్జలకు లుకౌట్ నోటీసు

### ఢిల్లీ ఎయిర్‌పోర్టులో అడ్డుకున్న అధికారులు

**అమరావతి, అక్టోబరు 15,ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వ హయాంలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ మాజీ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళవారం ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీ కేసులో నిందితుడిగా సజ్జల ఉండటంతో ఆయన విదేశాలకు వెళ్లకుండా లుక్‌అవుట్ నోటీసు జారీ అయ్యింది. ఇప్పటికే ఈ కేసులో పలువురు ఐపిఎస్ అధికారులు, పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు.ఈ కేసు >>2




## జగన్ ప్రభుత్వం జీవో 24ను కొట్టి వేసిన హైకోర్టు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రైవేటు అన్‌ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఒకటో తరగతిలో 25శాతం విద్యార్థులకు రిజర్వేషన్ ఇవ్వాలంటూ జగన్ ప్రభుత్వం >>2

16-10pg2exHMNWJQE.qxd:16-10pg2exHMNWJQE.qxd 01/01/01 10:05 AM Page 1





మంగళవారం కోట బురుజుపై నుంచి ఉత్సవాన్ని వీక్షిస్తున్న అశోక్‌గజపతిరాజు తదితరులు

# అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం

>> మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఉండి ఎంఎల్ఏ రఘు రామకృష్ణంరాజు, విజయనగరం , విశాఖపట్నం ఎంపిలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, తదితరులు కోట బురుజు పై నుంచి వీక్షించారు. కాగా ఎం ఎల్సి బొత్స సత్యనారాయణ, ఆయన సతీమణి, మాజీ ఎంపి బొత్స ఝాన్సిలక్ష్మి ప్రతి సంవత్సరం లాగానే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద కుర్చుని సిరిమాను ఉత్సవాన్ని వీక్షించారు. సిరిమాను ఉత్సవానికి ముందు మంత్రులు కొండపల్లి శ్రీనివాస్,గుమ్మడి సంధ్యారాణి, ఎంఎల్ఎలు అదితి గజపతిరాజు,రఘురామకృష్ణంరాజు, ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్ తదితరులు పైడితల్లి అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవానికి పోలీసు శాఖ రాష్ట్ర అదనపు డిజిపి ప్రతాప్, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్ తదితరులు కూడా హాజరు కాగా ముఖ్య ఉత్సవ అధికారిగా త్రినాధ్ వ్యవహరించారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌కు మోగిన నగారా

>> 25వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 28న నామినేషన్ల పరిశీలన, 30వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజక వర్గాలకు నవంబరు 13న పోలింగ్ జరుగుతుంది. ఇకపోతే.. రెండో విడత నోటిషికేషన్ ఈ నెల 22న వెలువడుతుంది. 29వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబరు 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబరు 1వతేదీతో ముగుస్తుంది. నవంబరు 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబరు 23న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు.
కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు వచ్చే నెల 26తో ముగుస్తోంది. ఈలోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే యేడాది జనవరి 5వ తేదీలో ముగుస్తుంది. మహారాష్ట్ర బిజెపి, శివసేన, ఎన్‌సిపితో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది.

**యుపిలో ఉప ఎన్నికలు.. 9 స్థానాలకు వచ్చే నెల 13న ఉప ఎన్నికలు:** న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికల తేదీని ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. నవంబరు 13న పోలింగ్ జరగనుండగా, నవంబరు 23న ఫలితాలు వెల్లడిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బిజెపి 3, రాష్ట్రీయ లోక్‌దళ్, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యుపిలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలకూ ఉప ఎన్నికలు తప్పనిసరి అయింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి యుపిలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి. రాహుల్ గాంధీ రాజీనామా కారణంగా ఖాళీ అయిన వాయనాడ్ పార్లమెంటు సీటుకు కూడా నవంబరు 13నే ఉప ఎన్నిక నిర్వహిస్తారు.

# ఎగువ వర్షాలతో ప్రకాశం బ్యారేజీకి వరద

>> అప్రమత్తంగా ఉండాలని తాడేపల్లి తహసీల్దార్ ఓ ప్రకటనలో కోరారు. మత్స్యకారులు నదిలో చేపల వేటకు వెళ్లొద్దన్నారు.

# వచ్చే ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి

>> గతంలా ఫోన్లు చేసినట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమక్రమం పెరిగింది. మరోవైపు కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తలదూర్చ వద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇదివరకే హెచ్చరించారు. ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులకు ఏర్పాటు చేస్తోంది. వాటికి ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. వారిని నియంత్రించడానికి, ఒత్తిడి తేవడానికి ఏ ఎమ్మెల్యే ప్రయత్నించినా ఊరు కోనేది లేదు. వ్యాపారాలు చేసుకొనే హక్కు అందరికీ ఉంది. ఎవరూ అడ్డుకోవద్దు, రాజకీయ పరిపాలన అనే ప్రతిపాదనలో తలదూర్చడం కాదు. ప్రజలకు మంచిచేసే పాలన, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేయవద్దు అని ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం చంద్ర బాబు వ్యాఖ్యానించారు. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకారం టాపప్ మోడలింగ్‌లో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది.బుధవారం జరిగే మంత్రి మండలి సమావేశంలో ఇప్పటికే ప్రకటించినట్లు పారిశ్రామిక అభి వృద్ధి, ఎలక్ట్రానిక్స్,క్లీన్ ఎనర్జీ, ఎంఎస్‌ఎంఈ,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రైవేటు పారిశ్రామిక పార్కులు తదితర పాలసీలు క్యాబినేట్ ముందుకు తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రానికి ఆదాయం తీసుకుని వచ్చే రంగాలపై దృష్టిపెట్టాలన్నారు.జీఎస్టీ వసూళ్ళు వేగవంతం చేయాలన్నారు.

# పలు ప్రాంతాలకు అతిభారీ వర్ష సూచన

>> దని హెచ్చరికలు జారీ చేశారు. అల్పపీడనం కారణంగా రెండో రోజు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అధికారులు 146 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వెంకటగిరి, నెల్లూరులో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కావలి, కొడవలూరు మండలాల్లోని లోతట్టు ప్రాంతాలకు చెందినవారని పునరావాస కేంద్రాలకు తరలించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు గాలులు వీచే అవకాశం ఉన్న కారణంగా రెండో రోజు కూడా విద్యా సంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. కొనకలమెట్ల, పొదిలి, పొన్నలూరు, పామూరులో అధిక వర్షపాతం నమోదైంది. ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, సింగరాయకొండ మండలాల్లో తీరప్రాంత గ్రామాల్లో 8 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# పోలవరం డయాఫ్రం వాల్ 2025 నవంబరుకు పూర్తి

>>భానికి సిద్ధమవు తుంది. మిగిలిన కట్టర్ల ఏర్పాటుకు అవసరమైన ప్లాట్‌పాం నిర్మాణం డిసెంబరు నెల లోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. మూడు ట్రెంబచి కట్టర్‌లను రప్పిస్తున్నారు. తొలి కట్టర్ డిసెంబర్1వ తేదీ నాటికి పోలవరం చేరుతుంది. వచ్చే నెల నుంచి ప్రాధాన్యక్రమంలో అన్ని ప్రాజెక్టులకు మరమ్మతులు చేపడతామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలపై ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన వివరించారు. మేఘా ఇంజినీరింగ్ తరపున సుబ్బయ్య ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కొత్త మద్యం పాలసీ నేటి నుంచి అమలు

>> జిల్లాలో 38, తూర్పుగోదావరి గుంటూరు జిల్లాల్లో 35, విజయనగరం జిల్లాల్లో 34 , పశ్చిమ గోదావరిలో 32, కర్నూలు డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 30 దరఖాస్తులు వచ్చాయి. సగటున ఒక్కో దుకాణానికి తిరుపతి శ్రీసత్యసాయి జిల్లాలో 17, చొప్పున బాపట్ల జిల్లాల్లో 18 అన్నమయ్య జిల్లాల్లో 19, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో 20, నంద్యాల, నెల్లూరు. కాకినాడ, చిత్తూరు జిల్లాల్లో 21 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఈ జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు పడ్డాయి. 2024-26 సంవత్సరాలకు రూ.6,384 కోట్లు రెవెన్యూ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. గతంతో పోలిస్తే వచ్చే రెండేళ్ళకు మద్యం రెవెన్యూ గ్రోత్ 349%గా ఉంది.ఇక మద్యం దుకాణాల కోసం దాఖలైన దరఖాస్తులపైనే ప్రభుత్వానికి రూ.16700కోట్లపైగా ఆదాయం వచ్చిందని సమాచారం.

# ఎపికి వెళ్లి సేవలందించండి

## అక్కడి ప్రజలు వరదలతో సతమతమవుతున్నారు..

## పలువురు ఐఎఎస్‌ల అభ్యర్థనలను అంగీకరించని 'క్యాట్'

## విచారణ వచ్చే 5కు వాయిదా..

## నేడు తెలంగాణ హైకోర్టుకు ఐఎఎస్ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు15:** ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులకు కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్(క్యాట్) షాక్ ఇచ్చింది. ఏ రాష్ట్రం వాళ్లు ఆ రాష్ట్రంలో బుధవారం రిపోర్ట్ చేసి తీరాలని మంగళవారం విచారణ సందర్భంగా ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్‌ల కేటాయింపులకు సంబంధించి డీవోపిటి ఇచ్చిన ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి క్యాట్ నిరాకరించింది. ప్రతివాదులైన కేంద్రం,డివోపిటికి నోటీసులు జారీ చేస్తూ విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది. 5వ తేదీలోపు కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను క్యాట్ ఆదేశించింది. ఈనెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ,కె.ఆమ్రపాలి,ఏ.వాణీ ప్రసాద్, డి.రోనాల్డ్‌రోస్,జి.సృజనలకు కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ నుంచి ఊరట లభించలేదు. పిటీషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజా హితాన్నే పరిగణనలోకి తీసుకున్నామని క్యాట్ పేర్కొంది. 'ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫార్సులను డీవోపిటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ,ఆమ్రపాలి, వాణీప్రసాద్,రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది.ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన,హరికిరణ్,శివశంకర్ తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని,కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. డీవోపిటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.వాదనలు విన్న అనంతరం డీవోపిటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, క్యాట్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయిస్తామని ఆ ఐఏఎస్ అధికారుల తరఫున న్యాయవాదులు తెలిపారు. బుధవారం లంచ్ మోషన్‌దాఖలు చేయనున్నారు. క్యాట్ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. డీవోపిటీ ఫైనల్ కాదు, కోర్టుకు వెళ్లే హక్కు ఐఏఎస్‌లకు ఉంది అని ఐఏఎస్‌ల తరపు న్యాయవాది మీడియాకు చెప్పుకొచ్చారు. కాగా, ఉమ్మడి రాష్ట్రంలోని ఐఏఎస్,ఐపిఎస్‌లను 2014లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మధ్య విభజిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. అందులో ఐఏఎస్ అధికారులు సోమేశ్‌కుమార్,వాణీ ప్రసాద్,రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ,ఆమ్రపాలి,ప్రశాంతి ఐపిఎస్ అధికారులు అంజనీకుమార్,సంతోశ్ మెహ్రా,అభిలాష బిస్త్,అభిషేక్ మహంతిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఐఎఎస్ కేడర్‌కు చెందిన అధికారులు అనంతరాము,సృజన గుమ్మిళ్ల,ఎస్ఎస్ రావత్, ఎల్.శివశంకర్,సి.హరికిరణ్ ఐపిఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను తెలంగాణకు కేటాయించారు. విభజన తీరుపై అభ్యంతరాలు తెలుపుతూ 2014లో క్యాట్‌ను ఆశ్రయించారు. ఆ తర్వాత రంగనాథ్,సంతోష్ మెహ్రా తమ పిటీషన్లను వెనక్కి తీసుకున్నారు. మిగతా పిటీషన్లపై దర్యాప్తు జరిపిన క్యాట్ 2016లో అధికారులకు అనుకూలంగా తీర్పు వెల్లడించింది. క్యాట్ తీర్పులను సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డీవోపిటీ 2017లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఏపికి కేటాయించబడిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు ఈనెల 16లోగా ఏపీకి వెళ్లి రిపోర్ట్ చేయాలని డీవోపిటీ తాజాగా ఆదేశించిది. దీంతో పలువురు ఐఏఎస్ అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. అయితే డీవోపిటి ఇచ్చిన ఆదే శాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది.

# సజ్జలకు లుకౌట్ నోటీసు

>> లో సజ్జల రామకృష్ణారెడ్డి కీలకంగా వ్యహరించారని ఆరోపణలు ఉన్నాయి. దీనితో దర్యాప్తులో భాగంగా పోలీసులు సజ్జలను నిందితుడిగా పేర్కొన్నారు. కేసు దర్యాప్తు సమయంలో ఆయన దేశం వదిలివెళ్లకుండా గుంటూరు ఎస్పీ లుక్‌అవుట్ నోటీసును జారీ చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు స్పష్టం చేశారు. విదేశాలకు వెళ్లిన సజ్జల రామకృష్ణారెడ్డి ఢిల్లీ చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు రావడానికి ఢిల్లీ విమానాశ్రయానికి వెళ్లారు. ఆయన పాస్‌పోర్టును పరిశీలించే సమయంలో ఆయనపై లుక్‌అవుట్ నోటీసు జారీ అయిన విషయం వెలుగు చూసింది. వెంటనే ఇమ్మిగ్రేషన్ అధికారులను ఆయనను అదుపులో తీసుకుని ప్రశ్నించారు. తాను విదేశాలకు వెళ్లకుండా లుక్‌అవుట్ నోటీసు ఉందని, తాను ప్రస్తుతం దేశంలోనే ఉన్నానని, పైగా హైదరాబాద్‌కు వెళుతున్నట్లు సజ్జల ఇమ్మిగ్రేషన్ అధికారులకు వివరించారు. ఈ సమాచారాన్ని ఢిల్లీ ఇమ్మిగ్రేషన్ అధికారులు రాష్ట్ర పోలీసులకు అందించారు. రాష్ట్రపోలీసులు ఆయనను హైదరాబాద్‌కు రావచ్చుని గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సజ్జలను వదిలిపెట్టారు. అయితే అప్పటికే ఆయన ఎక్కాల్సిన ఫ్లైట్ టేకాఫ్ కావడంతో ఆయన విమానాశ్రయంలోనే వేచి ఉండి వేరే విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. కాగా ఈ విషయాన్ని రాష్ట్ర డిజిపీ ద్వారకా తిరుమల రావును మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా సజ్జలపై లుక్‌అవుట్ నోటీసు జారీ అయ్యిందని, కేసు విచారణ దశలో ఉందని స్పష్టం చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 675393
2nd Prize Rs.7000/- 75717
3rd Prize Rs.3500/-
14822 24346 34666 43632 52524
55350 59218 64793 90563 99830
4th Prize Rs.200/-
0372 0407 0752 1355 1892
2551 2698 5238 7182 8756
5th Prize Rs.100/-
1681 2371 3170 4539 4893
5149 5188 5785 7243 8557
6th Prize Rs.50/-
0151 1612 3658 5325 6434 7670
0199 1667 3679 5369 6451 7996
0267 1697 3876 5526 6452 8184
0269 1699 3900 5530 6464 8287
0421 1830 3993 5585 6498 8404
0478 1936 4018 5607 6618 8744
0528 1953 4020 5645 6660 9040
0533 2034 4057 5677 6727 9054
0863 2130 4189 5685 6732 9122
0934 2251 4278 5691 6766 9388
1052 2341 4338 5761 6770 9439
1086 2398 4449 5946 6939 9620
1099 2449 4677 5982 7021 9741
1130 2866 4682 6003 7027 9883
1298 2962 4950 6044 7244 9981
1547 3004 5027 6165 7383
1589 3331 5196 6218 7439

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 080841
2nd Prize Rs.7000/- 97127
3rd Prize Rs.3500/-
06573 19922 49085 55835 60877
64087 70480 77890 80780 94424
4th Prize Rs.200/-
0866 1819 2950 4805 5321
6111 6534 8364 8592 8604
5th Prize Rs.100/-
0493 0545 3735 3951 4756
7647 8007 8640 9348 9679
6th Prize Rs.50/-
0108 1681 2671 3954 6401 8441
0207 1746 2833 3960 6426 8522
0265 1773 2930 4160 6473 8567
0548 1828 2959 4329 6949 8568
0705 1878 3023 4565 6971 8602
0724 1980 3111 4571 7004 8649
0750 2053 3136 4622 7089 8682
0785 2161 3152 4870 7381 8781
0807 2223 3171 5016 7387 8949
1026 2323 3232 5220 7442 9358
1135 2352 3475 5287 7472 9397
1139 2359 3494 5625 7479 9659
1343 2453 3584 5762 7685 9868
1363 2468 3712 5961 8005 9883
1402 2550 3816 6043 8068 9905
1627 2606 3868 6125 8148
1678 2631 3949 6228 8418

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 723419
2nd Prize Rs.7000/- 39227
3rd Prize Rs.3500/-
04267 19484 29814 35093 52954
74858 75810 79727 82240 93959
4th Prize Rs.200/-
2734 2945 3131 3884 4464
6417 6856 8592 8745 9851
5th Prize Rs.100/-
1506 1554 2372 3747 5250
5876 6185 6801 6839 9587
6th Prize Rs.50/-
0002 2053 3632 5371 6742 8638
0077 2073 3652 5400 6862 8917
0475 2371 3820 5479 6996 9027
0616 2384 3870 5507 7083 9217
0697 2416 3905 5611 7142 9236
0770 2440 3916 5616 7152 9297
0786 2456 3956 5733 7204 9304
1092 2461 3987 5848 7300 9313
1140 2628 4080 5868 7347 9367
1145 3124 4086 5991 7483 9661
1162 3186 4438 6056 7494 9665
1164 3211 4515 6146 7547 9676
1333 3315 4760 6226 7571 9688
1459 3404 4820 6418 7669 9775
1603 3481 4908 6577 7851 9817
1670 3498 5018 6583 8089
1671 3500 5192 6642 8461

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 516182
2nd Prize Rs.7000/- 63024
3rd Prize Rs.3500/-
00946 12169 15166 19664 23701
60188 63595 72555 73864 91461
4th Prize Rs.200/-
0730 1850 1985 2032 2704
4011 4078 8386 8500 8734
5th Prize Rs.100/-
0905 1210 2182 3222 3854
6875 6892 7101 8482 8736
6th Prize Rs.50/-
0082 1990 3994 5572 7344 8402
0120 2082 4103 5654 7375 8437
0122 2401 4108 5855 7513 8537
0249 2653 4241 5861 7529 8588
0444 2718 4291 6058 7546 8700
0525 2839 4293 6084 7549 8772
0555 2900 4366 6148 7551 8796
0716 3103 4494 6301 7588 8941
1106 3167 4597 6496 7877 8955
1172 3512 4732 6542 7912 8962
1337 3542 4737 6579 7934 8997
1390 3564 4741 7004 7938 9119
1517 3612 4805 7108 8044 9133
1608 3619 4892 7140 8109 9298
1694 3650 4976 7194 8226 9347
1851 3926 5014 7217 8283
1973 3947 5486 7271 8306

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 971475
2nd Prize Rs.7000/- 27736
3rd Prize Rs.3500/-
03040 21709 24076 37531 37561
41554 71722 82863 87542 99337
4th Prize Rs.200/-
0820 2308 3034 3283 4403
4466 5528 6245 7652 8059
5th Prize Rs.100/-
0563 0775 3451 6457 6780
6834 7138 8060 8334 9994
6th Prize Rs.50/-
0055 1521 2504 4150 6374 8119
0187 1583 2679 4190 6507 8137
0222 1700 2703 4454 6526 8196
0427 1814 2743 4543 6557 8257
0485 1880 2845 4583 6743 8311
0505 1914 2904 4864 6900 8637
0539 1924 3157 5083 7033 8647
0565 1979 3224 5087 7223 8855
0575 1990 3306 5147 7236 9332
0669 2021 3323 5217 7403 9357
0739 2231 3616 5607 7414 9466
0985 2242 3620 5744 7438 9684
0998 2411 3838 5848 7555 9705
1191 2414 3929 6185 7599 9733
1254 2453 3985 6202 7657 9734
1267 2475 4023 6259 7960
1387 2478 4035 6339 8011

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 364289
2nd Prize Rs.7000/- 29699
3rd Prize Rs.3500/-
15135 23270 23616 35888 46973
71886 82607 88868 97116 98209
4th Prize Rs.200/-
0991 1469 1750 2983 5014
5532 7877 7973 8000 8760
5th Prize Rs.100/-
1022 1541 2852 2974 5481
5687 5739 5878 7438 7527
6th Prize Rs.50/-
0033 1997 3141 5160 6972 8445
0073 2057 3156 5286 7011 8485
0306 2073 3227 5454 7032 8541
0356 2167 3458 5675 7063 8626
0365 2238 3562 5698 7075 8738
0367 2429 3809 6008 7081 9047
0662 2561 3958 6132 7126 9138
0850 2563 4074 6223 7204 9435
1033 2588 4112 6233 7251 9513
1352 2736 4347 6502 7670 9514
1554 2768 4495 6573 7725 9574
1845 2853 4654 6590 7943 9739
1902 2875 4696 6593 8007 9934
1941 2889 4767 6644 8071 9952
1947 2937 4776 6676 8125 9979
1952 2954 4796 6849 8337
1972 3121 4888 6939 8393

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 347729
2nd Prize Rs.7000/- 79294
3rd Prize Rs.3500/-
00622 06865 20629 38489 46224
48695 50184 75108 81174 90012
4th Prize Rs.200/-
0884 2587 2769 4854 5186
5241 6319 6543 7001 8490
5th Prize Rs.100/-
0341 1039 2814 2978 3235
3767 3883 4697 6008 8269
6th Prize Rs.50/-
0018 1794 3113 4800 6378 8547
0090 1877 3147 4826 6555 8554
0092 1956 3308 5123 6581 8791
0131 1972 3502 5393 6628 9071
0206 2058 3503 5496 6823 9087
0234 2211 3537 5517 6981 9164
0325 2344 3636 5616 7131 9185
0362 2406 3680 5683 7267 9279
0534 2479 3772 5791 7285 9332
0646 2489 3807 5890 7626 9403
0690 2503 3836 5931 7662 9488
0702 2514 4230 5933 7721 9597
1046 2706 4270 5944 7802 9838
1170 2721 4358 5952 7966 9948
1232 2780 4362 6187 7974 9954
1271 3038 4447 6239 8356
1408 3067 4791 6326 8458

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 678876
2nd Prize Rs.7000/- 93734
3rd Prize Rs.3500/-
21046 25000 36184 37755 38603
41943 50296 58207 70247 75160
4th Prize Rs.200/-
0049 0293 2785 5204 5807
5976 8372 8689 9320 9365
5th Prize Rs.100/-
0221 0755 1603 1836 1978
3414 4351 5042 6879 8545
6th Prize Rs.50/-
0090 1908 3170 4641 6214 8141
0255 2056 3285 4648 6229 8234
0256 2068 3319 4701 6386 8240
0298 2072 3348 4768 6422 8294
0326 2237 3552 4939 6523 8413
0398 2270 3597 4988 6524 8690
0435 2319 3675 5114 6625 8762
0690 2339 3746 5223 7038 8786
0726 2504 3794 5230 7192 8800
0833 2506 3798 5280 7353 8827
0859 2550 3947 5327 7368 9115
1014 2674 4063 5431 7559 9398
1114 2707 4152 5544 7820 9712
1298 2928 4155 5623 7933 9890
1824 3000 4497 5715 7941 9895
1846 3013 4513 6140 8036
1857 3096 4608 6170 8047

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 955855
2nd Prize Rs.7000/- 59304
3rd Prize Rs.3500/-
08112 26507 27033 33210 35921
36599 40470 76973 92002 93565
4th Prize Rs.200/-
3487 4712 5546 5760 8581
8674 8843 8928 9109 9688
5th Prize Rs.100/-
0043 0196 0700 4859 5258
6179 6591 7551 9112 9750
6th Prize Rs.50/-
0046 2376 3675 5565 7322 8911
0490 2558 3763 5630 7560 8916
0584 2682 3953 5637 7689 8968
0648 2794 4170 5653 7822 9046
0662 2854 4535 5715 8240 9139
0699 2863 4566 5734 8395 9408
0728 2992 4571 5778 8401 9411
0733 3139 4615 5995 8462 9448
0848 3305 4656 6323 8496 9467
1257 3329 4708 6444 8543 9535
1365 3337 4801 6513 8617 9563
1853 3381 4843 6527 8655 9738
1894 3439 5051 6562 8723 9919
2086 3470 5072 6653 8754 9929
2201 3496 5145 6945 8757 9965
2219 3595 5295 7048 8794
2241 3621 5393 7305 8833

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 838316
2nd Prize Rs.7000/- 53052
3rd Prize Rs.3500/-
12724 15244 18908 21191 32295
47108 64530 70045 77806 87024
4th Prize Rs.200/-
0092 3863 4025 4162 4499
4936 5497 6772 8338 9595
5th Prize Rs.100/-
1173 1533 1857 2003 2530
5072 6868 7784 8190 9027
6th Prize Rs.50/-
0189 1938 3213 4549 6158 8013
0374 2136 3395 4558 6266 8218
0406 2155 3447 4610 6426 8256
0706 2249 3460 4693 6656 8329
0867 2323 3710 4697 6771 8440
0869 2330 3884 4858 6906 8837
0930 2354 3924 5084 6991 8859
0945 2410 4026 5155 7196 9011
1156 2423 4044 5291 7209 9120
1220 2475 4075 5337 7326 9161
1431 2639 4086 5573 7432 9237
1471 2819 4103 5744 7542 9437
1559 2995 4264 5816 7709 9455
1728 3033 4298 5889 7782 9504
1735 3067 4425 5893 7788 9681
1807 3120 4454 6033 7858
1876 3148 4505 6089 7988

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 436374
2nd Prize Rs.7000/- 47601
3rd Prize Rs.3500/-
14830 25582 25842 36743 47117
58335 69567 71543 82306 93233
4th Prize Rs.200/-
0720 0897 2455 2871 3121
6326 7227 7394 7472 9539
5th Prize Rs.100/-
0079 0503 1116 2388 5257
6094 6337 6384 8321 9908
6th Prize Rs.50/-
0016 1193 2505 4206 6405 8051
0123 1287 2753 4207 6431 8097
0186 1293 2819 4365 6485 8186
0198 1494 3069 4502 6491 8415
0295 1511 3117 4571 6516 8583
0419 1590 3212 4707 6732 9248
0474 1720 3365 4786 6758 9319
0606 1735 3575 4849 6823 9425
0674 1811 3580 5216 6885 9501
0697 1884 3616 5337 7193 9520
0787 1924 3659 5525 7278 9541
0887 1967 3746 5563 7427 9589
0891 1983 3915 5639 7460 9748
0898 2231 3928 5932 7635 9757
0924 2321 3995 5974 7706 9804
1020 2409 4154 6012 7835
1092 2419 4185 6329 7998

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 946155
2nd Prize Rs.7000/- 81758
3rd Prize Rs.3500/-
13407 24684 35235 35391 46584
46984 57932 68680 79273 81144
4th Prize Rs.200/-
1336 1691 2225 2484 2825
3032 3555 3867 7329 9941
5th Prize Rs.100/-
0296 0634 0782 1920 2079
2654 3068 4444 5524 6545
6th Prize Rs.50/-
0170 2141 3345 4775 7231 8773
0181 2153 3353 5307 7249 8816
0274 2389 3542 5394 7481 8835
0440 2417 3659 5515 7529 8898
0478 2577 3735 5546 7598 8911
0522 2628 3789 5640 7606 9053
0674 2720 3797 6070 7719 9104
0709 2734 3799 6129 7753 9147
0815 2844 3880 6177 7851 9401
0984 2887 3894 6232 7854 9434
1101 3139 3898 6301 7976 9493
1312 3151 4069 6503 8002 9534
1373 3165 4083 6577 8014 9612
1620 3167 4202 6899 8504 9701
1847 3181 4336 6934 8677 9850
2015 3225 4449 6953 8745
2068 3235 4602 7158 8763



మంగళవారం న్యూఢిల్లీలో రక్షణకార్యదర్శి గిరిధర్ అరమనె సమక్షంలో జరిగిన డిఫెన్స్ ఒప్పంద దృశ్యం

# జగన్ ప్రభుత్వం జీవో 24ను కొట్టి వేసిన హైకోర్టు

>> జారీ చేసిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. అమ్మఒడి ఇస్తుండటంతో ఒకటో తరగతిలో 25 శాతం వరకు పిల్లలను చేర్చుకోవాలని 2023-25 సంవత్సరంలో జీవో నెంబరు 24 ను గత ప్రభుత్వం జారీ చేసింది. 2022-23 సంవత్సరంలో ఈ ఆదేశాలపై జారీచేసిన మెమోను కోర్టులో విద్యా సంస్థలు సవాల్ చేశాయి. కోర్టులో విచారణ జరుగుతుండగానే 2023-24 సంవత్సరంలో ఒకటో తరగతిలో 25 శాతం మంది పిల్లలను ప్రభుత్వం సూచించిన వారని చేర్చుకోవాలని జీవో జారీ అయ్యింది. ఈ జీవోను సవాల్ చేయడంలో అప్పట్లో అడ్మిషన్లు అన్ని తుది తీర్పుకు లోబడి ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై ఈ రోజు హైకోర్టులో విచారణ జరుగగా జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 24ను కొట్టివేస్తూ న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చింది. ఈ జీవో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా హక్కు చట్టానికి పూర్తి భిన్నంగా ఉందని తీర్పులో పేర్కొంది. జీవో నెంబర్ 24 అన్ని చట్టాలను కూడా ఉల్లంఘించే విధంగా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే జగన్ ప్రభుత్వం అనాలోచిత చర్యలతో 15వేల మంది విద్యార్థుల భవితవ్యం అయోమయంలో పడిందన్నారు. వీరిని కొనసాగించాలా లేదా అనే అంశంపై గందరగోళం నెలకొంది. రెండు సంవత్సరాలు చదువు చెప్పినందుకు ఫీజు ఎవరిస్తారని విద్యా సంస్థలు అడుగుతున్న పరిస్థితి.

# ఎపిలో రోడ్ల అభివృద్ధికి రూ.400 కోట్లు: కేంద్రమంత్రి గడ్కరీ

**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 200.06 కి.మీ. పొడవైన 13 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి నుంచి రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ సోమవారం ఎక్స్‌లో వెల్లడించారు. గుంటూరు నల్లపాడు రైల్వే మార్గంలో రూ.98కోట్లతో శంకర్ విలాస్ ఆర్వోబీని 4 వరుసలతో నిర్మించడానికి ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు. కేంద్రమంత్రిని కలిసి చర్చించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

# భద్రత దళాలను టార్గెట్ చేసిన నక్సల్స్

## పూసుగుప్ప అటవీ ప్రాంతంలో దాడికి వ్యూహం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లో వరుస ఎదురు దెబ్బలు తింటున్న మావోయిస్టులు దీనికి ప్రతీకారంగా తెలంగాణలో భద్రతా దళాలను లక్ష్యం చేసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్‌కు పొరుగున్న వున్న తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్ప అటవీ ప్రాం తంలో పోలీసుపై దాడి చేసేందుకు నక్సలైట్లు మూడు బీరు బాంబులను వుంచగా పోలీసులు వాటిని సకాలంలో నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బీరు మాటిళ్లలో చిన్నపాటి ఐఈడీ బాం బులను అమర్చి వాటిని పోలీసులు కూంబింగ్‌కు వచ్చే సమయంలో పేల్చాలని నక్సలైట్ల వ్యూహం కాగా ఛత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో భద్రాద్రి జిల్లా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళుతున్న గ్రే హౌం డ్స్ పోలీసులు, స్థానిక పోలీసులు కల్వర్టులు, అనుమానిత ప్రాంతాలు, గతంలో మావోయిస్టులకు పట్టువున్న ప్రాంతాలలో ముందస్తు తనిఖీలు చేయసాగారు. ఇందులో భాగంగా పూసుగుప్ప అడవుల్లో గాలింపు జరుపుతున్న పోలీ సులకు 81 సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ పరిధిలో కొన్నిచోట్ల అనుమానిత వస్తువులు, కరెంటు వైర్లు, బీరు బాటిళ్ల కనిపించాయి.

## వారం - వర్జ్యం

తేది : 16-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చతుర్దశి రా.8.41
ఉత్తరభాద్ర రా.7.17
వర్జ్యం : ఉ.6.36-8.00, 2) తె.5.48-7.12
దు.ఉ.11.37-12.24
శుభసమయం : ఉ.5.00-5.30,సా.3.00-4.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుకొంటారు. ఆరోగ్య సమస్యలు చికాకు కలిగిస్తాయి.

**వృషభం :** పట్టుదల పెరుగుతుంది. బంధువులకు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మిథునం:** శ్రమకు తగిన ఫలితం కష్టమే. ఎదుటివారి విషయాలలో జోక్యం తగదు.ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలలో ఆటంకాలు ఎదురై చికాకు పెడతాయి.

**సింహం:** పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు. ఇంటాబయటా కొంతవరకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.కీలక నిర్ణయాలలో భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**తుల :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుపాల్గొంటారు.

**వృశ్చికం:** శ్రమకు తగిన ఫలితం దక్కదు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:** సోదరుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సాంకేతిక, రాజకీయ రంగాల వారికి కొంత అనుకూలంగా వుండును.

**మీనం :** శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారీ వర్షాలు కురిస్తే ఘాట్ పరిస్థితి ప్రమాదకరం!

## - కొండచరియలపై ముందే అలర్ట్ అయిన టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో లోయలతో ముడిపడిన దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి ఘాట్‌రోడ్డు నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం భారీవర్షాలు కురిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముందుచూపుతో దృష్టి సారించింది. కొద్దిపాటి వర్షాలకే ఘాట్‌రోడ్లపై చిన్నచిన్న బండరాళ్ళు జారిపడటం, చెట్లు కూలడం వంటి ఘటనలు ఎదురవుతాయి. అలాంటిది తాజాగా ప్రస్తుతం బంగాళాఖాతంలో తుఫాన్ ప్రభావంతో గత మూడురోజులుగా తిరుపతి, తిరుమలలో జోరువాన కురుస్తోంది. ఈ వర్షాలకు కొండపైనుండి వరదనీటికి మట్టి, చిన్నచిన్న బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందనేది టిటిడి అధికారుల అంచనా. 2014సంవత్సరం నవంబర్, డిసెంబర్‌మాసాల్లో భారీ వర్షాలకు ఘాట్‌రోడ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అప్పట్లోనే టిటిడి అధికారులు ముంబై, చెన్నై ఐఐటి నిపుణులను రప్పించి ఘాట్‌లో కొండచరియలు జారిపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయంపై సూచనలు తీసుకున్నారు. ఆ దిశగా కార్యాచరణ చేపట్టి కొంతవరకు చర్యలు చేపట్టారు. అయితే ఇంకా ఘాట్‌రోడ్లపై భారీ వర్షాలొస్తే పరిస్థితిని అంచనా వేయలేక పోయారు. 2018లో మళ్ళీ ఘాట్‌పరిస్థితి, 2021లో కురిసిన భారీ వరదలకు తిరుమల ఘాట్‌రోడ్లు పూర్తిగా ప్రమాదకర పరిస్థితుల్లోకి చేరింది. రెండు ఘాట్‌రోడ్లపై ప్రయాణాలు సాగించే పరిస్థితి లేకపోయింది. అప్పట్లోనే ఘాట్‌లో భక్తుల భద్రతపై మరింత దృష్టి సారించింది. తిరుమలకు మొదటి, రెండవ ఘాట్‌రోడ్లు పూర్తిగా 18 కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే ఉన్నాయి. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. వరుసగా వారం రోజులు భారీ వర్షాలు కురిస్తే ఘాట్‌లో ఎప్పుడు, ఎక్కడ ఎలా కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2021లో తిరుమలకొండపై నుండి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. అంతేగాక పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటిఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించారు. అప్పట్లోనే ఘాట్‌లో ప్రయాణం ప్రమాదకరమని చెన్నై ఐఐటి నిపుణులతోబాటు జెఎన్‌టియు, కేరళ ఇంజనీరింగ్ బృందం పలు దఫాలుగా ఘాట్‌రోడ్లను పరిశీలించింది. వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పూర్తిగా చెట్లు, బండరాళ్ళను తొలగించి ధృడమైన రాతికట్టడం నిర్మించాలని సూచనలతో కూడిన ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనలతో 2022 జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే రెండోఘాట్‌లో చాలావరకు మరమ్మతులు చేసి, రాతికట్టడాలతో గోడలను నిర్మించారు. వాటికి అడ్డుగా బలమైన ఇనుపకంచెలను ఏర్పాటుచేశారు. ఆ ఏడాది పెద్దగా వర్షాలు లేకపోవడంతో అడపాదడపా కురిసిన వర్షంతో ఘాట్‌లో చిన్నచిన్న బండరాళ్ళు జారినా వెంటనే తొలగించి, వాహనాల రవాణాకు ఇబ్బందిలేకుండా చూశారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశవిదేశాల విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల భద్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా ఘాట్‌రోడ్లపై ప్రయాణానికి అడ్డంకులు కలగకుండా చూసేందుకు ఉపక్రమించింది. వర్షాలకు గతంలో చోటుచేసుకున్న పరిణామాలు, ఘాట్‌లో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న చోట్ల అనుసరించాల్సిన జాగ్రత్తలపై టిటిడి అధికారులు ముందుచూపుతోనే జాగ్రత్తపడుతున్నారు. గతంలోనే రెండోఘాట్‌లో సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో ఆర్‌సిసి క్రాష్‌బారియర్స్, సిసికెడ్స్ వాల్స్ పటిష్టంగా నిర్మించారు. అయితే వరుసగా ఐదారు రోజులు బలమైన వరదలతో వర్షాలు వస్తే పరిస్థితిని అంచనా వేయలేకపోతుండటంతో రానున్న రోజుల్లో చిన్నపాటి ఆటంకం కలగకుండా ఐఐటి నిపుణుల 700 కార్యాచరణతో రూపొందించిన ప్రణాళికలు అమలుచేసేందుకు ప్రస్తుతం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ ఆదేశాలతో అన్ని విభాగాలు రంగంలోకి దిగాయి. ప్రస్తుతం రక్షణగోడలు ఏ మేరకు పటిష్టంగా ఉన్నాయనేది ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది.



# తిరుమలలో జోరువాన

**తిరుమల, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం, తుఫాన్ ప్రభావంతో తిరుమలలో జోరుగా వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా కొండపై జోరు వానకు భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. మంగళవారం ఉదయం నుండి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షంతో ఆలయం పరిసరాలు వరదనీరు చేరింది. కొండపై బలమైన చలి గాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగ మంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పే యడంతో వాహనాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

## మొగలిచెర్ల దత్తాత్రేయ మందిరంలో రేపు చండీ హోమం

**తిరుపతి, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల గ్రామంలోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో గురువారం (రేపు)చండీహోమం నిర్వహిస్తున్నారు. ఆలయంలో ఉదయం 9గంటల నుండి ఈ హోమం భక్తుల సమక్షంలో లోకక్షేమం కోసం జరిపిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ పౌర్ణమి చండీహోమంలో నేరుగా గానీ, పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు తమ గోత్రనామాలతో, సంకల్పసహిత అర్చన జరిపించుకోవచ్చన్నారు. భక్తులు తమ పేర్లను, గోత్ర నామాలను 9908973699, 9440 266 380నంబర్లకు వాట్సాప్ చేయవచ్చని కోరారు.

# తిరుమల సమాచారం

## రేపు తిరుమలలో గరుడసేవ

### - నెలలో రెండవసారి గరుడునిపై మలయప్ప కటాక్షం

**తిరుమల, అక్టోబర్ 15ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడసేవ ఈనెల 17వతేదీ గురువారం రాత్రికి జరగనుంది. ఈనెలలో ఇదీ రెండవ సారి స్వామివారు గరుడునిపై కటాక్షించనున్నారు. ఇప్పటికే ఈనెల 8వతేదీ సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో గరుడసేవ జరిగింది. రేపు పౌర్ణమి సందర్భంగా రాత్రి 7గంటలకు ఈ గరుడవాహనసేవ నిర్వహిస్తున్నారు.



## స్వామివారికి మొక్కులు తీర్చుకున్నా

### - మాజీ మంత్రి కొడాలినాని



**తిరుమల, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకుని, అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు మాజీ మంత్రి, వైసిపి నేత కొడాలినాని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోయిన తరువాత తొలిసారిగా ఆయన తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పించారు. అనంతరం ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయనతో అభిమానులు ఫోటో దిగారు.

## మొదటిఘాట్‌లో ప్రమాదం

### అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీ కొన్న వాహనం



**తిరుమల, అక్టోబర్ 15ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌లో మంగళవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగింది. తమిళనాడుకు చెందిన భక్తుల వాహనం దిగుతున్న సమయంలో చివరి మలుపువద్ద అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కన్నన్ తలకు బలమైన గాయాలయ్యాయి. భక్తులుస్వల్పగాయాలతో క్షతగాత్రులయ్యారు. వాహనాన్ని తొలగించి ట్రాఫిక్‌ను పరిష్కరించారు.

## కసాయిగా మారిన కన్నతల్లి

### - ఇద్దరు కుమారులను చంపి ఆత్మహత్యకు పాల్పడిన వైనం

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), అక్టోబర్ 15 ప్రభాతవార్త:** తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి చంపి తాను ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే సంఘటన శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని మలగాం పంచాయతీ కుముందవానిపేట గ్రామానికి చెందిన వివాహిత డెక్కల దుర్గ అదే గ్రామానికి చెందిన రాజుతో 12 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి రుషి (10), బాలాజీ (8) ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిద్దరూ స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారు. తండ్రి రాజు ఓ హోటల్‌లో పని చేస్తున్నాడు. మంగళవారం గ్రామంలో దసరా (పత్రికొమ్మలు) వారాలు కావడంతో తన ఇంటికి భోజనాలకు రావాలని సోదరుడు హరి తన అక్క దుర్గ సోమవారం రాత్రి పిలుపు చేశాడు. వంట చేయడం అయిపోయిందని ఈ రాత్రికి తిని ఉదయాన మీ ఇంటికి వస్తానని తన తమ్ముడితో దుర్గ చెప్పడంతో హరి తిరిగి వెళ్లిపోయాడు. అయితే ఉదయం తన అక్క వస్తామని చెప్పి ఇంకా రాకపోవడంతో హరి తన అక్కింటికి వెళ్లాడు. ఇంటికి తలుపులు వేసి ఉండడంతో పక్కింటి వాళ్లకు తన అక్క గురించి అడిగాడు. వాళ్ల తలుపులు గట్టిగా కొట్టడంతో దుర్గ తలుపులు తీసింది. లోపల ఇద్దరు చిన్నారులు విగత జీవులుగా పడి ఉన్నారు. శీతల పానీయాల్లో విషం కలిపి తాగడం వల్ల చిన్నారులు చనిపోగా, ఆ ద్రావణం తాను కూడా తాగి ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలతో బయటపడింది. ముక్కు పచ్చలారని చిన్నారులు విగత జీవులుగా పడి ఉండడం చూసిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# రైల్వేలో శుభ్రత-పరిశుభ్రత నిత్యం కొనసాగింపు..

### - స్వచ్ఛతా పక్షోత్సవం ముగింపు కార్యక్రమంలో డిఆర్ఎం విజయ్‌కుమార్..

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో శుభ్రత-పరిశుభ్రతను నిత్యం కొనసాగించాలని డిఆర్ఎం ఎం.విజయ్‌కుమార్ కోరారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ స్వచ్ఛ రైలు కార్యక్రమం దశాబ్ద కాలంగా నిర్విరామంగా కొనసాగుతోందని చెబుతూ, పదవ వార్షికోత్సవం పూర్తి చేసుకుంటున్న ఈఏడాదిలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 15 మంగళవారం వరకు ప్రతి రోజు జరిగే నిర్వహజంచిన స్వచ్ఛ రైలు-స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను నిత్యం కొనసాగించాలన్నారు. అదనపు డిఆర్ఎం సుధాకర్, సీఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పర్యావరణం గృహసంరక్ష అధికారి మణికుమార్ రైల్వే ఉన్నతాధికారులు మురళీకృష్ణ, జయశంకర్‌చౌహాన్, రామిరెడ్డి, శ్రీనివాస్, మంగాచార్యులు, వీరయ్య, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, మనోజ్, శ్రావణ్‌కుమార్, మధుసూధనరావు, నందగోపాల్ ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డిఆర్ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 01న మంగళవారం స్వచ్ఛత అవగాహన, సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, ఈ నెల 02న జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా చేపట్టిన సేవదినోత్సవం, స్వచ్ఛమైన రైల్వే స్టేషన్‌లు, 03, 04 తేదీల్లో రైల్వే స్టేషన్‌లు, ఈ నెల 05, 06 తేదీల్లో స్వచ్ఛమైన రైలుబండి, 07న స్వచ్ఛమైన రైలు మార్గం, 08న స్వచ్ఛమైన రైల్వే పరిసరాలు, 09, 10 తేదీల్లో స్వచ్ఛమైన ఆహారం, 11న స్వచ్ఛమైన తాగునీరు, 12న స్వచ్ఛమైన శౌచాలయాలు, పర్యావరణం, 13న స్వేచ్ఛా అంశంపై వ్యాసరచన పోటీలు, 14న ప్లాస్టిక్ వినియోగం, నిషేదం, అక్టోబర్ 15న మంగళవారం స్వచ్ఛరైలు నిర్వహణపై సమీక్ష, సంవివరణ, స్వచ్ఛ అవగాహన ర్యాలీలను నిర్వహించామని వివరించారు. ఈ ఏడాది అదనంగా మరో పక్షం రోజులపాటు నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో రైల్వేలోని అన్ని విభాగాల సిబ్బంది రైల్వే పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ చందమామ (నార్త్) పాఠశాల, వైట్‌హౌస్, భోలూ సర్కిల్, ప్రభాత్‌నగర్, రైల్వే ఆఫీసర్స్ కాలనీ మీదుగా డిఆర్ఎం కార్యాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఇలు నీలకంఠారెడ్డి, ప్రవీణ్, రైల్వేసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, భారత స్కౌట్‌గైడ్స్ బృందాలు తదితరులు పాల్గొన్నారు.



రైల్వేలో స్వచ్ఛతా పక్షోత్సవ ర్యాలీ

# రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత

### - అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు

### - హోం, విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**సచివాలయం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని అత్యాచారాలకు దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యల తీసుకునేందుకు ఏమాత్రం వెనుకాడే ప్రసక్తిలేదని రాష్ట్రహోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్లో డిజిపి ద్వారకా తిరుమలరావు, లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్‌తో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యత ను వివరించారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత నిస్తూ తరచుగా డిజిపి, పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై ఏ మాత్రం దాడులు, అత్యాచారాలు జరిగిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందిస్తూ సంబంధిత జిల్లా ఎస్పీలతో నేరుగా మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడమే కాకుండా నిందితులను వెంటనే పట్టుకుని శిక్షపడేలా చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 12వ తేదిన శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్ళపై సామూహిక అత్యాచారం జరగడం అనేది ఒక దురదృష్టకరమైన సంఘటన అని, అయితే ఈ కేసుకు సంబంధించిన నిందితులను 48గంటల్లోనే పట్టుకొని రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ, తిరుమల్లో బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసే పనుల్లో పోలీసు యంత్రాంగం నిమగ్నమై ఉన్న ప్పటికీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొండలు కోనలు అనకుండా 200కిమీ వెంటాడి ఐదుగురు నిందితులను 48గంటల్లోనే పట్టుకోవడం జరిగిందన్నారు. వీరిలో ఒక నిందితుడు 14వ ఏట నుండే పలు రేప్ కేసులు, దొంగతనాల్లో ప్రమేయం ఉన్న నేరచరితుడని, అతనిపై దాదాపు 37కేసుల వరకు నమోదైనట్లు ఆమె తెలిపారు. బాపట్ల జిల్లాలో ఒక మహిళపై అత్యాచారం జరిపి హత్యచేసిన కేసుకు సంబంధించి నిందితులను కూడా 42గంటల్లో పట్టుకోవడం జరిగిందన్నారు.

ఈ రెండు కేసుల విషయంలో నిందితులకు తక్షణమే కఠినశిక్షలు పడేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కోర్టుకు అప్పగించి విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గట్లుగా రాష్ట్ర ఉన్నతస్థాయి స్థానానికి ఒక లేఖను కూడా రాయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను మరింత పటిష్టంగా అమలు పర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ముఖ్యమైన కూడళ్ళు, ప్రాంతాలు, దేవాలయాలు, చర్చ్‌లు, మసీదులు, ప్రభుత్వ ప్రవైటు వసతి గృహాలు, కళాశాలలు,

పాఠశాలల వద్ద సిసి కెమెరాలను పెద్దఎత్తున ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రవేటు సంస్థలు, ప్రాంగణాల్లో ఉండే సిసి కెమెరాలు పోలీసు శాఖతో అనుసంధానంచేస్తే వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

పోలీస్ వారి తక్షణ సహకారానికై 112 లేదా 100కుఫోన్ చేయాలని ఆమె కోరారు. మహిళలు, చిన్నారులపై జరిగే అత్యాచారాలు, దాడులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఈ నెంబర్లకు చేయవచ్చని, అయితే ఫిర్యాదులు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవసరమైతే వారికి భద్రత కూడా కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.


# 15 శాతం మించిన వృద్ధిరేటు లక్ష్యం

## జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు రూపొందించాల్సిందిగా సిఎస్ నీరబ్‌కుమార్ ఆదేశం



**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 కింద ఏటా 15 శాతానికి మించి వృద్ధి రేటు సాధించే విధంగా జిల్లా మండల స్థాయి విజన్ ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌సంబంధిత శాఖల కార్యదర్శులు, జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా 2024-2029 ఏడేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని ప్రతి శాఖ ద్వారా ఏటా 15 శాతం కంటే అధిక వృద్ధి రేటు సాధనకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆదిశగా అన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని శాఖలతో సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 అప్డేట్ మరియు జిఎస్డీపి సెన్సిటైజేషన్ పై సోమవారంరాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 686 మండలాలకు గాను విజయనగరం మచిలీపటనం నంద్యాల ఒంగోలు చిత్తూరు 5 అర్బన్ మండలాలు మినహా మిగతా మండలాలన్నిటిలో మండల విజన్ ప్రణాళికలు పూర్తి చేశారని అన్నారు. ఈ ఐదు అర్బన్ మండలాలకు సంబంధించి ఆయా మున్సిపాలిటీల ప్రణాళికల రూపకల్పనలో విజన్ ప్రణాళికలను రూపొందించాల్సి ఉంటుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాల ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి ఈ నెల 15వ తేదీ ఆఖరు తేదీ కాగా రానున్న రెండు మూడునాలుగు రోజుల్లోఆ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎస్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. ముఖ్యంగా నిర్దేశిత 15 శాతం వృద్ధి రేటు సాధనకు గాను ఆయా జిల్లాలు, ప్రాంతాలు, రంగాలు వారీగా ప్రాముఖ్యత గల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా లక్ష్య సాధనకు కృషి చేయాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఉదాహరణకు రాయలసీమ జిల్లాల్లో ఉద్యానవన రంగంలోను కోస్తా తీర జిల్లాల్లో ఆక్వారంగం తిరుపతి జిల్లాల్లో పర్యాటక రంగంపైన ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సీఎస్ పేర్కొన్నారు. అలాగే తీరప్రాంత జిల్లాల్లో ఓడరేవుల ఆధారిత అభివృద్దిక్కి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఉదాహరణకు శ్రీకాకుళం, విశాఖపట్నం కాకినాడ మచిలీపట్నం నెల్లూరు, వంటి జిల్లాల్లో మెరుగైన వృద్ధి రేటు సాధనకు అవకాశాలున్నాయని, తెలిపారు. కొన్ని శాఖల్లో 15 శాతం కంటే అధిక వృద్ధి రేటు సాధించేందుకు మరికొన్ని శాఖల్లో అంతకంటే తక్కువ వృద్ధి రేటు సాధనకు అవకాశాలు ఉంటాయని అలాంటి చోట్ల మిగతా రంగాలపై అధిక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. అనంతరం స్వర్ణాంధ్ర 2047 మరియు జిఎస్డిపి సెన్సిటైజేషన్ కార్యక్రమాలకు సంబంధించి ప్రజల భాగస్వామ్యం వారి నుండి వచ్చిన స్పందన సూచనలు సలహాలు, చ తదితర అంశాలపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వర్ణాంధ్ర 2047 అప్‌డేట్ మరియు జిఎస్డిపి సెనిసటైజేషన్ కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల మందికి పైగా భాగాస్వాములై విజన్ ప్రణాళిక రూపకల్పకు అవసరమైన సూచనలు, సలహాలను అందించారని వివరించారు. దీనిలో 56 శాతం మంది మహిళలు 28 శాతం మంది విద్యార్థుల యువత 5 శాతం సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ప్రణాళికా శాఖ జాయింట్ సెక్రటరీ ఆనంద్ శంకర్, ఆశాఖ డైరెక్టర్లు గోపాల్, సుదర్శన్ వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి అధికారం మూడేళ్లే :మాజీ మంత్రి కాకాని



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** జమిలి ఎన్నికల్లో భాగంగా ఏపిలో 2027లో ఎన్నికలు వస్తాయని కూటమి ప్రభుత్వం ఉండేది మూడేళ్లే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరు వైఎస్ఆర్‌సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అండ్ కో ధనార్జనే లక్ష్యంగా మద్యం పాలసీ తీసుకువచ్చారని ఆయన ఎద్దేవ చేశారు. అబద్ధం నిజమని నమ్మించే దాంట్లో చంద్రబాబును మించిన వాళ్లు ఎవరూ లేరని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మద్యం పాలసీని ప్రభుత్వం చేపట్టి షాపుల నియంత్రణ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా వ్యవహరిస్తే ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసి ప్రజాధనాన్ని ఎలా దోచుకోవాలో ఆలోచిస్తుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి నాయకులు కమిషనల్లో విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం అమ్మే పరిస్థితి వస్తుందని ఆయన చెప్పారు. ఇకనైనా చంద్రబాబు దోచుకో దాచుకో అనే విధానానికి స్వస్తి చెప్పి ప్రజలకు ఉపయోగపడేలా పరిపాలన సాగించాలని ఆయన హితవు పలికారు. తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకి గండి పడే పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి వ్యవహారాలు ఈ ప్రభుత్వం మానుకోకపోతే వైసిపి నాయకులు ప్రజలు తిరగబడి మద్యం విధానాలపై ఆందోళన జరిగే రోజు త్వరలోనే ఉందని అన్నారు.

## డయేరియాతో అయిదుగురు మృతి - మండల కేంద్రం గుర్లలో భయాందోళనలు

**గుర్ల (విజయనగరం జిల్లా), అక్టోబరు 15 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాలోని మండల కేంద్రం గుర్లలో డయేరియా ప్రబలి వరుస మరణాలు జరుగుతున్నాయి. గ్రామం లో డయేరియా వ్యాధి లక్షణాలతో మూడు రోజుల క్రితం చింతపల్లి అప్పారావు అనే వ్యక్తి మరణించగా, మంగళవారం ఒక్కరోజే నలుగురు మృతి చెందారు. మంగళవారం మృతి చెందిన వారిలో సారికి పెంటయ్య, తోండ్రంకి రాము, గుమ్మడి పైడమ్మ, కలిశెట్టి సీతమ్మ ఉన్నారు. మొత్తం మృతుల సంఖ్య మంగళవారం నాటికి ఐదుకు చేరింది. దీంతో గ్రామంలో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గత నాలుగు రోజులుగా డయేరియా మహమ్మారి కారణంగా బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలతో అల్లాడిపోతున్నారు. బాధితుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. వైద్య సిబ్బంది గ్రామంలోనే ప్రత్యేక శిబిరంద్వారా వైద్యసేవలు అందిస్తున్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
2nd Call
Tender Notice No. 6042/2000/F5/PH/CVO/CMOH, Dt.16.10.2024
Number of Works: 6, Value of Works: Zone-I - Rs.5,97,600, Zone-II- Rs.18,06,000/-, Zone-V - Rs.32,44,800/-
Zone-VI - Rs.33,88,800/-, Zone-VII- Rs. 14,76,000/-
Zone-VIII- Rs. 13,92,000/-.
Tender Opening Date: 17.10.2024, Closing Date: 23.10.2024.
Note: Further details at http://www.apeprocurement.gov.in
O/o. the CMOH, Cell: 8886338111 - For Commissioner

బలియమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

- ఆండర్సన్

# చిచ్చుపెడుతున్న 'నిజ్జర్' హత్య

భారత్, కెనడా మధ్య ఉన్న విభేదాలు చిలికి చిలికి గాలివానగా మారి మరింత తీవ్రమయ్యాయి. కారణాలు ఏమిటో, కారకులు ఎవరో కానీ కెనడా భారత్‌తో గిల్లికజ్జాలకు ఉపక్రమిస్తుందనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. సిక్కుల అతివాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసులో అనుమానితుల జాబితాలో ఏకంగా భారత్ హై కమిషనర్‌ను ఇరికించే ప్రయత్నం కెనడా చేయడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ఆదివారం నుంచి జరుగుతున్న సంఘటనలు ప్రధానంగా కెనడా వైఖరి రెండు దేశాల మధ్య దూరాన్ని మరింత పెంచుతున్నది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తుందంటూ తీవ్ర పదజాలంతో భారత్ ఆరోపించింది. ఉగ్రవాది హర్దీప్‌సింగ్ హత్యకేసులో భారత్ హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మతోపాటు పలువురు దౌత్యవేత్తలను అనుమానితులుగా (పర్సన్స్ ఆఫ్ ఇంట్రెస్ట్) కెనడా పేర్కొంటూ మొన్న ఆదివారం భారత విదేశాంగ శాఖకు దౌత్యపరమైన సమాచారాన్ని పంపింది. కెనడా తీసుకున్న ఈ అసాధారణ చర్యతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో తీవ్రంగా స్పందించిన భారత్ మనదేశంలోని కెనడా రాయబారికి సమన్లు ఇవ్వడంతోపాటు కెనడా లక్ష్యంగా చేసుకున్న భారత్ దౌత్యవేత్తలను ఉపసహరించాలని నిర్ణయించింది. ఇప్పుడేకాదు 2020లో భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేలా ట్రూడో కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తాజాగా దర్యాప్తు ముసుగులో భారత్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు కెనడా ప్రయత్నం చేస్తున్నది. వాస్తవంగా గతంలోకి వెళ్లితే నిజ్జర్ కెనడా కేంద్రంగా భారత వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడని కెనడా ప్రభుత్వానికి భారత్ ఎన్నిసార్లు చెప్పినా ఏమాత్రం పట్టించుకోలేదు. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని నగ్రే నగరంలో గురుద్వార్ సాహెబ్ పార్కింగ్ ప్రదేశంలో నిజ్జర్‌ను గుర్తుతెలియని ఆరుగురు వ్యక్తులు కాల్చిచంపారు. అప్పటి నుంచి ఈ కాల్పుల వెనుక భారత్ ప్రమేయం ఉందనే అనుమానం కెనడా వ్యక్తం చేస్తూనే ఉంది. ముఖ్యంగా భారత్ నిఘా ఏజెంట్ల పాత్ర ఉందని కెనడా ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. అయితే ఈ ఆరోపణలు ఆధారాలు లేనివని, నిందలు వేయడం తగదని భారత్ ఆ ప్రధానికి గట్టిగా హెచ్చరించింది. హత్యకు సంబంధించిన ఆధారాలు తమకు తెలియచేస్తే పరిశీలించి దర్యాప్తునకు సహకరించే విషయంపై నిర్ణయం తీసుకుంటామని భారత్ ఆనాడే స్పష్టంగా పేర్కొంది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో లబ్ధి పొందేందుకు కేసు దర్యాప్తు సమగ్రంగా జరగకముందే వాస్తవాలు లేకుండా భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మకు వ్యతిరేకంగా కెనడా వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు అప్పట్లోనే వచ్చాయి. ఇప్పుడే కాదు 2018లో భారత్‌లో పర్యటించినప్పటి నుంచి కెనడా ప్రధాని ట్రూడో మనదేశంతో ఘర్షణాత్మక వైఖరి అవలంబిస్తున్నారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వ్యక్తులకు ట్రూడో మంత్రివర్గంలో చోటు దక్కడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నది. 2020 భారత ఎన్నికల్లో ట్రూడో ప్రభుత్వం ఒక రాజకీయపార్టీపై ఆధారపడింది. ఆ పార్టీ భారత్‌లో సిక్కు వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడమే పనిగా పెట్టుకుందని భారత విదేశాంగ శాఖ ఒకప్రకటనలో పేర్కొంది. మరొకపక్కనిజ్జర్‌ను పాకిస్థాన్ ఐఎస్ఐ ఏజెంట్లు చంపి ఆ నేరాన్ని భారత్‌పై మోపాలనే కుట్ర జరుగుతున్నదని అప్పట్లోనే అంతర్జాతీయ మీడియాలో కథనాలువెలిబుచ్చుతున్నాయి. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గుర్రైయేడాది పూర్తయిన సందర్భంగా మొన్న జూన్‌లో అక్కడ పార్లమెంటు దిగువ సభలో కెనడా పార్లమెంటు సభ్యులు ఆయనకు నివాళులు అర్పించడాన్ని భారత్ తీవ్రంగా తప్పుపట్టింది. భారత్ ఉగ్రవాదిగా ప్రకటించి, ఇంటర్‌పోల్ వాంటెడ్ జాబితాలో ఉన్న వ్యక్తికి ఏకంగా పార్లమెంటులో నివాళులు అర్పించడం దారుణమంటూ భారతేకాదు అంతర్జాతీయంగా కూడా విమర్శలు వెల్లువెత్తాయి. నిజ్జర్ గత చరిత్ర పరిశీలించినా' నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్, గురునానక్ సిఖ్ గురుద్వార్ సాహెబ్' నాయకుడిగా నిజ్జర్ సిఖ్ వేర్పాటువాదిగా గుర్తింపు పొందారు. భారత్‌లోని జలంధర్ ప్రాంతంలో బార్సింగ్‌పూర్‌లో జన్మించిన నిజ్జర్ 1997లో నకిలీ పాస్‌పోర్టుతో కెనడా వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. అక్కడి నుంచే భారత్‌లో వేర్పాటు వాదాన్ని ప్రోత్సహించారు. పంజాబ్‌లో హత్యలకు కుట్రపన్నాడన్న కేసులో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద భారత్ నిజ్జర్‌ను 2020లో ఉగ్రవాదిగా ప్రకటించి మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చించింది. ఇతని తలపై పదిలక్షల రివార్డు ప్రకటించింది. భారత్‌లోని నిజ్జర్ ఆస్తులను భారత జాతీయ దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకుంది. ఇంతటి కరుడుగట్టిన ఉగ్రవాదికి ఏకంగా కెనడా పార్లమెంటు సభ్యులు నివాళులు అర్పించడం నిజంగా అభ్యంతరకరమే. తమ ఈ చర్యను కెనడా సమర్థించుకోవడం పరోక్షంగా తీవ్రవాదానికి బలపరుస్తున్నట్లుగా చెప్పొచ్చు. అందుకు వారికున్న కారణాలు వారికి ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు నిజ్జర్ హత్యకేసులో అనుమానిత జాబితాలో భారత్ హైకమిషన్ సంజయ్ వర్మ పేరును కూడా కెనడా ప్రభుత్వం చేర్చడంతో భారత్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేసింది. కెనడా తాత్కాలిక హైకమిషనర్ స్టివార్ట్ వీలర్స్‌సహా ఆరుగురు దౌత్యవేత్తలను భారత్ బహిష్కరించింది. అక్టోబరు 19వ తేదీ అర్ధరాత్రిలోపు భారత్‌ను వీడాలని ఆదేశాలను జారీ చేసింది. అలాగే కెనడాలో విధులు నిర్వర్తిస్తున్న భారత దౌత్యవేత్త, దౌత్య అధికారులను, సిబ్బందిని స్వదేశానికి రప్పిస్తామని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. మొత్తం మీద నిజ్జర్ హత్య భారత్ కెనడాల మధ్య చిచ్చురగులుస్తున్నది.

అవసరానికి ఆదుకునే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

ప్రతి ఒక్కరూ ఒక విషయాన్ని గురించి తరచుగా ఆలోచిస్తుంటారు. దాన్ని గురించి బహిరంగంగా చెప్పగలవాడే విజయవంతమైన రాజకీయవేత్త.



థియోడర్ రూజ్వెల్ట్

## ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి!

**తిరుమల** పవిత్రతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైకాపా మహిళా నేత దివ్వల మాధురిపై దేవస్థానంవారు కేసు నమోదు చేయించారు. అది కూడా సోషల్‌మీడియాలో విజువల్స్‌తో పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన తర్వాత మాత్రమే దేవస్థానం అధికారులు స్పందించారు. నిజానికి ఆవిడకు, సహచరుడు దువ్వాడ శ్రీనివాస్‌కి ఆలయ నిబంధనలకు విరుద్ధంగా దర్శనం, తదితర మర్యాదలు జరిగినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఇటువంటి విషయాల్లో, ఆలయ పవిత్రతను కాపాడుతామంటున్న అధికారులు మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలి. కేసులు నమోదు చేయించి చేతులు దులుపుకుంటే సరిపోదు. నిబంధనలను ఉల్లంఘించిన వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. జరిగిన, జరుగుతున్న అక్రమాలకు ఆలయ అధికారులదే పూర్తి బాధ్యత.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధరలను తగ్గించాలి

**ఇవాళ** ప్రతి వస్తువులధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అన్నింటిపై పన్నుల భారం పెంచుతూనే ఉన్నారు.ఇలా అన్నింటిపై ధరలు పెంచుకుంటూపోతే సామాన్యుడు ఎలా బతకాలో ఎవరూ ఆలోచించడం లేదు. పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచడానికి ఏమార్గాలు లేవా?పాలకులు ఆలోచించాలి.సామాన్యుడు జీవించే పరిస్థితులు కల్పించాలి.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### కల్తీనెయ్యిపై దర్యాప్తుకి ముహూర్తం ఎప్పుడో?

**తిరుమల** స్వామివారి ప్రసాదంలో గత పాలకుల నిర్వాకంతో కల్తీ జరిగినట్లు జాతీయ డైరీ సంస్థ ప్రయోగశాల నిర్ధారణ వెలుగులోకి వచ్చి నెల రోజులు గడిచింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తుని కాదని సుప్రీంకోర్టు సి.బి.ఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఓ కొత్త దర్యాప్తు బృందానికి విచారించామని ఆదేశాలు ఇచ్చి పది రోజులు గడిచిపోయాయి. సి.బి.ఐ పర్యవేక్షణలో దర్యాప్తు అంటే ఎన్నిసంవత్సరాలు పడుతుందో ఎవరూచెప్పలేరు? ఇంకా దర్యాప్తుకి శ్రీకారం చుట్టలేదంటేనే దర్యాప్తు తీరు ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.పలుఅక్రమాలకు పాల్పడిన గత పాలకులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

-మేడసాని నిర్మలా దేవి, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### యువతలో మానసిక సమస్యలు

నేటి ఉరుకులపరుగుల జీవితం, ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడిని ఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది. దీనికి ప్రధాన కారణం పాఠశాల, కళాశాలల ఒత్తిడి, సోషల్ మీడియా డిమాండ్, సమాజంలో తమ సొంత గుర్తింపును సృష్టించడానికి మానసికంగా సంఘర్షణకు గురవుతూ,పోరాడుతున్నారని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీడియో గేమ్‌లు, షేర్‌చాట్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటివాటితో గడుపుతున్న టీనేజర్లు ఎక్కువగా హిక్కోమోరి సిండ్రోమ్ బారినపడుతున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి.ఫలితంగా యుక్తవయస్సు నుండే యువత పలు మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కరవు భత్యం మంజూరులో జాప్యం

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కు కరవు భత్యంమంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఇప్పటికే సుమారు అయిదు డి.ఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు అయినా ఇప్పటికీ ఒక్క డి.ఏ కూడా ఇవ్వకపోవడంతో ఆయా ఉద్యోగులు అసంతృప్తిలో ఉన్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరుగుతున్న ధరలకనుగుణంగా కరవు భత్యం ఇవ్వాలి. దసరా పండు రోజు డి.యేలు ప్రకటిస్తారని అందరూ ఆశపడ్డారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న అన్ని డి.ఏలను మంజూరు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### రోడ్లను బాగు చేయాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు చాలా అధ్వాన్నంగాఉన్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో అప్పులు చేసి తెచ్చిన పప్పు కూడుగా డబ్బులు నేరుగా ప్రజల అకౌంట్లోకి వెళ్లిపోవడం వల్ల కెసిఆర్ స్వార్థం కారణంగా కాంగ్రెస్ వారి తెలివి తక్కువ ఆలోచనకారణంగా విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిన్న రాష్ట్రంగా మారింది. 13 జిల్లాలు 26 జిల్లాలుగా మారి ఉద్యోగుల సంఖ్యనుపెంచేసింది.రోడ్లు అధ్వాన్నంగా ఉండడంవల్ల యాక్సిడెంట్లు విపరీతంగాజరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజల రక్షణ కోసం రోడ్ల మీద దృష్టిపెట్టాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ముంచుకొస్తున్న ఆహార సంక్షోభాన్ని ఆపలేమా?

*అర్బన్ అగ్రికల్చర్ వల్ల పండే పంటలు తక్కువ ధరలకు బీద ప్రజలకు అందించవచ్చు. పోషకాలు ఎక్కువగా ఉండే వంగడాలతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రపంచ దేశాలన్నీ ప్రోత్సహించాలి. లేదంటే 2040 కల్లా వ్యవసాయ భూమి నిస్సారమైపోతుందని ఎఫ్ఏఓ నివేదిక తెలియచేస్తున్నది. ప్రపంచ మానవాళికి 98శాతం ఆహారాన్ని అందించే నేలను సారవంతంగా ఉంచే సాంకేతికతను అలవర్చుకొని చౌడు భూముల్లో కూడా పంటలను పండించే వ్యవసాయ విధానాలను అలవర్చుకొని, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సంయుక్తంగా కృషి చేస్తే ప్రపంచ ఆకలికేకలను ఆపడం మరింత సులభమే.*



డాక్టర్ శెట్టెం ఆంజనేయులు

ప్రపంచంలోని ప్రజలందరికీ సురక్షితమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవడం ఆయా దేశాల పాలకుల కనీస కర్తవ్యం.ఆహార భద్రతను పర్యవేక్షిస్తూ ప్రపంచ దేశాలకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఐక్యరాజ్యసమితి అనుబంధంగా ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ) 1945 అక్టోబరు 16న స్థాపించబడినది. ప్రస్తుతం 195సభ్య దేశాలుగా ఉన్నసంస్థ అక్టోబరు 16ను ప్రపంచ ఆహార దినంగా జరుపుకోవడం ఆనవాయితీ. మెరుగైన జీవితం,మెరుగైన భవిష్యత్తుకోసం ఆహార హక్కు అనే నినాదంతో 2024 సంవత్సరపు ప్రపంచ ఆహార దినాన్ని జరుపుకుంటున్నాం. ఎఫ్ఏఓ ప్రకారం ఆహార భద్రత అంటే ఆరోగ్యకరమైన జీవనాన్ని గడిపేందుకు అవసరమైన సురక్షితమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రజలందరికీ అన్ని కాలాల్లో అందుబాటులో ఉంచడమే. వివిధ అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రకారం ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా 85కోట్ల మంది ఆకలితో నిద్రిస్తున్నారు. 42 శాతం ప్రపంచ ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందడానికి తగినంత ఆర్థిక స్తోమత లేదు. 2023 ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం సహారా, దక్షిణాసియా, ఆఫ్రికా దక్షిణ ప్రాంతాలు అత్యధిక ఆకలి ఉన్న ప్రపంచ ప్రాంతాలుగాను, పశ్చిమాసియా ఉత్తరాఫ్రికాలో సాధారణ ఆకలి స్థాయిలో కలిగిన ప్రాంతాలుగాను నమోదయినాయి.అలాగే తొమ్మిది దేశాలు భయంకర ఆకలి స్థాయిలో ఉండగా, 34 దేశాలు ఆందోళనకరమైన, 37 దేశాలు తీవ్రమైన, 50 దేశాలు మధ్యస్థ ఆకలి స్థితిలో ఉన్నవి. పోషకాహార లోపం ఉన్న ప్రజలు ప్రపంచవ్యాప్తంగా 2017లో 57.2 కోట్లు ఉంటే 2023లో వీరి సంఖ్య 73.5 కోట్లకు పెరిగింది అని జి.హెచ్.ఐ సూచి సూచిస్తున్నది. ప్రపంచ ఆకలి సూచి 2023 ప్రకారం మొత్తం 125 దేశాలలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక తర్వాత మనదేశం ఉండడం గమనార్హం.2022లో మనదేశం 107వ స్థానంలో ఉండేది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం, వాతావరణ మార్పులు, భూతాపం వల్ల ఆహార ఉత్పత్తి పంపిణీలకు మరింత విఘాతం కలుగుతున్నది. ఇటువంటి సంధి కాలంలో ఆహార భద్రత మరింత ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్నది. గత సంవత్సరంలో ఎల్‌నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదైనది. ముఖ్యంగా ఆగ్నేయాసియాలో వర్షాభావం వల్ల అన్ని ప్రధాన ఆహార ధాన్యాల దిగుబడులు తగ్గాయని ప్రపంచబ్యాంకు నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి 670 మిలియన్ల మంది ఆకలితో అలమటిస్తారని ప్రపంచబ్యాంకు గ్లోబల్ మిషన్ అంచనా వేసింది. 2050 నాటికి ప్రస్తుతం ఉన్న ఆహార ఉత్పత్తి రెట్టింపు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రపంచ దేశాలకు ఇది సూచించింది. అభివృద్ధి పేరిట జరుగుతున్న మానవ కార్యకలాపాలు వాతావరణ వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. వాతావరణ మార్పులకు కారణంగా గత సంవత్సరంలో ఐరోపా, అమెరికా, చైనా దేశాల నదులలో నీటిమట్టం అడుగంటిపోయింది. మొరాకో, స్పెయిన్ దేశాలలో కూరగాయల ఎగుమతులు దెబ్బతినడంతో బ్రిటిష్ సూపర్ మార్కెట్లు వెలవెలపోయాయి. భారత్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది. 2023-24లో ధాన్యం ఉత్పత్తి 3.35 శాతం తగ్గవచ్చునని భారత వ్యవసాయశాఖ ఒక ప్రకటన చేసింది. వాతావరణ మార్పులతోపాటు ఉక్రెయిన్ యుద్ధం తెచ్చిపెట్టిన ఎరువుల కొరత ప్రపంచ ఆహారఉత్పత్తిపై విపరీత ప్రభావాన్ని చూపుతున్నది. పంటల దిగుబడి పెంచేందుకు నత్రజని, ఫాస్పరస్, పొటాషియం, ఎరువులు అవసరం.వరి పంటకుఫాస్పరస్ చాలా అవసరం.




వివిధ కారణాల వల్ల భారత్ మొరవకో నుంచి అధిక ధరకు ఫాస్పేట్ దిగుమతి ఒప్పందం కుదుర్చుకుంది. ఫాస్పరస్ ఎరువులు నిలిచిపోతే ప్రపంచ విపణిలో దీని ధరలు పెరిగిపోతాయి. ఫాస్పరస్ కొరత ఏర్పడితే భారత్‌లో వరి దిగుబడి అమాంతంగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటి గణాంకాల ప్రకారం ప్రపంచంలో సగభాగం జనాభాకు బియ్యమే ప్రధాన ఆహారం. ఎరువుల కొరతతో భారత్ నుంచి బియ్యం ఎగుమతులు మందగించితే ప్రపంచంలో ఆహార కొరత ఎదురుకాబోతుంది. చాలా దేశాలు తమ వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువుల కొరకు చాలా మటుకు దిగుమతిపైనే ఆధారపడి ఉన్నవి. ఎరువుల ధరలు మితిమీరి పెరిగితే బీద దేశాల్లో అంత ధరనుపెట్టి దిగుమతి చేసుకోలేవు. దీనివల్ల ఆహారధాన్యాలు పండక ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందంలోని కొన్ని నిర్బంధ నియమాలు భారత్‌తోసహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు శరాఘాతంగా మారాయి.ఆయాదేశాల్లో అమలవుతున్న జాతీయ ఆహార భద్రతా పథకాలకు ఇవి తీవ్ర అవరోధాన్ని కలిగిస్తున్నాయి. ఆహార భద్రతకు విఘాతం కలిగించే మరో అంశం ఆహార వృధా. ప్రపంచవ్యాప్తంగా ఆహార వృధాపై ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం యూకేకి చెందిన వేస్ట్ అండర్ రిసోర్స్ యాక్షన్ ప్రోగ్రాం సంస్థలు ఆహార వృధా సూచి నివేదిక 2024పేరుతో విడుదల చేసినవి. దీనిప్రకారం ప్రపంచంలో 2022లో 550కోట్ల టన్నుల మేర ఆహార పదార్థాలు ఉత్పత్తి అయ్యాయి. వీటిలో 105 కోట్ల టన్నుల ఆహార పదార్థాలు వృధా అయినట్లు లెక్కతేలింది. 2019లో ఉత్పత్తి అయినమొత్తం ఆహారంలో 17శాతం వృధా అయినట్లు గుర్తించారు.2022లో ప్రపంచవ్యాప్తంగా వృధాఅయిన ఆహారంలో గృహాల వాటా 60శాతం అంటే 631మిలియన్ టన్నులు. హోటల్లో, రెస్టారెంట్లో 28 శాతం అంటే 290 మిలియన్ టన్నులు. ఇతర చోట్ల 12శాతం వృధా అయింది అంటే 131 మిలియన్ టన్నులు. అత్యధికంగా మాల్దీవుల్లో వార్షిక తలసరి ఆహారవృధా 207కిలోలుకాగా భారత్‌లోఅది 55కిలోలని నివేదిక విశ్లేషించింది. ప్రజలు తాజాఆహారానికి ప్రాధాన్యం ఇవ్వడం సరైన నిల్వసదుపాయాలు లేమి,అధిక ఉష్ణోగ్రతల వల్ల పదార్థాలు త్వరగా పాడవడమే వృధాకు ప్రధాన కార ణాలుగా విశ్లేషిస్తున్నారు. ఈ సూచిక ప్రకారం భారత్‌లో యేటా ఇళ్లవద్దే సుమారు ఎనిమిది కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతున్నది. సరఫరా నిల్వ వ్యవస్థలలో లోపాలు లక్షల టన్నులు తిండిపదార్థాలు చెడిపోతున్నాయి. పండుగలు, వేడుకల సందర్భంగా అధికమొత్తంలో వంటలు త యారు చేస్తున్నప్పటికీ చివరికి వాటిలో ఎక్కువ భాగాన్ని పారబోస్తున్నారు. ఆహారం వృధా వల్ల ప్రపంచానికి యేటా సుమారు 83లక్షల కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లుతున్నట్లు భారత్‌లో దాదాపు లక్ష కోట్లరూపాయలు వృధా అవుతున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక తెలిపింది. వృధాఅయిన ఆహార పదార్థాలను డంపింగ్ యార్డులు చెత్తకుప్పల్లో పడేయడం వల్ల అవి కుళ్లిపోయే క్రమంలో ప్రమాదకరమైన ఉద్గారాలు వాతావరణంలోకి వెలువడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల్లో 10 శాతం వరకు కల్లిన ఆహారం నుంచే వస్తున్నట్లు అంచనా. ఈ తరుణంలో ఆహార పంటలను పండించడానికి అర్బన్ అగ్రికల్చర్‌ను ప్రోత్సహించాలి.నగరాలు, నగరాల పరిసరాలలో ఇళ్లపైన, ఖాళీస్థలాల్లో చేపట్టే వ్యవసాయ కార్యక్రమాలని అర్బన్ అగ్రికల్చర్‌గా చెప్పవచ్చు. దీనివల్ల పోషకాలతో కూడిన తాజా ఆహార ఉత్పత్తులను స్థానికంగా అందుబాటులోనికి తీసుకొనిరావచ్చు. దూరప్రాంతాల నుంచి ఆహారాన్ని తరలించాల్సిన అవసరాన్ని తగ్గించవచ్చు. అర్బన్ అగ్రికల్చర్ వల్ల పండే పంటలు తక్కువధరలకు బీద ప్రజలకు అందించవచ్చు. పోషకాలు ఎక్కువగా ఉండే వంగడాలతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రపంచ దేశాలన్నీ ప్రోత్సహించాలి. లేదంటే 2040 కల్లా వ్యవసాయ భూమి నిస్సారమైపోతుందని ఎఫ్ఏఓ నివేదిక తెలియచేస్తున్నది. ప్రపంచ మానవాళికి 98శాతం ఆహారాన్ని అందించే నేలను సారవంతంగా ఉంచే సాంకేతికతను అలవర్చుకొని చౌడు భూముల్లో కూడా పంటలను పండించేవ్యవసాయ విధానాలను అలవర్చుకొని, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సంయుక్తంగా కృషి చేస్తే ప్రపంచ ఆకలికేకలను ఆపడం మరింత సులభమే. ●

# ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తేనే సామాజిక న్యాయం

**సంపతి రమేష్**

భారతదేశం అనాదిగా నిచ్చెన మెట్ల కులవ్యవస్థలోకూరుకుపోయినది.ఇందులో షెడ్యూల్డ్ కులాలను అట్టడుగు స్థాయిలో ఉంచారు. వీరంతా వేల సంవత్సరాల నుంచి సామాజిక హక్కులు నిరాకరించబడి, అస్పృశ్యత, అంటరానితనమనే వివక్షకు గురైనారు. ఎస్సీ కులాల్లో సామాజిక సమానత్వం కోసం అమలుపరిచిన ఉప వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అదే ఇ.వి చెన్నయ్య వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2004 కేసు. ఇందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 నుంచి అమల్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీంతో ఉపకులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్రప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కిచెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో 20 యేళ్ల నిరీక్షణకు తెరపడింది. స్టేట్ ఆఫ్ పంజాబ్ అండ్ అదర్స్ వర్సెస్ దేవీందర్ సింగ్ కేసు విషయంలో ఇ.వి చెన్నయ్య కేసులో ఇచ్చిన తీర్పును పున: సమీక్షించి ఆగస్టు 1, 2024న ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చింది. ఈ తీర్పు ప్రకారం ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టాలు అమల్లో ఉన్నట్టే కదా. తెలుగు రాష్ట్రాల్లో కూడా అమలైన 2000నాటి ఎస్సీ వర్గీకరణ చట్టం కూడా అమల్లో ఉన్నట్లే. అలాంటప్పుడు ప్రస్తుత నోటిఫికేషన్‌లో కూడా ఎస్సీ వర్గీకరణను అమలు చేయవచ్చు కదా. అంతేకాకుండా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీలో ప్రస్తుత నోటిఫికేషన్లలో వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారు. అప్పుడు పాత పెద్దమనుషుల ఒప్పందం 1956లోని సెక్షన్ 119 కింద ముల్కీ నిబంధనలకు రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు 1972 అక్టోబర్ 3న చారిత్రాత్మక తీర్పునిచ్చింది. అనగా కొత్త చట్టంలో స్థానికత తొలగించినప్పుడు పాత చట్టంలోని స్థానికత చెల్లుబాటు అవుతుందని 1972 నాటి కోర్టు తీర్పు సారాంశం. దీన్ని బట్టి ఎస్సీ వర్గీకరణపై 2000నాటి పాత చట్టం అమలులో ఉన్నట్టే. ప్రస్తుత ఉద్యోగ నియామకాల్లో కూడా దీన్ని వర్తింపచేయవచ్చు కదా. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నుఅధ్యయనం చేసేందుకు దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని నియమించింది.ఈ కమిటీ వర్గీకరణకోసం ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని సూచించింది. ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది.ఇది 60రోజుల్లోగా నివేదిక సమర్పించాలని గడువు విధించారు. అనంతరమే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుచేస్తామని ప్రభుత్వం భావిస్తోంది.దీనివల్ల ఇప్పుడు జరిగే గ్రూప్-1, గ్రూప్-2,ఇతర అత్యున్నత ఉద్యోగనియామకాల్లో ఎస్సీలకు అన్యాయం జరుగుతుంది. అయితే కమిషన్ అధ్యయనం తర్వాత వర్గీకరణ అమలైతే ఎస్సీలకు మరింత లాభం జరగవచ్చేమో కానీ ప్రస్తుత నోటిఫికేషన్‌లో చాలా నష్టంజరగవచ్చు.కావున పాత ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను ప్రస్తుత నోటిఫికేషన్‌లో తక్షణం వర్తింప చేయాలి. గ్రూప్ -1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4,ఇతర ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లెన్నో యేళ్ల తర్వాత వస్తుంటాయి. ఎస్సీ ఉపకులాలు వీటినికోల్పోతేఒక తరం నష్టపోతుంది.కాబట్టి ప్రభుత్వం పునరాలోచించి ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా సామాజిక న్యాయం చేయాలి. ●

# హర్యానాలో బిజెపిది వ్యూహాత్మక విజయం

**డాక్టర్ తిరుణహరి శేషు**

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన హర్యానా, కాశ్మీర్ ఎన్నికల ఫలితాలు దేశం దృష్టిని ఆకర్షించాయనే చెప్పాలి. రెండు జాతీయ పార్టీలు అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్‌లు తమ బలాన్ని చూపించుకోవటానికి హర్యానా, కాశ్మీర్ ఎన్నికలను ఒక వేదికగా చేసుకున్నాయి. హర్యానాలో గెలవాలని కాంగ్రెస్, కాశ్మీర్‌లో గెలిచి తన జైత్రయాత్రను కొనసాగించాలని బిజెపిలు సర్వశక్తులు ఒడ్డాయి. కాని ఫలితాలు రెండుపార్టీల ఆలోచనలకు భిన్నంగా వెలువడ్డాయి. రెండురాష్ట్రాలలో ఎగ్జిట్ పోల్ అంచనాలను తలక్రిందులు చేస్తూ ఫలితాలు వెలువడిన తీరు రెండు పార్టీలను ఆలోచనలో అంతర్మథనంలో పడేసినాయి. ముఖ్యంగా హర్యానాలోగెలిచామని అతిధీమాతో గెలుపుముందు బొక్కబోర్లా పడ్డ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరీ దయనీయంగా మారింది.హర్యానాలో కాంగ్రెస్ ఓటమి విశ్లేషకుల అంచనాలకు కూడా అందలేదంటే హర్యానాలో కాంగ్రెస్ ఓటమి స్వయంకృతాపరాధం, బిజెపి గెలుపు వ్యూహాత్మకమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.హర్యానాలో వరుసగామూడోసారి గెలిచి బిజెపి హర్యానా రాజకీయ చరిత్రను తిరగరాసిందనే చెప్పాలి. హర్యానాలో బిజెపి వ్యూహాత్మకంగా విజయాన్ని సొంతం చేసుకుంటే అతి విశ్వాసంతో కాంగ్రెస్ ఓటమిని కొనితెచ్చుకుంది. హర్యానా శాసనసభ ఎన్నికలలో గెలుపు అంత సులభం కాదని గ్రహించిన బిజెపి ఎన్నికలకు ఒక సంవత్సరం ముందుగానే తన వ్యూహాలకు పదును పెడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేకత నుండి బయటపడటానికి తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన మనోహర్ లాల్ కట్టర్‌ని తప్పించి రాష్ట్రంలో మెజార్టీ వర్గాలైన ఓబిసీల నుండి నాయబ్ సింగ్ సైనీని ముఖ్యమంత్రిగా చేయటం, 21 మంది ఓబీసీలను శాసనసభ ఎన్నికలలో పోటీకి దింపటం, 60మంది కొత్త ముఖాలకు ఎమ్మెల్యేలుగా పోటీ చేయటానికి అవకాశం కల్పించటం బిజెపికి కలిసి వచ్చింది. బలమైన జాట్ సామాజిక వర్గం బిజెపికి వ్యతిరేకంగా పనిచేస్తుందని గ్రహించిన బిజెపి అగ్రనాయకత్వం జాటేతర వర్గాలైన ఓబీసీలు,రాజపుత్‌లు, బ్రాహ్మణ, పంజాబీల ఓట్లను తనకు అనుకూలంగా సంఘటితం చేసుకోవటంలో విజయవంతమైంది. అలాగే పట్టణ ప్రాంతాలు ముఖ్యంగా ఫరీదాబాద్, గురుగాం లాంటి ప్రాంతాలలో తన పట్టు సడలకుండా చేసుకోవటం,రైతుల వ్యతిరేకతను తగ్గించుకోవటానికి పంటలకు మద్దతు ధరలను పెంచటంతో బిజెపి హర్యానాలో గతంలో కంటే 8 శాసనసభా స్థానాలు అదనంగా గెలిచి సొంతంగా ప్రభుత్వాన్ని మూడోసారి ఏర్పాటు చేస్తుంది.ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లలో చీలిక,ప్రభుత్వ సంక్షేమ పథకాలు, (లాడ్లీ బెహన్ 500కే గ్యాస్ సిలిండర్) ధర్మేంద్ర ప్రధాన్ వ్యూహాలు, బిజెపి సంఘటితంగా పనిచేయటం హర్యానాలో బిజెపిని విజయ తీరాలకు చేర్చాయి. ముఖ్యంగా అమిత్‌షా రాజకీయ వ్యూహాలు, మంత్రాంగంతో ఓడిపోతుందనే చోట కూడా బిజెపి విజయం సాధించగలిగింది. హర్యానా శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి స్వయంకృతాపరాధం. ఓడిపోయే చోట తన వ్యూహాలతో బిజెపి గెలిస్తే, గెలుస్తుందనే చోట కూడా కాంగ్రెస్ తన అతి విశ్వాసంతో అహంకారంతో ఓడిపోయింది. గెలుపుపై అతి ధీమాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం చివరికి రాహుల్ గాంధీ సూచనని కూడా పెడచెవిన పెట్టి, కనీసం ఆరు శాసనసభ స్థానాలు ఇచ్చినా పొత్తుకు సిద్ధపడిన తన ఇండియా కూటమి భాగస్వామి ఆప్‌తో పొత్తు పెట్టుకోవటానికి నిరాకరించటం కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద తప్పిదంగానే భావించాలి. ఈ ఎన్నికలలో ఆప్‌కు 1.79 శాతం ఓట్లు వస్తే కాంగ్రెస్‌కు, బిజెపికి మధ్య ఓట్ల వ్యత్యాసం 0.85 శాతం మాత్రమే. జాట్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడాకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం, దళిత నాయకురాలు సిర్సా, లోక్ సభ సభ్యురాలు కుమారి షెల్జాకు ప్రాధాన్యత ఇవ్వకపోవటం కూడా కాంగ్రెస్ పరాజయానికి ఒక కారణంగా భావించాలి.జాట్ ల్యాండ్‌లో కూడా కాంగ్రెస్ 16శాసనసభ స్థానాలు గెలిస్తే, కాంగ్రెస్‌కు ధీటుగా భారతీయ జనతా పార్టీ కూడా 15 శాసనసభ స్థానాలు గెలిచిందంటే జాట్‌లు బిజెపిని తీవ్రంగా వ్యతిరేకించలేదనే విషయం స్పష్టమవుతుంది. మరొకవైపు ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు గంపగుత్తగా కాంగ్రెస్ వైపుకు మొగ్గలేదు. బిఎస్‌పి, ఆజాద్ సమాజ్ పార్టీ వలన దళిత ఓట్లలో చీలిక రావటం, కుమారి షెల్జాకు ప్రాధాన్యత దక్కకపోవటం, బిజెపి దీన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా వాడటంతో, కాంగ్రెస్‌కు దళిత ఓట్లలో నష్టంజరిగింది.బిజెపి కలసికట్టుగా ఎన్నికలను ఎదుర్కొంటే కాంగ్రెస్ వర్గాలుగా విడిపోయి గెలుపు గుర్రాలకు కాకుండా సొంత మనుషులకు టికెట్లు కేటాయించి గెలిచే చోట కాంగ్రెస్‌పార్టీ చేజేతులా ఓటమి కొనితెచ్చుకుంది. హర్యానా, కాశ్మీర్ ఎన్నికల ఫలితాల ప్రభావం మహారాష్ట్ర, జార్ఖండ్, బీహార్, ఢిల్లీ శాసనసభ ఎన్నికలపై కూడా పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర, బీహార్‌లలో ఎన్డీఏ కూటమి అధికారంలోఉంటే, ఢిల్లీ, జార్ఖండ్‌లలో ఇండియా కూటమి అధికారంలో ఉంది. ఈ నాలుగు రాష్ట్రాలలో రాజకీయ పరిణామాలు అస్పష్టంగా ఉన్న నేపథ్యంలో గెలుపుకోసం హర్యానాలో అవలంబించిన వ్యూహాలనే బిజెపి ఈ నాలుగు రాష్ట్రాలలో కూడా అవలంబిస్తే, ఇండియా కూటమిలోని పార్టీలు తట్టుకొని నిలబడి బలమైన పోటీఇవ్వగలుగుతాయా, గెలవగలుగుతాయా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ఉంటే నాలుగు రాష్ట్రాలలో ఇండియా కూటమికి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడేది.కానిహర్యానాలో కాంగ్రెస్ ఓటమి, బిజెపి గెలుపు నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలపై కూడా ప్రభావం చూపెడుతుంది. హర్యానా శాసనసభ ఎన్నికలలో ఓటమి తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. తన రాజకీయ వ్యూహాలను మార్చుకోవాలి. తనకు బలం ఉన్న హర్యానాలో ఆప్‌తో పొత్తు పెట్టుకోవటానికి కాంగ్రెస్ సిద్ధపడలేదు. కాని తనకు బలం లేని కాశ్మీర్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకునే ద్వంద్వ వైఖరిని కాంగ్రెస్ పార్టీవిడనాడాలి. మిత్రపక్షంతో బిజెపి వ్యవహరించే తీరు, కాంగ్రెస్ వ్యవహరించే తీరు భిన్నంగాఉంది. బీహార్‌లో ఒక్క లోక్‌సభ సీటుగెలిచిన హిందుస్థాన్ అవామీ లీగ్ నేత జితిన్ రామ్ మాంజికి, కర్ణాటకలో ఒక్క లోక్‌సభ స్థానం గెలిచిన జనతా దళ్ సెక్యులర్ నేత కుమారస్వామికి,ఉత్తరప్రదేశ్ ఒకే ఒక్క లోక్‌సభ స్థానం గెలిచిన రాష్ట్రీయ లోక్‌దళ్ నేత జయంత్‌సింగ్ చౌదరికికేంద్ర క్యాబినెట్ పదవులు బిజెపికేటాయించింది.ఇందుకు భిన్నంగా ఇండియా కూటమిలో ఉన్నపార్టీలను కాంగ్రెస్‌పార్టీ అడుగడుగునా చిన్నచూపు చూస్తుంది,అవమానిస్తుంది. గత బీహార్ శాసనసభ ఎన్నికలలో ఆర్‌జెడి అధికారంలోకి రాకపోవటానికి కారణం కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ పార్టీ కాలం చెల్లిన నేతలతో కాలానుగుణంగా తన రాజకీయ వ్యూహాలను మార్చుకోకపోతే కాంగ్రెస్‌పార్టీ కాలగర్భంలో కలుస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ తాను బలపడాలి. ●

# అబ్దుల్ కలాం సేవలు ఎనలేనివి

వత్సవాయి అక్టోబరు 15 ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం దేశానికే ఎనలేని సేవలు చేశారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసన మండల సభ్యులు టిడి జనార్దన్ తెలిపారు. అబ్దుల్ కలాం ఇస్రోలా శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా అపూర్వమైన సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**కంచికచర్ల అక్టోబరు 15 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల జనసేన పార్టీ అధ్వర్యంలో కంచికచర్ల పట్టణంలోని వంగవీటి రంగా విగ్రహం పక్కన ఉన్న దేవిరెడ్డి శ్రీనివాసరావు కార్యాలయంలో భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం 93వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి



రమాదేవి పాల్గొని జెపిజె అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ భారతదేశ అను వైజ్ఞానిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులతో దేశ ఖ్యాతిని విశ్వ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయులు భారతరత్న అవార్డు గ్రహీత, మాజీ రాష్ట్రపతి జెపిజె అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కంచికచర్ల ఎంపీపీ స్కూల్‌నందు విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు . అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు న్యాయనీ సతీష్, జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు కంభంపాటి తిరుమలరావు, పెద్దినీడి హరి, జెర్రిపోతుల చంటిబాబు చిన్నంశెట్టి బాలాజీ పుప్పాల వేణు కొఠారి దేవేంద్ర రోజా రమణి, కంభంపాటి రమాదేవి కొమ్మా నరేష్ పసుపులేటి గోపి, కోన సుబ్బు, జనసేన పార్టీ జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన ర్యాలీ

**కంచికచర్ల అక్టోబరు 15 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డిస్ లెక్సీయ అవేర్ నెస్ వీక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంచికచర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి లక్ష్మి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అహ్మద్ కంచికచర్ల భవితా స్కూల్ ఉపాధ్యాయులు ఎం కనకారావు, ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదవడంలో వెనకు బడటం వ్రాయడంలో తప్పులు ఉండడం సహజంగా




జరుగుతూ ఉంటాయి దీనిని డిస్ లెక్సీయ అంటారు ఇది పెద్దలకు పిల్లలకు యవ్వనస్తులకు సహజంగా వస్తుంది. ఇది జబ్బు కాదు కానీ ఒక పరిణామక్రమ మని దీనిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ ఉపాధ్యాయుడు విద్యార్థులు ఈ డిస్ లెక్సీయ అవేర్ నెస్ ర్యాలీ నిర్వహించారు.

## జనసేనలో పలువురు చేరిక

**వత్సవాయి అక్టోబరు 15 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేనలోకి వలసలు కొనసాగుతున్నాయని మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి మండల



మాజీ వైకాపా అధ్యక్షులు గాదెల రామారావు గోపినేని ఉదయభాను అన్నారు. వత్సవాయ మండల మాజీ వైకాపా అధ్యక్షులు గాదెల రామారావు గోపినేని పాలెం గ్రామానికి చెందిన మీసాల రాజు రామిశెట్టి రామారావుగొర్రెపాటి సుదర్శన్ వైయాస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలోకి రాష్ట్ర నాయకులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా చేరి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో జగ్గయ్యపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## విఆర్ సిద్దార్థలో ఘనంగా ఇన్నోవేషన్ డే వేడుకలు

**పెనమలూరు అక్టోబరు15 ప్రభాతవార్త :** విద్యార్థులు జ్ఞానమైన విద్యను అభ్యసించడమే కాకుండా తమలోని సృజనాత్మకతను వెలికితీస్తే ఉద్యోగం చేసేవారుగా కాక పదిమందికి ఉద్యోగావకాశాలు ఇచ్చేస్థాయికి ఎదగగలరని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఛైర్మన్, ఎస్ఐఎ ఇండియా ప్రెసిడెంట్



సుబ్బారావు పావులూరి అన్నారు. కానూరు వెలగపూడి రామకృష్ణ సిద్దార్థ ఇంజనీరింగు కళాశాలలో మంగళవారం భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకొని ఇన్నోవేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పావులూరి మాట్లాడుతూ విద్యార్థులు ఆవిష్కరణలపట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. 800మంది విద్యార్థుల నుండి 246 విన్నూత్న నమూనాలను ప్రదర్శించే ప్రాజెక్ట్ ఎక్స్‌పో ప్రదర్శించబడింది. వైస్‌ఛాన్స్‌లర్ పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్‌ఛాన్స్‌లర్ ఏ.వి.రత్నప్రసాద్, రిజిస్ట్రార్ ఎం.రవిచంద్, జి.శ్రీనివాసరావు, డీన్‌లు, విభాగాధిపతులు అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## 17న అతావుల్లా బాబా ఉరుసు గంధమహోత్సవం

**అమరావతి, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక ప్రణయ గురువు సమర్థ సూఫీ సద్గురువు అలుపెరుగని అన్నదాత హజరత్ సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ, బొగ్గాది బాబా చీమలపాడు షరీఫ్ వారి ఉర్స్ మహోత్సవం సందర్భంగా ఈ నెల 16న ఉర్స్, 17న షాహీసందల్ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం జంపని షరీఫ్ ఎఎబిఎస్‌టిఎ దర్బార్ చైర్మన్ సజ్జాద అల్ ఖాదరియా అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ (అతా నిజాంబాబా) మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ ఉర్స్ మహోత్సవం సందర్భంగా ఎఎబి ఎస్‌టిఎ దర్బార్, జంపని షరీఫ్ గుంటూరు జిల్లా నుండి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఇబ్రహీంపట్నం మైలవరం మీదుగా చీమలపాడుకు అతావుల్లా బాబా చిత్రపటం మరియు గంధం అశేష భక్తబృందంతో కులమతాలకతీతంగా మహా ఊరేగింపుగా బయలుదేరి చీమలపాడు అతావుల్లా బాబా దర్బార్‌కు చేరుకుంటుందని రోషన్ హువా ఏ చిరాగ్ ఘర్సే అతావుల్లా షాహ్‌కే జల్తా రహేగా సాయయే పీరానే పీర్‌కే అని అతా నిజాంబాబా అన్నారు.

## బిర్లాఓపస్‌పెయింట్స్ క్యాంపెయిన్లో విక్కికౌశల్, రష్మికమండన

**అమరావతి, అక్టోబర్ 15, ప్రభాత'వార్త'** : నయే జమానే కా నయా పెయింట్ అంటే కొత్త యుగానికి కొత్త పెయింట్ క్యాంపెయిన్‌లో రష్మిక మండన, విక్కి కౌశల్‌లతో బిర్లా ఓపస్ పెయింట్స్ క్యాంపెయిన్ చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఏడాది ప్రారంభంలో డెకరేటివ్ పెయింట్స్ రంగంలోకి ప్రవేశించిన ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ తాజా క్యాంపెయిన్లో విక్కి కౌశల్, రష్మిక మండనలు బ్రాండ్ అంబాసిడర్‌లుగా వ్యవహరిస్తారని, నీనాగుప్తా, సౌరబ్‌శుక్లా, బహుముఖనటులుంటారన్నారు.

# విజయవాడ వార్త

## రుణ సదుపాయాన్ని సులభతరం చేయండి

### -మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** యుసిడి సిబ్బంది ఏర్పాటు చేసిన గ్రూపులకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు, యుసిడి సిబ్బంది సమన్వయంతో రుణాలను సులభతరం చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నేషనల్ అర్బన్ లవ్లీ హుడ్ మిషన్ 2.0 ద్వారా కేంద్ర




సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వం 6 కేటగిరిలలో ఉన్న కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు రుణ సదుపాయం కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్ట్‌గా విజయవాడ, విశాఖపట్నంను ఎంపిక చేసింది. అందులో భాగంగా మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం విఎంసి ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలో ఉన్న మీటింగ్ హాలు నందు టౌన్ లెవెల్ బా ్యంకు మేనేజర్లతో, యుసిడి సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా విజయవాడలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ లాగానే 6 కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులను ఏర్పాటు చేయలని ఆ గ్రూపులో ట్రాన్స్ ఫోర్ట్, కన్‌స్ట్రక్షన్, డొమెస్టిక్, వేస్ట్ కేర్ వర్కర్లతో విడివిడిగా గ్రూపులను ఏర్పాటు చేయాలని యుసిడి సిబ్బందిని ఆదేశించారు. అలాగే యుసిడి సిబ్బంది ఏర్పాటు చేసిన గ్రూపులకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించాల్సిందిగా కోరారు. గతంలో ఉన్న నేషనల్ అర్బన్ లైవ్లి హుడ్ మిషన్ ప్రధానమంత్రి స్వానిధి పథకం ద్వారా మంజూరు చేసిన లోన్ నిమిత్తం నగరంలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న మొత్తం 4808 మంది వీధి విక్రయదారులకు అర్హత కలిగిన వారికి మెదటి, రెండవ, మూడవ ట్రెంచ్ రుణాలను త్వరతిగతిన మంజూరు చేయాల్సిందిగా హాజరైన 19 మంది బ్యాంకు కో-ఆర్డినేటర్‌లను ఆయన కోరారు. ఈ రుణాలు మంజూరు కోసం ఫీల్ట్ స్టాఫ్ లైన్ ఆర్పీలు, సిఓలు, సెషల్ వర్కర్స్, సిడిపోలు, బ్యాంక్ కో-ఆర్డినేటర్‌లతో సమన్వయం చేసుకొని లబ్దిదారులకు రుణసదుపాయం కల్పించేలా చూడాలన ఆదేశాలిచ్చారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రియాంక, 19 మంది బ్యాంకు కో-ఆర్డినేటర్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యుసిడి వెంకటేశ్వర్లు, యుసిడి సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు లక్ష రూపాయల విరాళం అందజేత



**జగ్గయ్యపేట, అక్టోబర్ 15 : ప్రభాతవార్త :** ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులను ఆదుకునేందుకు తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ (టిఎన్‌ఏటియు) ప్రతినిధులు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడను కలుసుకుని లక్ష రూపాయల విరాళ చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

### - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య...

**వీరులపాడు అక్టోబరు 15 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



మంగళవారం ఉదయం వీరులపాడు మండలం అల్లూరు పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వనితిపత్రాలను స్వీకరించారు. వారి సమస్యలు ఓపిగ్గా వన్ని ఆమె వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజీ సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెపండుగలో పాల్గొన్న వసంత

**మైలవరం, అక్టోబరు 15, ప్రభాతవార్త :** అభివృద్ధి పథంలో పల్లెలు సాగే దిశలో పల్లె పండుగ కార్యక్రమలో మంగళవారం ఉదయం మండలంలోని పుల్లూరు గ్రామంలో 1050 మీటర్ల పొడవున



6సిసి రోడ్ల నిర్మాణానికి 50లక్షల వ్యయంతో భూమి పూజ కార్యక్రమం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.

## విద్యార్థులు పురోగ అభివృద్ధి సాధించాలి : ఎంఈఓ

**నందిగామ అక్టోబరు 15 ప్రభాతవార్త:** నిర్దిష్ట అభ్యాస అంగవైకల్యాలుపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అభ్యాస అంగవైకల్యాలు మా ఉత్సవాలలో భాగంగా నందిగామ ప్రాథమికోన్నత పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఎంఈఓ పద్మావతి ఆధ్వర్యంలో పట్టణంలో



అవగాహన ర్యాలీని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పద్మావతి మాట్లాడుతూ అభ్యాస అంగవైకల్యం ఉన్న పిల్లలు తెలివి తేటలు తక్కువగా ఉండటం, సోమరి తనం చదివింది గుర్తు ఉండకపోవడం వంటి పలు సమస్యలుద్వారా కుటుంబ సభ్యులు స్నేహితులు చుట్టుపక్కల వారు సహకారం అవసరం అని ఎంఈఓ పేర్కొన్నారు. పిల్లల్లో పురోభివృద్ధి పెంచడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేశ్వరి ఉపాధ్యాయులు మేరిగ్రేస్, కె.నాగమల్లేశ్వరరావు, శారద తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ గిప్టింగ్ స్టోర్‌పై 134శాతం వృద్ధిని నివేదించిన అమేజాన్ బిజినెస్

**విజయవాడ, అక్టోబర్ 15, ప్రభాత'వార్త'** : పండగ సీజననేది భారతదేశంలో ఛానల్ భాగస్వాములతో సంబంధాలను శక్తివంతం చేయడానికి, ఉద్యోగులను గుర్తించడానికి, సహోద్యోగులతో వేడుక చేయడానికి వ్యాపారాల కోసం కీలకమైన ఈసమయంలో కార్పొరేట్ అవసరాన్ని పరిష్కరిస్తూ ప్రత్యేకమైన కార్పొరేట్ గిప్టింగ్ స్టోర్‌ను ప్రారంభించినట్లు అమేజాన్ బిజినెస్ ప్రతినిధులు ప్రకటించారు. భారతదేశపు ప్రముఖ బి2బి ఆన్‌లైన్ మార్కెట్ అయిన ఈస్టోర్ 8,500కిపైగా జిఎస్‌టి ప్రారంభించిన ఉత్పత్తులను ప్రదర్శిస్తుందని, విస్తృతశ్రేణి బహుమతుల ఆప్షన్స్‌తో, మిక్సర్ గ్రైండరల్తఓ శక్తివంతంగా అనుగుణ్యతను కలిగివుందని, మరియు జ్యూసర్స్ అత్యంత బహుమానపూర్వకమైన వస్తువులుగా వృద్ధి సాధించాయన్నారు.

# జనసేనలోకి కొనసాగుతున్న వలసలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 15 : ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేనలోకి వలసలు కొనసాగుతున్నట్లు జనసేన నేత, మాజీవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండల పార్టీ నేత గాదెల రామారావు, గోపినేనిపాలెం నుండి కోమటి వెంకటేశ్వరరావు, గింజుపల్లి అచ్చయ్య, పొనకల్ల గోపి అలాగే జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు నుండి మీసాల రాజు, రామిశెట్టి రామారావు, గొర్రెపాటి సుదర్శన్ వైసిపిని వీడి జనసేనలో ఉదయభాను సమక్షంలో చేరారు.



**డాక్టర్ అబ్దుల్‌కలాంకు నివాళి:** దేశం గరి ్వంచే గొప్ప రాజనీతిజ్ఞులు, దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాం జన్మదినం సందర్భంగా జనసేన నేత ఉదయభాను ఘనంగా నివాళులర్పించారు. ఆయన అందించిన స్ఫూర్తి యువతకు శిరోధార్యం కావాలన్నారు.

## సమ్భవ్ హ్యాకథాన్2024 ప్రారంభించిన అమేజాన్

విజయవాడ, అక్టోబర్ 15, ప్రభాత'వార్త' : ఈకామర్స్‌లో భారతీయ చిన్న, మధ్యస్థ వ్యాపారాలకోసం నెక్స్ట్ జెన్టఎక్, ఏఐ శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి సమ్భవ్ హ్యాకథాన్ 2024 ప్రారంభించినట్లు అమేజాన్ ప్రతినిధులు ప్రకటించారు. దీంతో భారత్‌లో జరిగే సంస్థయొక్క వార్షిక శిఖరాగ్ర సదస్సు ఐదవ ఎడిషన్ అయిన అమేజాన్ సమ్భవ్ 2024 కి లీడప్‌లో భాగమని, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడేలా దేశమంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తున్నామనానరు. స్టార్టప్‌ఇండియా, డిపిఐఐటి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా, ఎన్ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సెల్‌తో అమేజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు.

## మెగ్నీషియం లోప నివారణకు సమగ్ర సూక్ష్మ పోషక యాజమాన్యం తప్పనిసరి

**ఎ కొండూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో ఎపి స్టేట్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ టి.మాధవీలత, తిరువూరు ఎడిఎ జి.కెనడి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్‌కె టి ఎ ్ప స ం ల ా త స్ పాల్గొని పండుగలా జరిపారు. డిప్యూటీ డైరెక్టరు టి. మాధవీలత పాల్గొని మాట్లాడుతూ మెగ్నీషియం లోపం ఉన్నప్పుడు ముదురు ఆకులు, అంచుల నుండి మధ్యభాగం పసుపురంగుకు మారుతాయని ఆకుల ఈనెలు మాత్రం ఆకుపచ్చగా ఉంటాయని, ఆకులు ఎర్రబారి ఎండిపోయి రాలిపోతాయని ఈ లోపం పొటాషియం ఎక్కువ ఉన్న నేలల్లో సామాన్యంగా కనిపిస్తుందని మెగ్నీషియం లోప నివారణకు లీటరు నీటికి 10 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ పైరు వేసిన 45 మరియు 75 రోజుల తర్వాత రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు. అలాగే జింకులోపం లక్షణాలు వాటి నివారణకు అలాగే పత్తిలో సమగ్ర సూక్ష్మ పోషక యాజమాన్యం తప్పని సరిఅని మాధవిలత తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఈవో ఎ.రామచంద్రరావు, ఆర్ఎస్‌కె సిబ్బంది నాగమణి, రైతులు పాల్గొన్నారు.



## అమేజాన్‌పేతో రు.10,000

**విజయవాడ, అక్టోబర్ 15, ప్రభాత'వార్త'** : అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సంబరాల్లో అమేజాన్ యుపిఐ షాపింగ్ కార్యక్రమంలోని మొదటి 48 గంటల్లో 16శాతంతో సాటిలేని అభివృద్ధి సాధించిందని అమేజాన్ ప్రతినిధులు ప్రకటించారు. అమేజాన్ ఏ అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024లో భాగంగా ప్రత్యేకమైన బంపర్ రివార్డ్సు ప్రోగ్రాంను విడుదల చేయగా, అమేజాన్ యుపిఐ ద్వారా లావాదేవీలు పూర్తిచేసిన కస్టమర్లు రు.10వేలు వరకు విలువైన బహుమతులు సంపాదించడానికి అనుమతించామన్నారు.

## ఇసుజు డిమ్యాక్స్ అంబులెన్స్ ప్రారంభం

విజయవాడ, అక్టోబర్ 15, ప్రభాత'వార్త' : పూర్తిగా ఏఐఎస్ 125 టైప్‌సి అంబులెన్స్ నిర్దేశనాలతో నిర్మించిన ఇసుజు డి మ్యాక్స్ అంబులెన్సును ప్రారంభించినట్లు ఇసుజు మోటార్స్ ఇండియా డిప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ తోరుకిషిమోటో ప్రకటించారు. అత్యవసర వైద్య సంరక్షణ సేవల్లో కొత్త ప్రమాణాలను పాటిస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత, సౌకర్యంతోపాటు వేగమైన స్పందనసందించే ఈ బేసిక్ లైఫ్‌సపోర్ట్ అంబులెన్సు ఇసుజు ఆధునాతన సాంకేతికతతో అంబులెన్సుల చరిత్రలో కొత్త యుగాన్ని ప్రారంభించేలా 14 బెస్ట్ ఇన్ క్లాస్ లక్షణాలతో రూపొందించామన్నారు.

## సరికొత్త కైలాక్తో తన నూతనయుగాన్ని ప్రారంభించిన స్కోడా ఆటోఇండియా

**అమరావతి, అక్టోబర్ 15, ప్రభాత'వార్త'** : ఈఏడాది ఫిబ్రవరిలో కాంపాక్ట్ ఎస్యువి ప్రకటనతో భారతదేశంలో తమ బ్రాండ్‌కు మరింత ప్రాచుర్యం పెంచుకోవాలనే ఆకాంక్షను నెరవేర్చుకోడానికి సరికొత్త కైలాక్ తో నూతన యుగాన్ని ప్రారంభించినట్లు స్కోడా ఆటో ఇండియా ప్రతినిధులు ప్రకటించారు. దేశవ్యాప్త కాంపెయిన్ ప్రారంభించామన్నారు. నవంబర్ 6, 2024న ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శిస్తామన్నారు. కైలాక్ తో స్కోడా ఆటోఇండియా పలురకాల ఎస్‌యువిలను ఆఫర్‌చేసు ్తండగా, ఇందులో కొడియాక్ మరియు స్కోడా ఆటో ఇండియా 2.0 నుండి మొదటి లాంచ్ కూడా వుండగా ప్రాజెక్ట్ మిడ్‌సైజ్ ఎస్‌యువి, కుషాక్‌కూడా వున్నాయన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 9:17 AM Page 1



# అభివృద్ధికి నోచుకోని నిడుబ్రోలు రైల్వే స్టేషన్

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** పాలకులు మారినా అధికారులు మారినా ఆదాయాలు సమకూరినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది నిడుబ్రోలు రైల్వే స్టేషన్ దుస్థితి. నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌కు పెద్ద ఎత్తున ఆదాయం ఉన్నప్పటికీ అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని పలువురు ప్రయాణీకులు చెప్తున్నారు. రైల్వేశాఖ ఆదాయాన్ని సమకూర్చు కొంటుంది కానీ ప్రయాణీకులకు మాత్రం వసతులు కల్పించడంలో విఫలమవుతుందని ప్రయాణీకులు వాపోతున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో శేషాద్రి, సింహపురి, జనశతాబ్ది, విక్రమసింహపురి, మెయిల్, నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని ప్రయాణీకులు కోరుతున్నప్పటికీ ఇంతవరకు అతీగతి లేదని ప్రయాణీకులు గగ్గోలు పెడుతున్నారు. ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. అయితే డాక్టర్ పెమ్మసాని ఇన్ని ఎక్స్‌ప్రెస్‌లు ఆపడం సాధ్యపడుతుందో లేదో కానీ జనశతాబ్ది, సింహపురి, శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లను ఆపేందుకు కృషి చేస్తానని ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. అయితే అది కూడా ఇంత వరకు సాధ్యపడలేదు. ఇకపోతే రైల్వే స్టేషన్‌లో ఫ్యాన్‌లు తిరగవు, లైట్లు వెలగవు, త్రాగునీరు కూడా అంతంతమాత్రమేనని ప్రయాణీకులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా రైల్వేశాఖాధికారులు ఆదాయాన్ని తీసుకెళ్ళడమే కాకుండా ప్రయాణీకులు కనీస సౌకర్యాలన్నా కల్పించాలని కోరుతున్నారు. పట్టణాభివృద్ధి కమిటి నిడుబ్రోలు రైల్వే స్టేషన్ అభివృద్ధికి పాటు పడుతున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు న్నాయి. నిడుబ్రోలు రైల్వేస్టేషన్‌కు వెళ్ళే రోడ్డు మొత్తం పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలతో ఉన్నప్పటికీ రైల్వే అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించు కోకపోవడంతో ఇటీవల మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు కలుగజేసుకొని రైల్వే స్టేషన్ వెళ్ళే రహదారిని శుభ్రపరిచారు. రైల్వేశాఖాధికారులు చేయాల్సిన పనులను మునిసిపాలిటీ చేపట్టడాన్ని బట్టి రైల్వేశాఖాధికారుల నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో ఇట్టే అవగతమవుతుంది.



రైల్వేస్టేషన్‌లో తిరగతి ఫ్యాన్లు ,ప్లాట్‌పై లైట్లు వెలగక చీకటిగా ఉన్న దృశ్యం

# అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### - తెదేపా జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి

పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి సూచించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ చౌదరి మాట్లాడుతూ అతి సామాన్యస్థాయి నుంచి అత్యున్నత పదవి అలంకరించిన అబ్దుల్ కలామ్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని చెప్పారు. ఉన్నత పదవులు అలంకరించడానికి పేదతనం



అడ్డుకాదని నిరూపించిన ఘనత అబ్దుల్ కలామ్‌కే దక్కుతుందన్నారు. తొలుత అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ జాని, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు తోట ప్రసాద్, నాయకులు లాడెన్, ఆరెప్రసాద్, చెన్నుపాటి భాస్కర్, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఆకుల సాంబశివరావు తదితరులున్నారు.

**లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో :** విద్యార్థులు మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరు దుర్గారాణి సూచించారు. స్థానిక ఆలపాటి సుబ్బారాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన



కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అబ్దుల్ కలామ్ చెప్పినట్లు విద్యార్థులు కలలు కనాలని, ఆ కలలు సాకారం అయ్యేవరకు విశ్రమించవద్దని దుర్గారాణి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ



కార్యక్రమంలో కొల్లేరు శ్రీనివాసరావు, బిఎల్ఎన్ రెడ్డి, బివిఎస్‌కృష్ణ తదితరులున్నారు.

**లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో:** భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలామ్ అని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి అన్నారు. అబ్దుల్ కలామ్1931వ సంవత్సరం అక్టోబరు 15వ తేదీన జన్మించారన్నారు. భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్త ప్రఖ్యాతి చెందారన్నారు. విద్యార్థులు మరీ ముఖ్యంగా ఎపిజె అబ్దుల్ కలామ్ యొక్క జీవిత చరిత్రను చదవాలన్నారు. తొలుత ఎపిజె అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు బిస్కట్లు, చాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.శేషకుమారి, కృష్ణకుమారి, అమరేశ్వరి, పి.ఉమాకుమారి, కె.విజయ లక్ష్మి, పి.మోహన లక్ష్మి, ఎన్‌వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, అక్టోబర్15,ప్రభాతవార్త:** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్, పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా తోట రాజారమేష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని, అత్యంత సాధారణమైన కుటుంబంలో జన్మించి ఇస్రో శాస్త్రవేత్తగా భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా ఆయన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, ప్రోగ్రాం కమిటీ సభ్యులు బ్రహ్మస్వాములు, పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్‌హసన్, పఠాన్ ఖాదర్ బాషా, లీల కిషోర్, సాంబ, కూరపాటి శివశంకర్, ప్రసాద్, సురేష్, వెంకటేష్, వీరమహిళలు పాల్గొన్నారు.

# అనితర సాధ్యుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం

### -కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట, అక్టోబర్15,ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబంలో పుట్టి పేపర్‌బాయ్‌గా



బాల్యజీవితం ప్రారంభించి కృషితో నాస్తి దుర్భిక్షం అనే పదాన్ని గుండెలనిండా నింపుకొని దినదినాభివృద్ధి చెందుతూ భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో అబ్దుల్‌కలాం 94వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటి విభాగం కార్యదర్శి షేక్ నసిరుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ ఖలీల్, కాటూరి కోటేశ్వరరావు, షేక్ బాజీ, ఖాజాబుడే, నాగూర్‌వలి, ఇంటూరి భవాని వెంకటేష్, కారుచోల స్వప్నకుమార్, వల్లెపు సుబ్బారావు, షేక్ భాషా, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాంబాబు, అల్లడి హరిబాబు, కె సాంబశివరావు, కె శ్రీనివాసరావు, భరత్‌కుమార్, యల్లమంద, నాసర్‌వలి, అన్వర్ హుస్సేన్, మస్తాన్ షరీఫ్, అంజిరెడ్డి, ఖలీల్ భాషా, జాన్సన్, విశ్వేశ్వరరావు, సైదావలి, బద్దెల గోపి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.


**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో :** మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని రైతుబజార్ ఎదురుగా ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావేత్తగా, రాష్ట్రపతిగా, ఇస్రో శాస్త్రవేత్తగా డాక్టర్ అబ్దుల్ కలాం భారతదేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని యువతకు స్ఫూర్తిగా ఆయన నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్టీ,ఎస్సీ,బీసి, సంఘాల నాయకులు, గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకుడు బి



శ్రీనునాయక్, చిన్ననాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, కొండ్రముట్ల నాగేశ్వరరావు, బి రాంబాబు నాయక్, ఎస్ నాగరాజు, యం వెంకటేష్ నాయక్, వెంకట బుల్లోడు, వెంకట్, శంకర్, రోశయ్య, శ్రీనివాసరావు, వాగ్యానాయక్, ఆర్ వెంకట్, కుంభా నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన : ఎమ్మెల్యే జీవీ

**బొల్లాపల్లి, అక్టోబర్15,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రావులాపురం, గండిగనుముల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ఒక్కో నియోజకవర్గానికి రూ. 10 కోట్లు చొప్పున నిధులు కేటాయించి గ్రామాల్లో సిమెంటు



రోడ్లు, సైడు కాలువలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ళ పాలనలో నాసిరకం మద్యం విచ్చలవిడిగా అమ్మి వందల కోట్లు దోపిడి చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్ఠుపట్టించిన జగన్ కూటమి విధానాలను విమర్శించే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ వక్రబుద్ధి మారలేదన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు సాగుదారుల ముసాయిదా జాబితా తనిఖీ

**నూజెండ్ల, అక్టోబర్15,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రంలో ఈ ఏడాది ఖరీఫ్‌కు



సంబంధించి ఈ పంట సోషల్ ఆడిట్ కార్యక్రమం మంగళవారం జరిగింది. మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం పంట నమోదు సాగుదారుల ముసాయిదా జాబితా తనిఖీ చేశారు. రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులు పరిశీలించి సవరణలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పంట నమోదు ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు బోయపాటి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**నూజెండ్ల, అక్టోబర్15,ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు, తెల్లపాడు, ఖమ్మంపాడు, పమిడిపాడు, ముతరాసుపాలెం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సీసీ



రోడ్లు, సైడు కాలువలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపిడివో ఉమాదేవి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి,జెడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, ఏపీవో ఆంజనేయరాజు, ఏఈ అల్లాబక్షు, పంచాయితీ కార్యదర్శులు ప్రభుకుమార్, అసన్‌పీరా, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి : డిఎల్‌డివో వెంకటరెడ్డి

**ఈవూరు, అక్టోబర్15,ప్రభాతవార్త:** మండలంలోని ఇనిమెళ్ళ గ్రామ పంచాయితీ సచివాలయంను జిల్లా డిఎల్‌డివో వెంకటరెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు అవసరమైన పౌర సేవలు త్వరితగతిన అందించాలని చెప్పారు.



# నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### -పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్ మాదల వెంకటేశ్వరరావు

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే నీటి సంఘాల ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని నియోజకవర్గ పోల్‌మేనేజ్మెంట్ కన్వీనర్ మాదల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగి కార్యకర్తలు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి వ్యవహరించాల్సిన తీరును, తదితర విషయాలను నాయకులతో, కార్యకర్తలతో చర్చించారు. కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, బొర్రు రామారావు, గణిపిశెట్టి రామకృష్ణ, సొపాటి వెంకట్రావు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# వెయిట్ లిఫ్టింగ్‌లో పిబిఎన్ కళాశాల విద్యార్థికి రజత పతకం

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న సిహెచ్ వెంకటేష్ అనే విద్యార్థి వెయిట్ లిఫ్టింగ్‌లో రజత పతకాన్ని సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి తెలిపారు. జాతీయస్థాయిలో ఈ నెల 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు హిమాచల్‌ప్రదేశ్‌లోని నగ్‌రోటా పట్టణంలో జరిగిన పోటీల్లో వెంకటేష్ ఈ ఘనతను సాధించినట్లు ఆమె చెప్పారు. 89కేజీల విభాగంలో స్నాచ్‌లో 112కెజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 142కేజీలు మొత్తం 254కేజీలు బరువును లేవనెత్తాడన్నారు. రజిత పతకం సాధించిన వెంకటేష్‌ను కళాశాల ప్రెసిడెంట్ కెప్టెన్ ఎన్.అంకప్ప చౌదరి, సెక్రటరీ, కరస్పాండెంట్ ఎన్.అన్నారావు, ఫిజికల్ డైరెక్టర్ కె.భానుప్రసాద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వెంకటేష్‌ను అభినందించారు.



# జాతీయస్థాయి పారా ఈత పోటీలకు ఎన్టీఆర్ స్టేడియం స్విమ్మర్ దేవేంద్ర ఘంటా

**గుంటూరు స్పోర్ట్స్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, స్పోర్ట్స్ అథార్టి ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గత నెల 29న విశాఖపట్టణం రైల్వే స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆంధ్రప్రదేశ్ స్టేట్ 6వ పారా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ -2024లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల స్విమ్మర్ దేవేంద్ర ఘంటా సీనియర్ మెన్స్ గ్రూప్‌లో ఎస్-5 కేటగిరిలో పాల్గొని రెండు బంగారు పతకాలు,ఒక వెండి పతకం గెలుచుకొని ఈనెల 19నుంచి 22వ తేది వరకు గోవాలో జరగబోయే జాతీయ పారా స్విమ్మింగ్ చాంపియన్ షిప్-2024 పోటీల్లో పాల్గొనేందుకు గోవాకి బయలు దేరుతున్న గుంటూరు మున్సిపాల్ కార్పొరేషన్ పారా స్విమ్మర్ దేవేంద్ర ఘంటా ను స్విమ్మింగ్ కోచ్ షేక్ ఖాజా మోహిద్దీన్ ను గుంటూరుమున్సిపల్ కమీషనర్ పులి శ్రీనివాసులు అభినందించారు.

**రాష్ట్రస్థాయిలో గెలుపొందిన మెడల్స్ వివరాలు :** 50మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ గోల్డ్‌మెడల్ , 50మీటర్ల ఫ్రీస్టైల్ గోల్డ్ మెడల్, 100మీటర్ల ఫ్రీస్టైల్ సిల్వర్‌మెడల్

# చదరంగం పోటీలు ప్రారంభం

**గుంటూరు స్పోర్ట్స్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** స్థానిక నెక్ట్స్ జెన్ స్కూల్లో లీలావతి మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్ 15బాలబాలికల చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి.మూడు రోజులపాటు సాగే ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నెక్ట్స్ జెన్ స్కూల్ అకడమిక్ కోఆర్డినేటర్ లక్ష్మీగాయత్రి,సిఈఓ శ్రీకాంత్,చెస్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ జగదీష్,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫణికుమార్,స్టేట్ జాయింట్ సెక్రటరీ రాజీవ్‌లు పాల్గొన్నారు.పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 250మంది క్రీడాకారులు పాల్గొన్నారని టోర్నమెంట్ డైరెక్టర్ వైవికె చక్రవర్తి తెలిపారు.




# అధిక తేమ వలన పైరుకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలి : ఏవో

**యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ప్రత్తి సాగులో తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని, అధిక తేమ వలన పైరుకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని ఏవో సిహెచ్ సరిత పేర్కొన్నారు. మండల పరిధిలోని జాలాది, జగ్గాపురం, ఉన్నవ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా గ్రామ సభలు నిర్వహించి అనంతరం రైతులతో కలిసి ప్రత్తి పొలాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ అధిక తేమ వలన పైరుకు నష్టం వాటిల్లకుండా రెండు శాతం యూరియా లేదా పోటాషియం నైట్రేట్ ద్రావ ణాన్ని పైరుపై పిచికారీ చేసుకోవాలని, అలాగే పండాకు తెగులు మరియు కాయకుళ్ళు తెగులు నివారణకు కార్బన్ డిజమ్ లేదా మాంకోజైజ్ ఒక లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని, కాయకుళ్ళు నివారణకు బ్లైటాక్స్ మూడు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.



# సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి: తహశీల్దార్

పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త: విర్వోలు, విలేజ్ సర్వేయర్లు తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని తహశీల్దార్ కుంచకర రాజా రమేష్ మోహన్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలలో ఆయన మాట్లాడారు. వివిధ రకాల సమస్యలపై కార్యాలయానికి వచ్చేవారి సమస్యలను విని సత్వరమే పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలన్నారు. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి



వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తే భూ సమస్యలు చాలా వరకు పరిష్కరించవచ్చన్నారు. విధుల్లో అలసత్వం వహించేవారిని ఉపేక్షించబోమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఉద్యోగి చేరుకోవాల్సిందేనన్నారు. ప్రజల పట్ల సామరస్య భావంతో మెలగాలని సూచించారు. సమావేశంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# చేతుల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**నూజెండ్ల, అక్టోబర్15,ప్రభాతవార్త:** చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చవని స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య అన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం మండలంలోని



ములకలూరు,పువ్వాడ గ్రామ సచివాలయ పరిధిలో పాఠశాలలో మంగళవారం ఏరాట్పు చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య మాట్లాడుతూ ముఖ్యమైన సమయాల్లో తప్పనిసరిగా చేతులు పరిశుభ్రం చేసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణారావు, ఏఎన్ఎం కుమారి, ఉపాధ్యాయులు గంగాధర్ తిలక్, శ్రీనివాస్‌నాయక్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వేమూరు అక్టోబరు 15 (ప్రభాతవార్త) :** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సమస్థ ప్యానల్ అడ్వకేట్ తెలియజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మహిళా కమీషన్ ఆధ్వర్యంలో మహిళలకు విధాన సేవ సమాధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహహింస చట్టం, వరకట్న వేదింపుల చట్టం వంటి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వేమూరి రవికృష్ణ మాట్లాడుతూ మహిళలకు అన్యాయం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్ ఆశ్రయించి న్యాయం పొందవచ్చునని సూచించారు. కార్యక్రమంలో మండల లేబుల్ సెల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు మహబూబ్, సరళ, విజయ్, స్థానిక న్యాయవాదులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# తెదేపా సీనియర్ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే

**వేమూరు అక్టోబరు 15 (ప్రభాతవార్త) :** చావలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోడపాటి బాల సూర్యప్రసాద్‌ను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పరామర్శించారు. ఇటీవల కాలు గాయం కారణంగా ఇంటి వద్దనే ఉంటున్న బిబిఎస్ ప్రసాద్‌ను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ దండే వెంకట సుబ్బారావు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన జొన్నలగడ్డ విజయబాబు, గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 9:13 AM Page 1



# పల్లె ప్రగతి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, పల్లె ప్రగతి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పార్టీ నాయకులు

మండలంలో అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. మండల కేంద్రమైన రొంపిచర్లతో పాటు కొనకంచివారిపాలెం, గోగులపాడు, తదతర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వారు శంఖుస్దాపన చేసారు. ఆయా గ్రామల్లో స్దానిక ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. సియం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రతిష్టాత్మకం గా పల్లె పండుగ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఏ గ్రామంలో మంచి నీటి కొరత లేకుండా చేస్తామన్నారు. రైతులకు అవసరమైన సాగునీరు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంద న్నారు. గత ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యంచేయటం జరిగిందన్నారు. కనీస మౌళిక వసతుల కల్పనలో వైకాపా ప్రభుత్వం విఫలమయ్యిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కంకణం కట్టుకున్న సియం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగలో మొత్తం 30వేల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించటం ఒకరికార్డు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రజా ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, పులుకూరి జగ్గయ్య, కిశోర్, మొుండితోక రామారావు, పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందిస్తాం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** చేతుల్లో అధికారంఉంది కదా అని అయిదేళ్ల పాటు చేసిన అరాచకాల నుంచి వైకాపా నాయకులెవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు మాజీ మంత్రి



ప్రస్తుత శాసన సభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు. మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్ర మంలో అయన పాల్గొని సీసీ రోడ్డుకు శంఖుస్దాపన నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నాటి దాడులు, దుర్మార్గాలపై ఇప్పుడు సీఐడీ నమోదు చేస్తున్న కేసుల తోకొన్ని రోజులుగా వారి వెన్నులో వణుకు పుడుతోందన్నారు. తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి, అయన అక్రమ అరెస్టు సందర్భంగానే నిప్పుతో అడుకోవద్దని హెచ్చరిం చామని, ఇప్పుడు ఫలితాలనే అనుభవిస్తున్నారన్నారు. తదుపరి గ్రామ సమీపంలోని కొండవీడు మేజర్ కాల్వను పరిశీలించారు. కొండవీటి మేజర్ కాల్వపరిధిలోని రైతులు కలిసి వారి సమస్యలు తెలిపారు. కాల్వలో చెత్త పేరుకుపోవడంతో పాటు కొన్ని చోట్ల లీకేజీల బెడదతో పొలాలకు సక్రమంగా నీరందడం లేదని అయన దృష్టికి తీసుకొచ్చారు. లీకులు ఏర్పడి నీరు వృధాగా పోతుందని, ఫలితంగా దీని పరిధిలోని వందలాది ఎకరాలకు సాగునీరందడం కష్టమవుతందని తెలిపారు. సమస్యను వెంటనే సంబంధిత డిఈకి ఫోన్ చేసి సమస్య తీవ్రతను తెలపటం జరిగింది. తక్షణమే కొండవీడు మేజర్ కాల్వలో చెత్తతొలగించి మరమ్మత్తులు చేపట్టాలని అదేశించారు. నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని పంట కాల్వలకు మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై అందించే డ్రోన్లు, ఇతర పరికరాల విషయమై వ్యవసాయ శాఖ డీఈతో మాట్లాడారు. ఈ సందర్భంగా వివరిస్తూ వైకాపా, కూటమి ప్రభుత్వానికి తేడా ఏంటో తెలుసుకోవడానికి పల్లె పండగ వంటి కార్యక్రమాలే ఉదాహరణ అన్నారు. గడచిన అయిదేళ్ల కొట్టండి, చంపండి అంటూ హింస,



కొండవీడు మేజర్ కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

విద్వేషాలతో అభివృద్ధిని బలిపెట్టారని అవేదన వ్యక్తం చేశారు. అందుకే ఇప్పుడు సీఐడీ కేసుల రూపంలో చేసిన తప్పులకు శిక్ష అనుభవించబోతున్నారని అన్నారు. చేసిన తప్పులకు ఈ అయిదేళ్ల వాళ్లకు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టే తిరగడానికి సరిపోతుందని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ స్దాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**మాచర్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన వ్యక్తి అబ్దుల్ కలాం జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. భారత 11వ రాష్ట్రపతి క్షిపణి శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి భారతదేశం



గర్వించే స్థాయికి ఎదిగిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కలలు కనటం కాదు, వాటిని సాకారం చేసుకోవడంలో పట్టుదలతో కృషి చేయాలని ఆయన చెప్పిన సూక్తి ప్రతిఒక్కరి జీవితంలో మార్పులు తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవ సమితి సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కొమెర దుర్గారావు, ఎనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, సూరే ఎలమంద, మేడం నాగేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం: బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాచర్ల



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం పల్లెపండుగ సందర్భంగా మాచర్ల మండల పరిధిలోని భైరవునిపాడులో రూ.15 లక్షలతో రెండు సీసీ రోడ్లు, జమ్మలమడక గ్రామంలో రూ.35 లక్షలతో 3 సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన అయిదు సంవత్సరాల్లో రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం రహదారులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చారు. ఎన్డీఏ కూటమి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులతోపాటు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎంపీడీఓ మండల పార్టీ నాయకులు నేరెళ్ల వీరాస్వామి, కూరాకుల కోటేశ్వరరావు, గుండాల శ్రీనివాసరావు, గోపిరెడ్డి, జల్లెల కొండలు, గోవిందయ్య, అధికారులు పాల్గొన్నారు.

# క్లీన్ మాచర్ల - గ్రీన్ మాచర్లకు కృషి: మునిసిపల్ ఛైర్మన్ పోలూరి

**మాచర్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** క్లీన్ మాచర్ల – గ్రీన్ మాచర్లకు కృషి చేస్తున్నట్లు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. మంగళవారం పట్టణంలో గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా పట్టణంలోని నెహ్రూనగర్, పాతూరు, ప్రశాంతి



రెస్టారెంట్ ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. దగ్గరుండి పనులను చేయించారు.

# సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ హాజరు కావాలి: ఎంపీడీఓ

**వెల్దుర్తి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** మండల సాధారణ సర్వసభ్య సమావేశం 17వ తేదీ గురువరం మండల కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రసాదరావు తెలిపారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలు చర్చకు వస్తాయని, మండల పరిధిలోని ప్రతి శాఖ అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. అధికారులు గైర్హాజరైతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు హాజరై తమ తమ గ్రామాల్లోని సమస్యల పట్ల అధికారులకు తెలపాలని కోరారు.

# విద్యుత్తు అధికారుల సమీక్ష సమావేశం

**మాచర్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** మాచర్ల విద్యుత్తు శాఖ సబ్‌డివిజనల్ ఇంజనీరు కార్యాలయంలో మంగళవారం విద్యుత్తు శాఖ ఎస్ఈ పి.విజయకుమార్, ఈఈ సీహెచ్ రాంభొట్ల అధ్యక్షతన అధికారులకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకం సూర్యఘర్,



ఆర్‌డీఎస్‌ఎస్, ఎల్‌డబ్ల్యూ, పీవీటీజీ పథకాలపై రివ్యూ నిర్వహించారు. అలాగే క్షేత్రస్థాయిలో పేరుకుపోయిన మొండి బకాయిల వసూళ్లపై అధికారులు బాధ్యతగా ఉండి వసూళ్లు చేయాలని ఆదేశించారు. మాచర్ల విద్యుత్తు శాఖ పరిధిలో మెరుగైన విద్యుత్తు ప్రజలకు అందించడానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు విద్యుత్తు శాఖ అధికారులకు సహకరించాలని, విద్యుత్తు బిల్లులను సకాలంలో చెల్లించి శాఖ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ, ఏఈలు, ఏవో, పలువురు విద్యుత్తు శాఖ అధికారులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్యం మెరుగు : పంచాయతీ కార్యదర్శి

**రెంటచింతల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతలలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచి అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసు కుంటున్నామని పంచాయతీ కార్యదర్శి జి.కోటేశ్వ రరావు పేర్కొన్నారు. మంగళవారం గ్రామ పంచాయ తీలోని క్లోరినేషన్, డ్రైనేజీ, శానిటేషన్, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు చేపట్టినట్లు తెలిపారు.



# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు అక్టోబరు 15 (ప్రభాతవార్త :** రాష్ట్రంలో కుంటుపడిపోయిన అభివృద్ధిని తిరిగి పునర్నిర్మాణం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వేమూరు శాసన



సభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం లోని పెరవలిపాలెం, పెరవలి, చావలి గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళ పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగక నిర్లక్ష్యానికి గురయ్యారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్ని ర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగ సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ విజయబాబు, మాజీ ఎంపీపీ దండే సుబ్బారావు, జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, దాసరి చిన్న, ఉక్కుర్తి నాగయ్య, కంచి సీతారామయ్య, దాది లక్ష్మణరావు, తహశీల్దార్ ప్రమీల, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి కలాం నేటి యువతకు ఆదర్శం : మాజీ ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి

**నరసరావుపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :** దేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పల్నాడు రోడ్డులో ఉన్న కలాం విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ఈ సందర్భంగా డా.



గోపిరెడ్డి మాట్లాడుతూ 94జయంతిని పురస్కరించుకుని మిస్సెల్ మ్యాన్ ఆఫ్ ఇండియాను గుర్తు చేసుకోవటం సంతోషమన్నారు. వైకాపా ప్రభుత్వం అబ్దుల్ కలాం విగ్రహం పల్నాడు రోడ్డులో ఏర్పాటు చేసిందని గుర్తు చేసారు.ప్రతి ఏడాది కలాం వంటి దేశ భక్తుడిన్ని, గొప్ప శాస్త్రవేత్తను, మననం చేసుకుని వారి ఆదర్శలను ముందుకు తీసుకు వెళ్లే కార్యక్రమంచేస్తున్నామని పేర్కొన్నారు. అతి పేద కుటుంబం నుండి ప్రారంభించి క్షిపణి తయారు చేయటం, స్టంట్‌లు అతి తక్కువుకి పేదల గుండె శస్త్ర చికిత్సలకు అందించే వరకు కలాం చేసిన సేవలు అద్భుతమన్నారు. వైకాపా ఆధ్వర్యంలో కలాం ఆశాయాలను ముందుకు తీసుకుని వెళతామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ ఖాజావలి, కందుల ఎజ్రా, పి విజయకుమార్, అచ్చి శివకోటి, ఎంఐఎం నాయకులు షేక్ కరీముల్లా, షేక్ మౌలాలి, ఆశోక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం

**కారంపూడి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛమిషన్ గ్రామీణ మండల కోఆర్డినేటర్ కె.సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్‌డీ సత్యప్రసాద్ మాట్లాడుతూ దేశంలో దాదాపు ప్రతిరోజు వెయ్యి మంది వరకు చేతులు పరిశుభ్రత లేక చనిపోతున్నా ర్నారు. అదేవిధంగా శ్వాస, అతిసార



వంటి వ్యాధులకు గురవుతున్నారన్నారు. మరుగుదొడ్లు వాడిన తర్వాత చేతులు కడుక్కునే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. దీనివల్ల అనేక వ్యాధులు వస్తున్నాయన్నారు. ఈ వ్యాధులను నివారించడానికి సరైన మార్గం ప్రతిఒక్కరూ చేతులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, కారంపూడి పీహెచ్‌సీ సీహెచ్ఓ, సూపర్‌వైజర్ మస్తాన్‌వలి, లాలునాయక్, ఇతర సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీకి బీఐఎస్ సర్టిఫికెట్

**కారంపూడి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణ శివారులో ఉన్న శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీ వరల్డ్ స్టాండర్డ్స్‌డే సందర్భంగా భారతీయ ప్రామాణిక సంస్థ (బీఐఎస్) ద్వారా బెస్ట్ క్వాలిటీ సర్టిఫికెట్ సాధించింది. సిమెంటులో నాణ్యతా ప్రమాణాలు పాటించినందుకు ఈ విజయం సాధించినట్లు కర్మాగార ప్రతినిధి వి.రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి క్వాలిటీ కలిగిన సిమెంటు అందిస్తున్నామంటే ఉద్యోగుల కఠోరశ్రమ ఉందన్నారు. వినియోగదారులకు నాణ్యత కలిగిన సిమెంటును అందిస్తున్నామన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడమన్నారు. శ్రీచక్ర సిమెంటును ఆదరిస్తున్న వినియోగదారులకు, పంపిణ దారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజరు పి.బాలమురళీకృష్ణ, బీఎస్ లింగమూర్తి, సీఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల కోసం ఉపాధ్యాయ ఫెడరేషన్ విరాళం

**కారంపూడి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** నవంబరులో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడల నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కారంపూడి మండల శాఖ రూ.10 వేల విరాళం ప్రకటించింది. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు గొట్టుముక్కల అంకినీడు ప్రసాద్ మాట్లాడుతూ క్రీడాకారులందరూ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి జై.వాల్యానాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి బిక్షమయ్య, హెచ్ఎం జి.అనంతశివ, జి.నరసింహారావు, ఎస్‌కే బాజీ, నూతక్కి వంశీధర్, బాణావత్ బాలాజీనాయక్, పి.శివశంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు బంక ఐజాన్, స్వర్ణరాజు, చినరత్తయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# కాచవరం గ్రామంలో పల్లెపండుగ

**కారంపూడి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా కారంపూడి మండల పరిధిలోని కాచవరం గ్రామంలో సీసీ రోడ్లు, మురగు కాలువల నిర్మాణానికి అధికారులు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ పెద్దలు, నాయకులు, ఎంపీడీఓ, ఏపీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ- పంచాయితీ వారోత్సవాలు

**నిజాంపట్నం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి పల్లెపండుగ పంచాయితీ వారోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని బొర్రావారిపాలెం, కళ్ళిఫలంలలో సిసి రోడ్ల నిర్మాణానికి ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె పండుగ- పంచాయితీ వారోత్సవాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో సిసి రోడ్లు నిర్మించుకోవటం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరాస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు పరిశుభ్రత అలవరచుకోవాలి : ఎంపిడిఓ విజయలక్ష్మి

**కొల్లిపర, అక్టోబరు 15,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు పరిశుభ్రతను కూడా అలవరచుకోవాలని ఎంపిడిఓ విజయలక్ష్మి సూచించారు. మండల కేంద్రమైన కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు పలు



సూచనలు చేశారు. అధికంగా వ్యాధులు పరిశుభ్రత పాటించకపోవడం వల్లే వస్తాయన్నారు. విద్యార్థులు తప్పని సరిగా భోజన చేసే ముందుకు తప్పనిసరిగా చేతులను శుభ్రంగా కడుకొన్ని భోజనం చేయాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత పట్ల అవగాహన కలి ్పంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు వైద్యారోగ్య సిబ్బంది ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కలి ంపచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.వెంకట్రావు, ఈఓపిఆర్డీ భార్గవ్, ఎంఈఓ ఝాన్సీలత, మండల కోఆర్డినేటర్ మర్రెడ్డి వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి అలకానంద, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అబ్దుల్ కలామ్ జీవిత చరిత్రను చదవాలి

## -మండల విద్యాశాఖాధికారి సాల్మన్‌రాజు

**కొల్లిపర, అక్టోబరు 15,ప్రభాతవార్త:** విద్యార్థులు మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలామ్ జీవిత చరిత్రను చదివి స్ఫూర్తి పొందాలని మండల విద్యాశాఖాదికారి సాల్మన్‌రాజు సూచించారు. మండల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగిన అబ్దుల్ కలామ్ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ సామాన్య స్థాయి నుంచి అత్యున్నతస్థాయికి ఎదిగిన అబ్దుల్



కలామ్ ఉన్నత పదవులు పొందేందుకు పేద అడ్డంకి కాదని నిరూపించా రన్నారు. విద్య ద్వారానే అసమానతలు తొలగిపోతాయన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదగాలని కోరారు. తొలుత అబ్దుల్ కలామ్‌చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ ఝాన్సీలత, ప్రధానోపాధ్యాయుడు రాము, ఉపాధ్యాయులు, విద్యాకమిటి ఛైర్మన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగపోటీలలో తిరుమల విద్యార్థిని ప్రతిభ

**నరసరావుపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్రస్దాయి యోగ పోటీలలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్ధిని మంచి ప్రతిభచూపారు. మంగళవారం రాష్ట్రస్దాయి పోటీలలో పాల్గొని తృతీయ బహుమతి సాధించిన పి ఏసు మరియమ్మను కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ వైవి నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల యోగ ట్రైనర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో తమ విద్యార్ధులు యోగ పోటీలలో మంచిగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ నెల 5,6,7 తేదిలలో కర్నూలలో జరిగిన యోగ పోటీలలో మొత్తం 500మంది విద్యార్ధులు పాల్గొనటం జరిగిందన్నారు. ట్రెడిషనల్ యోగ, రిథిమిక్ యోగ, ఆర్టిస్టిక్‌యోగ విభాగాలలో పోటీలు జరిగాయన్నారు. తమ విద్యార్ధిని మరియమ్మ ట్రెడిషనల్ విభాగంలో మంచి ప్రతిభతో తృతీయ బహుమతి సాధించారన్నారు. విద్యార్ధులు ఒత్తిడిని జయంచే విధంగా యోగ సాధన ఎంతో ఉపయోగమని ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు.



# ఘనంగా వరల్డ్ అర్థ్రైటిస్ డే

**నరసరావుపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :** పట్టణంలోని అరండల్‌పేటలో ఉన్న దివ్యా రుమటాలజిస్ సెంటర్‌లో మంగళవారంవరల్డ్ అర్థ్రైటిస్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మన్నె దివ్యా, డాక్టర్ వై శ్రీ హర్షలు పాల్గొన్నారు. అర్థ్రైటిస్ రోగులకు వారి కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరల్డ్ అర్థ్రైటిస్ నిర్వహణప్రాధన్యతను తెలిపారు. ఈ వ్యాధి పట్ల ముందుస్తు అవగాహన వలన కలిగే ప్రయోజనాలు తెలిపారు. అరుగుదల నివారణ, పాటించాల్సిన చిట్కాలు వివరించారు. ప్రతి ఒక్కరు కొన్ని పద్ధతులు పాటిస్తే అర్థ్రైటిస్ ప్రభావం తగ్గించవచ్చన్నారు. అర్థ్రైటిస్ రకాలు వయస్సుని బట్టి దాని చికిత్స విధనాలు వివరించారు. అరుగుదల వచ్చే నొప్పులు, కలిగే ఇబ్బందులను. చికిత్సను డాక్టర్ మన్నె దివ్యా, డాక్టర్ వై శ్రీ హర్షలు వివరించారు. కార్యక్రమంలో ఫిజియోథెరిపిస్ట్ డాక్టర్ రాజశేఖర్ వివిధ వ్యాయమాలు గురించి తెలిపారు.



# సంపద తయారీ కేంద్రం అభివృద్ధి: పంచాయితీ కార్యదర్శి

**నకరికల్లు, అక్టోబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంపద తయారీ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని పంచాయితీ కార్యదర్శి కె.వి.శివప్రసాద్ అన్నారు. మంగళవారం తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామంలో సేకరించిన తడి చెత్త, పొడి చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయడం జరుగుతుందని కార్యదర్శి కె.వి.శివప్రసాద్ తెలియజేశారు.

MN 8 PAGE-vjafff :MN 8 PAGE-vjafff 01/01/01 10:31 AM Page 1



## ప్రజావేదికలో సమస్యల వెల్లువ

**పెనమలూరు అక్టోబరు15 ప్రభాతవార్త :** పెనమలూరు గ్రామంలో ప్రజాసమస్యల పరిష్కార ప్రజావేదిక లో సమస్యలు వెల్లువెత్తాయి. మండల పరిషత్ కార్యాలయ ఆవరణములో మంగళవారం నిర్వహించిన ప్రజావేదికలో ప్రజలు స్వయంగా ఎమ్మెల్యే బోడేప్రసాద్‌కు తమ గోడును



వినిపించుకున్నారు. ప్రజలు,నాయకులు కార్యకర్తలతో మమేకమై వారి ఇబ్బందులను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీచేసారు. పారదర్శకత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పనులపై అధికారులు దృష్టిపెట్టాలని కార్యక్రమాల నిర్వహణపై ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మున్సిపాలిటీ, రెవిన్యూ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపోందించుకోవాలి : ఎంఈవో-2

**ఎ కొండూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త :** డిస్లెక్సియా అవేర్నెస్ మంత్ కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్




విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 కేశవరావు పాల్గొని మాట్లాడుతూ అభ్యాసన, వైకల్యాలు, వాటి రకాలు విద్యాబోధన కార్యక్రమాల గురించి తెలియచేశారు. విద్యార్థుల్లో అభ్యాసన లోపాలను గుర్తించి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి తగు విధంగా విద్య బోధించాలని అందులో భాగంగా ఈ నెల 14 నుండి 18 వరకు 5రోజుల పాటు ఆన్‌లైన్ తరగతుల ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వచ్చని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం నిర్మల, ఐఇఆర్‌పి'లు శ్రీనివాస్ కోలేటి లక్ష్మణరావు సిఆర్‌పి'లు గుగులోతు నాగపందు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024లో వి ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 15, ప్రభాత'వార్త' :** పరిశ్రమలు రోజువారి అనుభవాలను సరికొత్తగా తీర్చిదిద్దే 5జి, ఐఓటి వంటి అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తెస్తూన్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024 తొలిరోజున టెలికం దిగ్గజం వి ప్రదర్శించిందని వి సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. ది ఫ్యూచర్ ఇజ్ నౌ నినాదం ఈ ఏడాది ఐఎంసి థీమ్‌గా వుందన్నారు. నేటి సవాళ్ళను పరిష్కరించేందుకు తక్షణ ప్రభావం చూపేందుకు ఉపయోగించే టెక్నాలజి ఆధారిత సొల్యూషన్స్‌ను అందించడంలో వి సంస్థ నిబద్ధతను ప్రతిబింబించేలా అధునాతన సాంకేతికతతో తమ థీమ్ ప్రదర్శిస్తుందన్నారు.

## రొయ్యలపెంపకం, వాతావరణ మార్పులపై వాటర్బేస్ పరిశోధన

**అమరావతి, అక్టోబర్ 15, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్‌లో రొయ్యల పెంపకంపై వాతావరణ మార్పుల ప్రభావం ఏవిధంగా వుంది? వాటి పరిష్కారాలకోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులు చేపడుతున్న వ్యూహాలు, తదతర అంశాలపై తాము పరిశోధన చేసినట్లు వాటర్‌బేస్ పరిశోధక విద్యార్థి డా పి మహేశ్వరి ప్రకటించారు. గత కొన్నేళ్ళుగా వాతావరణ మార్పులు రొయ్యలపెంపకంపై చూపుతున్న దుష్ప్రభావాలపై తాము చేసిన పరిశోధనలో బయోఫ్లోక్ టెక్నాలజి, ఇంటిగ్రేటెడ్ మల్టీ ట్రోఫిక్ ఆక్వాకల్చర్ వాతావరణం స్మార్ట్ ఆక్వాకల్చర్ పద్ధతులు అవలంభించడం ఈ సమస్యలకు పరిష్కారమన్నారు. ఆంధ్రప్రదేశ్‌రైతులు కొత్తసాంకేతికతతో మరియు వ్యవస్యాయ పద్ధతులు అవలంభిస్తున్నారన్నారు.

## డాక్టర్ అబ్దుల్ కలాంకు వైకాపా నాయకుల ఘన నివాళి

**జగ్గయ్యపేట, అక్టోబర్ 15 : ప్రభాతవార్త :** దివంగత మాజీరాష్ట్రపతి, ప్రపంచ దేశాలను అలరించిన గ్ప మేధావి డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అందించిన స్ఫూర్తి ఈశతాబ్ధ యువతకు శిరోధార్యం అవుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు శ్లాఘించారు. మంగళవారం



జగ్గయ్యపేట పట్టణంలో డాక్టర్ అబ్దుల్‌కలాం విగ్రహానికి పూలమాలలు అలంకరించిన వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నేతలు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, ఫిరోజ్‌ఖాన్, జుబేర్, నంబూరి రవి, లాహోరి బద్దూనాయక్, చాపల వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, డి వెంకటేశ్వరరావు, శ్రీను, ఉపేందర్‌రెడి , ఎం ఏడుకొండలు, వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అవగాహన ర్యాలీ

**వీరులపాడు అక్టోబరు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రం జుజ్జూరులో మంగళవారం డైస్లెక్సియా అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లలకు తల్లిదండ్రులకు నిర్దిష్ట అభ్యాసన వైకల్యం పై




అవగాహన పిలల్లో పురోభివృద్ధిని పెంచడం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి పాల్‌కెనడీ. జుజ్జూరు ఎంపీపీ ఎస్ మెయిన్ స్కూల్ టీచర్లు హెచ్ఎం కె.రమాదేవి ఎంఈఓ ఆఫీసు స్టాఫ్ ఐఆర్పీలు పి సుబ్బారావు, మరియు డి బేబి రత్న కుమారి పిల్లలు పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పంపింగ్ స్కీం నూతన కార్యవర్గం ఎన్నిక...

**నందిగామ అక్టోబరు 15 ప్రభాతవార్త:** నందిగామ మండలం గొల్లమూడి లోని రెండు పంపింగ్ స్కీములకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పంపింగ్ స్కీము 1 అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులుగా పేర్ని రమేష్ అల్లం నేని రఘుపతిరావు సూర్యదేవర సీతారామమ్మ పంపింగ్ స్కీం 2 చెన్నుపాటి



సాంబశివరావు యనమదల వీర బాబు అమరేష్ వెంకటపతి వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రటరీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. స్కీం నూతన కార్యవర్గ సభ్యులను గ్రామ టిడిపి అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకుడు బత్తిన రవి తదితరులు అభినందించారు.

## రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలి : ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టిప్రోలు(నిజాంపట్నం), అక్టోబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మంగళవారం మండలంలోని ఐలవరంలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రూ.50లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె జాతీయ రహదారి నుంచి ఐలవరం గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రాన్ని మళ్ళీ పునర్నిర్మించుకోవాల్సి ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా సిఎం చంద్రబాబు భావిస్తా పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ఉచితంగా బియ్యం పంపిణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



మాచర్ల కోటేశ్వరరావు, జడ్‌పిటిసి తిరువీధుల ఉదయభాస్కరిబాలాజీ, తహశీల్ధార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ రమణ, ఇఓపిఆర్‌డి ఊహారాణి, ఎపిఎం శ్రీమన్నారాయణ, టిడిపి నాయకుడు సాయిబాబా, వివిధ శాఖల అధికారులు, కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో రోడ్లు అభివృద్ధి చేయటమే ప్రభుత్వ లక్ష్యం

**చెరుకుపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో మౌలిక సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించేందుకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇఓపిఆర్‌డి జి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కావూరు, ఆరుంబాక గ్రామాలలో పల్లెపండుగ




కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని సిసి రోడ్‌కు శంఖుస్థాపన చేశారు. గ్రామాల్లో రోడ్లు నిర్మించటమే కాకుండా మురుగునీటి పారుదలకు ప్రజలు సహకరించి పారిశుద్ధ్య మెరుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కావూరు సర్పంచ్ చెల్లి జ్యోతి, మండవ తాతాజీ, నాగళ్ళ గోపాలరావు, పంచాయితీ కార్యదర్శి డోగేంద్రకుమార్, ఆరుంబాక నాయకులు మిద్దే రామారావు, రమణమాస్టారు, గ్రామస్థులు, అధికారులు, పలువురు పాల్గొన్నారు.

## మురుగునీటిని తొలగించండి మహాప్రభో

**చెరుకుపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మలపాలెం పంచాయితీ జొన్నలగడ్డవారిపాలెంలో సిసి రోడ్‌పై వర్షపునీరు నిల్వటం కారణంగా రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్‌లు నిర్మించినప్పటికీ మురుగునీటి కాలవల నిర్మాణంలేక వర్షపునీరు, మురుగునీరు పారుదలలేక రోడ్లపైనే నీటి నిల్వలు పేరుకుంటున్నాయని గ్రామస్థులు తెలిపారు. దీనికితోడు స్థానికులు సామాజిక బాధ్యతలేకుండా సిసి రోడ్ వరకు మట్టిదిబ్బలుతోలటంవల్ల వర్షపునీరు మురుగునీరు పారుదలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని పంచాయితీ అధికారులు చొరవ తీసుకుని మురుగునీటి పారుదలకు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## అబ్దుల్ కలాంకు ఎమ్మెల్యే కన్నా నివాళి

**సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార క్రమంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా ఆయన అందించిన సేవలను వివరించారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఆయన జీవించారన్నారు. ఆయన నిరాడంబర జీవితం, నిజాయితీ గురించి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార క్రమంలో నాయకులు సయ్యద్ పెద్ద కరిముల్లా, కంభాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ జానీబాషా, రాంబో బుడే, షేక్.మస్తాన్‌వలి, నూర్‌బాషా, షరీఫ్, జింకా లోకేశ్వరరావు, ముస్తఫా, చుక్కపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కుచట్టంపై అవగాహన

**సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** సమాచార హక్కుచట్టం -2005 పై వ్యవసాయశాఖ సిబ్బందికి, రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ



అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శాఖలలోని సమాచారం ప్రజలకు తెలియడం కోసం ప్రభుత్వ యంత్రాంగాలలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకువచ్చేందుకు పౌరుల కొరకు సమాచారహక్కుచట్టం తీసుకురావడం జరిగిందన్నారు. సమాచారహక్కు చట్టం ఏ విధంగా దరఖాస్తు చేయాలి, ఏ విధంగా సమాచారం పొందాలో తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**బెల్లంకొండ, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను అందరు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ కోటమ్మ మండల ప్రజలకు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద మంజూరైన గోకుల్ షెడ్యూల్ ప్రతిష్ఠాత్మ కంగా నిర్మాణం చేపడుతున్నట్లు కోటమ్మ తెలిపారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో రెండవ షెడ్యూల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఉపాధిహామీ ద్వారా రూ.2 లక్షలు కేటాయించామన్నారు. రూ.1.90 లక్షల వరకు సబ్సిడీ వస్తుందని ఏపీఓ కోటమ్మ ఈ సందర్భంగా తెలియజేశారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి


**అమరావతి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం సరస్వతీ శిశు విద్యామందిర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మిసైల్ మ్యాన్ ఆఫ్



ఇండియా రాష్ట్రపతి స్థానం వరకు ఎదిగారన్నారు. ఆయన జీవిత విశేషాలు అనుసరించడం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. దేశానికి వారు చేసిన సేవలను వివరించారు. విద్యార్థులు ఆయన స్ఫూర్తితో ఎదగాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నేడు సాగునీటి సంఘాల ఎన్నికల నోటిఫికేషన్

**రెంటచింతల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** సాగునీటి సంఘాలకు తొమ్మిదేళ్ల తరువాత ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా నేడు నోటిఫికేషన్ విడుదల విడుదల చేయనున్నట్లు ఉన్నతస్థాయి అధికారులు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సాగునీటి సంఘాలకు పూర్వవైభవం వచ్చేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా నవంబరు 16 నుంచి 18 వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 2015లో చివరిసారిగా ఎన్నికలు జరిపారు. మాచర్ల సబ్ డివిజన్ పరిధిలో మేజర్ల కింద 16 డబ్ల్యూఏ (వాటర్ యూజర్ అసోసియేషన్) ఉన్నాయి. తాళ్లపల్లి, కంభంపాడు, తుమృకోట, పశర్లపాడు, కంభంపాడు, పాలువాయి రెంటాల సంఘాలు డీసీ-1 పరిధిలో ఉండగా డీసీ-2 (డిస్ట్రిబ్యూటరీ కెనాల్) పరిధిలో మాడుగుల, రెంటచింతల, గురజాల, మిట్టగుడిపాడు, గొట్టిముక్కల, గురజాల, గంగవరం, దైద సంఘాలున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఒక్కో సంఘంలో 12 మంది సభ్యులుండగా వారిలో ఒకరిని ఛైర్మన్, మరొకరిని డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

రెంటచింతల, అక్టోబరు 15 ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు గిరిజన



సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించిన వ్యక్తి అబ్దుల్ కలాం అని అన్నారు. భారతదేశ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఒక పేద కుటుంబంలో పుట్టి కృషి పట్టుదలతో దేశం గర్వించే స్థాయికి అబ్దుల్ కలాం ఎదిగారన్నారు. అబ్దుల్ కలాం జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. పేపర్‌బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించి దేశంలోనే అత్యున్నత శాస్త్రవేత్తగా ఎదిగిన కలాంను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా అబ్దుల్‌కలాం సేవలు దేశానికి అవసరమని గుర్తించి రాష్ట్రపతిని చేయడంలో చంద్రబాబు కీలకపాత్ర పోషించారని తెలిపారు. భారతదేశంలో ఎంతమంది రాష్ట్రపతులు వచ్చినా అబ్దుల్‌కలాం లాంటి రాష్ట్రపతి ఇప్పటి వరకు రాలేదని భవిష్యత్తులో రారని పేర్కొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి: ఎంపీడీఓ కె.సరోజినీదేవి

**రెంటచింతల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** పల్లెపండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అందుకు ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని ఎంపీడీఓ కె.సరోజినీదేవి కోరారు. మంగళవారం మండలం లోని గోలి, మిట్టగుడిపాడు గ్రామాల్లో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొట్టం ప్రమీలా గురవారెడ్డి, ఏఈలు కె.వెంకటేశ్వరరెడ్డి, వి.వెంకటేష్, ఏపీఓ జయచంద్ర, తెదేపా మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, కోరే నాగేశ్వరరావు, మల్లారెడ్డి, గొట్టం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అన్నంలోనే భగవంతుడు కనిపిస్తాడు: మాజీ సర్పంచ్ జీవీ నారాయణ

**రెంటచింతల, అక్టోబరు 15 ప్రభాతవార్త:** వృద్ధులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని సొమ్మును వృథాగా ఖర్చు పెట్టకుండా పేదలకు అన్నదానం చేయడం వల్ల మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుందని అన్నదానంలోనే భగవంతుడు కనిపిస్తాడని పశర్లపాడు మాజీ సర్పంచ్ గోళ్ల వెంకటనారాయణ అన్నారు. మంగళవారం పొదిలి చంద్రలేఖ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన రెంటచింతలలో అతిధూతల వృద్ధాశ్రమలో 40 మంది వృద్ధులకు అన్నదానం చేశారు. తొలుత కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి లక్ష్మి, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటిన బాపట్ల యువతి

**బాపట్ల,అక్టోబర్15,ప్రభాతవార్త:** బాపట్లకు చెందిన యువతి స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటింది.నాలుగు రోజుల పాటు జరిగిన స్విమ్మింగ్ పోటీలలో ఏడు మెడల్స్ సాధించి తోటి క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని పెంపొందిచే విధంగా కృషి చేసింది.వివరాల్లోకి వెళితే బాపట్లకు చెందిన సిహెచ్ అవిజ్ఞ భువనేశ్వర్‌లో ఈనెల 11తేది నుంచి 14వరకు జరిగిన సిబిఎస్సీ జాతీయ స్విమ్మింగ్ పోటీలలో నాలుగు సిల్వర్ మోడల్స్,3బ్రాంజ్ మెడల్స్ సాధించారు.50మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలలో సిల్వర్,50మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో సిల్వర్,100మీటర్ల ఫ్రీస్టైల్ పోటీలలో బ్రాంజ్ మెడల్,100మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో బ్రాంజ్ మెడల్,200మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో బ్రాంజ్ మెడల్,100మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే పోటీలలో సిల్వర్ 100మీటర్ల మెడ్లి రిలే పోటీలలో సిల్వర్ మెడల్ సాధించి బాపట్ల సత్తా చాటారు.పోటీలలో వరుసగా మెడల్స్ సాధించి బాపట్ల సత్తా చాటారు.పోటీలలో వరుసగా మెడల్స్ సాధించిన క్రీడాకారిణికి శిక్షణ ఇచ్చిన వారితోపాటు,క్రీడాకారులు,తల్లిదండ్రులు ఘనంగా అభినందించారు.



## పట్టణంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నకరికల్లు, అక్టోబరు 15 ప్రభాతవార్త :** పట్టణంలో మంగళవారం బిజెపి నాయకులు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.పట్టణ ప్రముఖ అర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ అనిరుద్ ఫణి భార్గవ్ ఆధ్వర్యంలో సభ్యత్వం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిరుద్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశ ఖ్యాతిని ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెంపొందించిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఉండటం వలనే దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని డాక్టర్ అనిరుధ్ ఫణిభార్గవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రటరీ మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుతల్లి విగ్రహం తొలగింపుపై అపోహలు మానుకోవాలి

**నకరికల్లు, అక్టోబరు 15 ప్రభాతవార్త :** తెలుగుతల్లి విగ్రహం తొలగింపుపై అవాస్తవాలను కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం గాంధీపార్కులో ఏర్పాటు చేస్తున్న తెలుగుతల్లి విగ్రహానికి సంబంధించి జరుగుతున్న పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. గత ప్రభుత్వం కనీసం తెలుగుతల్లి విగ్రహం పట్ల గౌరవాన్ని చూపలేదన్నారు. విగ్రహం ఏర్పాటు చేసి వదిలివేయడంతో అక్కడి పరిసరాల్లో పూర్తిగా వ్యర్థాలు పడవేసి తెలుగుతల్లికి అవమానం చేశారన్నారు. తెలుగుతల్లి విగ్రహం గురించి గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. గాంధీపార్కులో విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరింత గౌరవాన్ని పెంపొందించేందుకు తెలుగుతల్లికి ప్రజలలోనూ గౌరవభావాన్ని కలిగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలలో అనుమానాలను, అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు గూడూరు శేఖర్, సంజీవరావు తదితరులు ఉన్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయాలి

**రొంపిచర్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త :** నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల స్థానాలను భర్తీ చేయాలని ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య, పి.వి.రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుళ్ళూరి శివయ్యలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోనూ, జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల సాధారణ బదిలీలు జరిగాయన్నారు. కొందరు ఉద్యోగులు బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. వారి స్థానాలలో కొత్తవారిని నియమించలేదన్నారు. దీని వలన ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని నాయకులు మీరయ్య, శివయ్యలు కోరారు.

16-10Pg5.qxd:16-10Pg5.qxd 01/01/01 7:22 AM Page 1





మంగళవారం చెన్నైలో పలుప్రాంతాలు జలమయమైన దృశ్యం



భారీ వర్షాలతో నీట మునిగిన చెన్నై విమానాశ్రయం

# తమిళనాడును ముంచెత్తుతున్న వర్షాలు

## విద్యాసంస్థలకు సెలవు, ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోమ్

**చెన్నై, అక్టోబరు 15:** తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు సహా పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు ప్రవేశించింది. ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రానున్న మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో సిఎం స్టాలిన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా నేడు పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. విద్యార్థుల భద్రత దృష్ట్యా, చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు సహా పలు జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలను మూసివేయాలని ఆదేశించింది.

మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులకు ఈ నెల 18 వరకు వర్క్‌ఫ్రం హోం అవకాశం కల్పించాల్సిందిగా సిఎం ఎంకె స్టాలిన్ ఐటి సంస్థలకు సూచించారు.

అక్టోబర్ 12 నుంచి 16 మధ్య తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. రెండురోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# టెలికాం రంగంలో మేటి దేశంగా భారత్



## ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** టెలికాంతో పాటు దాని సంబంధిత టెక్నాలజీలో భారత్ మేటి దేశంగా ఎదుగుతున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ సదస్సులో మంగళవారం ఆయన మాట్లాడారు. భారత్‌లో 120 కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఉన్నారని, 95 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీలు భారత్‌లో జరుగుతున్నట్లు మోడీ చెప్పారు. డిజిటల్ కనెక్టివిటీ చాలా కీలకమైన టూల్‌గా మారినట్లు ఆయన తెలిపారు. గ్లోబల్ డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌కు చెందిన నియమనిబంధనలను రూపొందించాలని ప్రధాని మోడీ కోరారు. టెక్నాలజీని సామరస్యపూర్వకంగా వినియోగించేందుకు ఏం చేయాలి, ఏం చేయవద్దో అన్న అంశాలపై నిబంధనలను రూపొందించాలని ప్రధాని మోడీ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారుల కోసం ఏవియేషన్ రంగం ఎలాంటి నిబంధనలను రూపొందించిందో అలాగే డిజిటల్ వరల్డ్ కోసం నియమనిబంధనలు తయారుచేయాలని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో గ్లోబల్ సంస్థలు ఏకం కావాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎథికల్‌గా వాడే అంశంపై కూడా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం దేశంలోని అనేక ప్రాంతాల్లో 5జి టెలికాం సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. 6జి ఏర్పాటు కోసం కూడా పనులు మొదలైనట్లు ఆయన తెలిపారు.

# సీమ మీదుగా బెంగళూరు- గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 15 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా బెంగుళూరు–గుల్బర్గా- బెంగుళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నఎంబర్ 06533 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30, నవంబర్ 02 తేదీల్లో బెంగుళూరు నుంచి రాత్రి 09:15 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 07:40 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06534 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31, నవంబర్ 03 తేదీల్లో గుల్బర్గా నుంచి ఉదయం 9:35 గంటలకు బయల్దేరి, అదే రోజు రాత్రి 8:00 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం రోడ్, రాయచూరు, యాద్గిర్, వాడి, షాహాబాద్, స్టేషన్లలో నిలుస్తాయి.

# విశ్రాంతి తీసుకోను.. సాగుతూనే ఉంటా



## ఎన్‌సిపి అధినేత పవార్

## ‘84యేళ్లు’ ప్లకార్డులపై స్పందన

**ముంబై, అక్టోబరు 15:** మహారాష్ట్రలో త్వరలో జరగబోయే ఎన్నికలలో గెలుపు కోసం రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సభలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) అధినేత శరద్ పవార్ మాట్లాడుతున్నప్పుడు కొంతమంది యువకులు ‘84యేళ్లు’ అని రాసి ఉన్న ప్లకార్డులు చూపించటంతో శరద్ పవార్ స్పందించారు. ‘నా ఫోటో కింద 84 ఏళ్లు అని రాసిన ప్లకార్డులు పట్టుకొన్న యువకులు ఉన్నారు. మీరు బాధ పడకండి. మన ప్రయాణం సుదీర్ఘమైనది. మహారాష్ట్రను తగిన బాటలో నడిపేంతవరకు ఈ వృద్ధుడు ఆగిపోడు. 84 యేళ్లు అయినా, 90 సంవత్సరాలు పూర్తయినా రాష్ట్రం కోసమే కృషి చేస్తాను. అంతవరకు విశ్రాంతి తీసుకొనేది లేదు. నేను సాగిపోతూనే ఉంటా’ అంటూ పవార్ వ్యాఖ్యలు చేశారు. సీట్ల విషయంలో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో విభేదాలు వచ్చాయన్న ఊహాగానాలకు పవార్ తీవ్రంగా స్పందించారు. తమ కూటమిపై ఎన్నో ఆరోపణలు వచ్చినా, ఆయన వాటిని తోసిపుచ్చారు. మహారాష్ట్రతో పాటు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం వెల్లడి చేసే అవకాశం ఉంది. ఈరోజు మధ్యాహ్నం 3:30 గంటలకు ఎన్నికల కమిషన్ సమావేశం అవుతుంది.

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు మూడు లోక్‌సభ స్థానాలు, కనీసం 47 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీలను కూడా ఈసి ఖరారు చేసే అవకాశం ఉన్నది. మహారాష్ట్రలో 288 మంది శాసనసభ్యులు ఉన్నారు. అసెంబ్లీకి ఉన్న గడువు ఈ సంవత్సరం నవంబర్ 26తో పూర్తవుతుంది. బిజెపి, శివసేన, ఎన్సీపీ పార్టీలతో కలిసి ఉన్న మహాయతి సంకీర్ణ ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్నది. మరోసారి రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని హస్తగతం చేసుకోవటానికి శిండే వర్గీయులు ప్రయత్నిస్తుంటే, మహావికాస్ అఘాడీ కూటమి అధికారం చేజిక్కించుకోవటానికి గట్టిగానే ప్రయత్నాలు చేస్తోంది.

# హిందూమతంలో ఉండలేను.. బౌద్ధంలోకి వెళ్తున్నా



## కర్ణాటక మంత్రి మహదేవప్ప

**బెంగళూరు, అక్టోబరు 15:** హిందూమతంలో కులాల పిచ్చి కొనసాగుతోందని, ఎటువంటి మార్పులు రావడం లేదని బౌద్ధ మతాన్ని స్వీకరిస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మహదేవప్ప ప్రకటించారు. సోమవారం ధర్మచక్ర పరివర్తనా దినాన్ని పురస్కరించుకుని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. హిందూమతంలో కులాల ప్రాధాన్యం జబ్బు వీడలేదని, ఇకపై మార్పులు వచ్చే లక్షణాలు కనిపించడం లేదన్నారు. స్వాతంత్ర్యం, సమానత్వం, భ్రాతృత్వాన్ని బోధించే బౌద్ధ మతాన్ని ఇష్టపడతానని ఆ పోస్టులో రాశారు. వ్యక్తి ఎదుగుదలకు కరుణ, సమానత్వం ముఖ్యమని మంత్రి మహదేవప్ప ప్రస్తావించారు. కుల పిచ్చితో ఉన్న హిందూ మతంలో మార్పు వచ్చే లక్షణాలు ఎక్కడా సాధ్యం కావడం లేదన్నారు. అలాంటి మార్పు తర్వలో రావాలన్నారు. భారత మూల మతంగా బౌద్ధధర్మాన్ని ప్రచారం చేయాలని భావిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాగా మైసూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో ప్రతిష్టాత్మక మైసూరు దసరా ఉత్సవాల్లో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు విజయవంతమ య్యేందుకు దాదాపు 20 రోజులుగా మైసూరులోనే ఉంటూ పర్యవేక్షించారు. సాక్షాత్తు మంత్రే హిందూమతంపై విరుచుకుపడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దసరా ముగిసిన ఒక్కరోజునే ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించడం సర్వత్రా చర్చకు కారణమవుతోంది.



# ఎన్నికల ఉచితాలపై ఇసికి ‘సుప్రీం’నోటీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు15:** రాజకీయ పార్టీలు ఇచ్చే ఎన్నికల ఉచిత హామీలపై సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. కేంద్రానికీ, భారత ఎన్నికల సంఘానికీ సుప్రీంకోర్టు నోటీసులను పంపింది. ఎన్నికలప్పుడు రాజకీయ పార్టీలు ఎరగా చూపే ఉచిత హామీలను లంచాల కింద పరిగణించాలన్న అభ్యర్థనతో బెంగళూరు న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఎన్నికల సమయంలో ఉచిత హామీలను కట్టడి చేసేందుకు తగిన చర్యలు తీసుకోమని పోల్ ప్యానెల్‌కు ఉత్తర్వులు మంజూరు చేయమని అభ్యర్థించారు. ఇటువంటి వాగ్దానాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారం ఎక్కువ అవుతుందని కోరారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ అభ్యర్థనను పరిశీలించింది. ఇటువంటి విషయంపైనే పెండింగ్ ఉన్న అనేక కేసులతో పాటు ఈ అంశంపైన కూడా విచారణ జరపాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఈ విషయమై కేంద్రంతో పాటుగా ఈసీకి నోటీసులను కోర్టు జారీ చేసింది. ఈ విషయంగా సత్వర విచారణ జర పాలని ఫిర్యాదుదారుని తరపు న్యాయవాది విజయ్ హన్సారియా అభ్యర్థించారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత హామీలు ఓట ర్లను ప్రభావితం చేయటంతో పాటు ఎన్నికల ప్రక్రియ శుద్ధతకు విఘాతమని కోర్టుకు తెలిపారు.


# జమ్ము-కాశ్మీర్‌లో నేడే కొత్త సర్కార్

## ప్రభుత్వం ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లాను ఆహ్వానించిన లెఫ్టినెంట్ గవర్నర్



**శ్రీనగర్, అక్టోబరు 15:** జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌సి, కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. జమ్ముకశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా రేపు ప్రమాణం చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లాను లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆహ్వానించారు. ఈ విషయాన్ని ఒమర్ అబ్దుల్లా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అక్టోబర్ 16న ప్రమాణస్వీకారం చేయాల్సిందిగా ఆహ్వానిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ పంపిన లేఖను ట్వీట్‌కు జతచేశారు. కాగా, ఇటీవలె జరిగిన జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ మెజారిటీ సీట్లు దక్కించుకున్న విషయం తెలిసిందే. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగాను 42 స్థానాల్లో గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ నిలిచింది. ఇక ఇక్కడ ఎన్‌సికి కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శాసనసభాపక్ష నేతగా ఒమర్ అబ్దుల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరాయి. దీంతో 16న కొత్త ప్రభుత్వం ఏర్పాటు, ప్రమాణ స్వీకారానికి ఎల్జీ ఆహ్వానించారు. మరోవైపు జమ్ముకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ కేంద్రం గెజిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. అది వెంటనే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. కాగా, జమ్ముకశ్మీర్‌లో 2018లో బిజెపి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ కూటమి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో శాసనసభను రద్దుచేసి, ఆరునెలలపాటు గవర్నర్ పాలన విధించారు. అది ముగియడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను విధించింది. 2019లో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ ప్రధాని మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ సమయంలో అక్కడ జరిగిన పరిణామాల, భద్రతాపరమైన కారణాలవల్ల 2019 సార్వత్రిక ఎన్నికలతో పాటు అక్కడ పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం వెనకడుగు వేసింది. దీంతో 2019అక్టోబర్ 31న రాష్ట్రపతి పాలనను పొడగిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అది ఇప్పటివరకు కొనసాగుతున్నది. కాగా 90 స్థానాలున్న జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో ఎన్‌సి,కాంగ్రెస్ కూటమికి 54మంది ఎమ్మెల్యేలమద్దతు ఉంది. బిజెపి 29స్థానాల్లో విజయం సాధించింది.

# బాహ్యప్రపంచంలోకి ఇరాన్ అత్యున్నత దళం ఖుద్స్‌ఫోర్స్ చీఫ్ ఇస్మాయిల్ ఖానీ



**తెహ్రాన్, అక్టోబరు 15:** ఇరాన్‌కు చెందిన అత్యున్నత దళం ఖుద్స్ ఫోర్స్ చీఫ్ ఇస్మాయిల్ ఖానీ చాలారోజుల తర్వాత బాహ్య ప్రపంచానికి కనిపించారు. ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రాలను ఇరాన్ ప్రభుత్వ టివి ప్రసారం చేసింది. కొన్నాళ్లక్రితం ఇజ్రాయెల్ చేసిన దాడిలో ఆయన మరణించినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఇరాన్ రహస్యాలను ఇజ్రాయెల్‌కు చేరవేయడంతో ఆయనను అరెస్ట్ చేసినట్లు వార్తలొచ్చాయి. హెజ్‌బొల్లా చీఫ్ హత్యలో కూడా ఖానీ పేరున్నట్లు కథనాలొచ్చాయి. ఒక దశలో ఇంటరాగేషన్‌లో ఆయన కుప్పకూలినట్లు వీటిల్లో పేర్కొన్నారు. నిన్న ఇరాన్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి పూర్తిగా అవాస్తమని దౌత్య వర్గాలు పేర్కొన్నాయి. ఆయనకు సుప్రీంలీడర్ ఖమేనీ చేతులమీదుగా అత్యున్నత పురస్కారం ఇవ్వనున్నట్లు మరోవైపు ఐఆర్‌జిసి పేర్కొంది. ఇటీవల మరణించిన ఐఆర్‌జిసి కమాండర్ అబ్బాస్ నీలోఫరుసన్‌కు సంబంధించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇది ఇరాక్‌లోని కర్బలాలో జరిగింది. ఇరాన్‌కు విదేశాల్లో అవసరమైన ఆపరేషన్లను ఖుద్స్ ఫోర్స్ నిర్వహిస్తుంది. లెబనాన్‌లో హెజ్‌బొల్లా, గాజాలో హమాస్, యెమన్‌లో హౌతీలకు ఇది చేదోడు వాదోడుగా ఉంటుంది. 2020నాటి ఖుద్స్ ఫోర్స్ చీఫ్ ఖాసిం సులేమానినిపై అమెరికా దాడిచేసి మట్టుబెట్టింది. అనంతరం ఆ బాధ్యతలను ఇస్మాయిల్ ఖానీకి అప్పచెప్పింది. ప్రస్తుతం గాజా, లెబనాన్‌లో జరుగుతున్న యుద్ధాల్లో ఆయనదే కీలక పాత్ర.

# ఢిల్లీ-షికాగో విమానానికి బాంబు బెదరింపు





**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** విదేశాలకు వెళ్లే దేశీయ విమానాలకు బాంబు బెదిరింపులు, హెచ్చరికలు రావటం అలజడికి కారణం అయింది. తాజాగా ఢిల్లీ నుంచి షికాగో వెళ్తున్న ఎయిరిండియా విమానంలో బాంబు ఉన్నట్లు బెదిరింపు వచ్చింది. వెంటనే విమానాన్ని అత్యవసరంగా కెనడాకు మళ్లించామని విమానయాన సంస్థ తెలిపింది. ఢిల్లీ–షికాగో మధ్య నడిచే ఎయిరిండియా విమానం ఏఐ127 మంగళవారం ఢిల్లీ నుంచి బయలుదేరింది. విమాన భద్రతకు ముప్పు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో ఒక పోస్ట్ కనిపించటంతో, ముందస్తు జాగ్రత కోసం విమానాన్ని కెనడాలోని ఇకాలూట్ ఎయిర్‌పోర్టుకు మళ్లించామని ఎయిరిండియా వెల్లడించింది. భద్రతా నిబంధనల ప్రకారం, విమానంతో పాటు ప్రయాణికులను సోదా చేస్తామని పేర్కొంది. సోదా పూర్తయ్యే వరకు ప్రయాణికులకు సహాయం చేయటానికి అక్కడి ఎయిర్‌పోర్టు విభాగాలన్నింటినీ అప్రమత్తం చేశామని, అనంతరం వారి ప్రయాణం కొనసాగు తుందని ఎయిరిండియా ప్రకటించింది. కాగా, మంగళవారం తెల్లవారజామున ఢిల్లీ నుంచి బయలుదేరిన విమానం, అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 7 గంటలకు షికాగో చేరుకోవలసి ఉండగా, ప్రస్తుతం ఆ విమానం ఇంకా కెనడాలోని ఎయిర్‌పోర్టులోనే ఉన్నట్లు ఆన్‌లైన్ ట్రాకింగ్ ప్రకారం సమాచారం అందింది.

# కేరళ మహిళ అప్పు తీర్చిన లులు గ్రూప్ ఛైర్మన్ అలీ



**కేరళ, అక్టోబరు 15:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న, తలదాచుకునేందుకు నీడ కూడా లేని, ఇద్దరు పిల్లలు కలిగిన కేరళ మహిళను ఒక బిలియనీర్ ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారు. ఆ మహిళకు ఉన్న అప్పును తీర్చి, అదనంగా పది లక్షల రూపాయలు ఇచ్చి, తన సహృదయాన్ని చాటుకున్నారు. ఆయన ప్రముఖ వ్యాపారవేత్త, లులు గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసఫ్ అలీ. యూసఫ్ అలీ చూపిన దాతృత్వం నెట్టింట్లో విహారం చేస్తూ, ఎన్నో ప్రశంసలను మూటగట్టుకుంటోంది. కేరళలోని నార్త్ పరవూర్ నివాసి అయిన సంధ్య, ఆమె భర్త గృహ నిర్మాణం కోసం ఓ ప్రైవేటు సంస్థలో 2019లో రూ.4 లక్షల అప్పు తీసుకున్నారు. కాగా, రెండేళ్ల తర్వాత భార్యాపిల్లలను విడచి సంధ్య భర్త వెళ్లిపోవటంతో రుణభారం మొత్తం సంధ్యపై పడింది. పెరిగిన వడ్డీలతో సహా మొత్తం రూ.8 లక్షలు అయింది. వడ్డీతో సహా మొత్తాన్ని చెల్లించమని ఆమెను హెచ్చరించామని అప్పు ఇచ్చిన సంస్థ తెలిపింది. అనంతరం చట్టపరంగా చర్యలు తీసుకోవటం ప్రారంభించింది. పొట్టకూటికై ఒక బట్టల దుకాణంలో ఆమె పని చేస్తోంది. ఆమె పనిలోకి వెళ్లగానే అప్పు ఇచ్చిన సంస్థ ఆమె ఇంటిని స్వాధీన పరచుకొన్నది. ఈ సంగతి తెలిసి సంధ్య, తన సామాన్లు తీసుకుంటానని ఎంత అభ్యర్థించినా, సంస్థ వారు ఒప్పుకోలేదు. దీంతో సంధ్య, తన ఇద్దరు పిల్లలతో కలిసి కట్టుబట్టలతో రోడ్డున పడింది. ఈ విషయంగా స్థానికులు సంస్థపై ఆగ్రహంతో రగిలిపోయారు. ఇది అంతా స్థానిక మీడియాలో ప్రసారమవటంతో, ఈ విషయం కాస్తా, యూసఫ్ అలీ దృష్టికి వెళ్లింది. యూసఫ్ అలీ తన సిబ్బందిని పంపించి, ఆమె అప్పు మొత్తం చెల్లించారు. అంతేకాకుండా ఆమెకు రూ. 10 లక్షలు ఇచ్చి ఆర్థికంగా సాయపడ్డారు. లులు గ్రూప్ మీడియా ప్రతినిధి ఆమెకు ఇంటి తాళం చెవి అందించారు. యూసఫ్ అలీ దాతృత్వం అందరి మనసులనూ కదిలించింది. తన కుటుంబాన్ని ఈ దుస్థితి నుంచి బయటపడేసినందుకు మీడియా ముఖంగా యూసఫ్ అలీకి సంధ్య కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గత కొద్దికాలంగా లులు ఛైర్మన్ ఉదంతాలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. యూసఫ్ అలీ ఎప్పటికప్పుడు తన అభిమానులను సంభ్రమాశ్చర్యా లకు గురిచేస్తూనే వున్నారు. ఈ మధ్యనే ఎంతో ఖరీదుగల వాచ్‌ని ఓ అభిమానికి కానుకగా ఇచ్చారు. అంతే కాకుండా ఈయనతో సెల్ఫీ తీసుకోవటానికి ఒక యువతి ప్రయత్నిస్తుంటే, అది చూసి అలీ ఆమె దగ్గరకు తానే వచ్చి, ఫోటోకు నవ్వుతూ, సరదాగా ఫోజులిచ్చారన్నది తెలిసిన విషయమే.

# మనోవేదనతో ప్రభుత్వ ఉన్నతాధికారి ఆత్మహత్య



**కన్నూర్, అక్టోబరు 15:** బదిలీపై వెళ్తున్న తనకు వీడ్కోలు సభ జరుగుతుండగా, తనపై అవినీతి ఆరోపణలు రావటం అవమానంగా భావించిన ఒక ప్రభుత్వ ఉన్నతాధికారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కేరళలో చోటుచేసుకుంది. కన్నూర్ జిల్లాలో అదనపు మేజిస్ట్రేట్‌గా పని చేస్తున్న కేరళకు చెందిన నవీన్‌బాబుకు ఇటీవలే ఏడీఎంగా మరో ప్రాంతానికి బదిలీ అయింది. దాంతో సహోద్యోగులు సోమవారం ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటుచేశారు. జిల్లా కలెక్టర్ కూడా ఆ సభకు హాజరయ్యారు. నవీన్‌బాబు అవినీతికి పాల్పడ్డారని జిల్లా పంచాయతీల అధ్యక్షురాలు పీపీ దివ్య సభలో ఆరోపణలు చేశారు. పెట్రోల్ బంకుకు అనుమతినిచ్చే విషయంలో ఆ ఫైల్‌ను పక్కకు పెట్టారని, రెండ్రోజుల కిందటే ఆ ఫైలును ఆమోదించారని, దానికి కారణం తనకు తెలుసని ఆమె పేర్కొన్నారు. మరిన్ని విషయాలు మరో రెండ్రోజుల్లో బహిర్గతం చేస్తానని తెలిపారు. అదే సభలో ఉన్న జిల్లా కలెక్టర్ ముందే దివ్య తనపై ఆరోపణలు కురిపించటంతో, నవీన్ బాబు అవమానంగా భావించి, మానసికంగా తీవ్ర వేదనకు లోనయ్యారు. మంగళవారం పల్లికున్నులోని తన క్వార్టర్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారని నవీన్‌బాబు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# హర్యానాలో కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాజీనామా



**హర్యానా, అక్టోబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరపరాజయం తర్వాత, కాంగ్రెస్ పార్టీ హర్యానా ఇన్‌చార్జ్ దీపక్ బబారియా తన పదవికి రాజీనామా చేశారు. ఎన్నికల్లో పార్టీ పరాజయానికి తాను నైతిక బాధ్యత వహిస్తున్నానని, ఆ కారణంగా రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి రాజీనామా లేఖను సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇంతవరకూ హైకమాండ్ రాజీనామాపై స్పందించలేదన్నారు. ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు వస్తే రాజీనామా చేస్తానని ముందే చెప్పానని, తన స్థానాన్ని భర్తీ చేసుకోవచ్చని అధిష్ఠానానికి తెలియజేసానని బబారియా వివరించారు. ఫలితాలకు నైతికబాధ్యత వహించటంతో పాటు ఇతర ఆరోగ్యపరమైన కారణాలు కూడా ఉన్నాయని, తన బాధ్యతలు స్వీకరించటానికి సిద్ధంగా ఉన్న వారిని ఈ స్థానంలో నియమించాలని కోరానని అన్నారు. గతంలో లోక్ సభ ఎన్నికలప్పుడు కూడా ఢిల్లీ ఇన్‌చార్జ్ పదవికి రాజీనామా చేస్తానని చెప్పానని, అధిష్ఠానం అప్పుడూ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు.

16-10Pg6exHMNWJQE.qxd:16-10Pg6exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1



## తిరుమల లడ్డూ వ్యవహారంలో పోలీసుల జోక్యం ఉండదు

### డిజిపి ద్వారకాతిరుమలరావు

**విజయవాడ అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేసారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి. కేంద్రం చేపట్టే స్వతంత్ర విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని ఏపీ డీజీపీ అన్నారు. కల్తీ నెయ్యి కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను సుప్రీంకోర్టు అనుమానించలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో స్వతంత్ర దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. సిట్ సభ్యులుగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, డీఐపీ గోపీనాథ్ జెట్టి పేర్లను పంపామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, గన్నవరం టీడీ పార్టీ ఆఫీస్‌పై దాడి, ముంబాయి నటి జత్వాని కేసులతో పాటు మరో కొన్ని కేసులను సీఐడీకి బదిలీ చేసినట్లు డీజీపీ తెలిపారు. వైకాంగ్రెస్ పార్టీనేత సజ్జల రామ కృష్ణారెడ్డిపై లుకౌట్ నోటీసు ఉందన్నారు. ఓ కేసులో గుంటూరుఎస్పీ దీన్నిజారీ చేశారన్నారు.

# ధమరుకనాదంతో దద్దరిల్లిన దేవరగట్టు



సింహాసన దేవాలయంలో కొలువైన మాళమల్లేశ్వర స్వాములు

### - 51జరికలకు ఇనుపగొలుసును తెంపిన గొరవయ్య గాదిలింగ

### - అశేష భక్తజనుల మధ్య గొరవయ్యల ఆటలు, ఇనుప గొలుసు తెంపు కార్యక్రమాలు

**ఆలూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్నిఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు పురోహితులు రవిశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాసన దేవాలయానికి ఇనుప గొలుసును కట్టి పూజలు నిర్వహించారు. గొరవయ్య గాదిలింగ డుర్రుగోబరాక్ అంటూ ఇనుపగొలుసును 51జరికలకు తెంపాడు. అంతకుముందు ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుండి వేలాది మంది గొరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి పిల్లనగ్రోవి ఊదుతూ, గిన్నెలో పాలు తాగుతూ, కొరడాలతో కొట్టుకుంటూ వివిధ భంగిమల్లో వారు చేసిన నృత్యాలు, విన్యాసాలతో దేవరగట్టు ప్రాంగణం ధమరుకనాధంతో దద్దరిల్లింది. అనంతరం దేవదాసినుల క్రీడోత్సవం, వసంతోత్సవం కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు తిమ్మప్ప, మల్లన్నగౌడ్, డెక్కానాయక్‌ల ఆద్వర్యంలో వైభవంగా జరిపించారు. గొలుసు తెంపే కార్యక్రమానికి వేలసంఖ్యలో భక్తులు ఉదయం నుండే తమ పిల్లాపాపలతో దేవరగట్టుకు చేరుకొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు, కంకణ విసర్జణ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్ ఆద్వర్యంలో ఎస్ఐలు బాలనరసింహులు, వెంకటనరసింహులు, చంద్రలు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తాదులకు ఆలయ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించారు. ఉత్సవాల సందర్భంగా దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అదంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వియత్నాం సదస్సుకు తిరుపతి ఎస్వీయూ ఆచార్య పేటశ్రీ



**తిరుపతి, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంకు చెందిన విశ్రాంత ఆచార్యులు ఆచార్య పేటశ్రీనివాసులురెడ్డికి వియత్నాం సదస్సుకు ఆహ్వానం అందింది. ఈనెల 21వతేదీ నుండి 23వతేదీ వరకు వియత్నాంలో "నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ ఎడ్యుకేషన్"లో జరిగే అంతర్జాతీయ సదస్సులో ఆయన పరిశోధనాపత్రాన్ని సమర్పిస్తారు. పవిత్ర పుణ్యక్షేత్ర "తిరుపతి జానపదకళలు"అనే అంశంపై పరిశోధనాపత్రాన్ని సమర్పిస్తారు. వియత్నాంలోని రాజధాని నగరంలో ఈ వర్సిటీ ఇంటర్నేషనల్ కాన్ఫిరెన్స్ ఆన్ ఎమర్జెనింగ్ ట్రెండ్స్ ఇన్నోవేషన్స్-2024పై సదస్సు నిర్వహిస్తోంది. పేటశ్రీ గతంలో ఆస్ట్రేలియా, చైనా, శ్రీలంక, థాయ్‌లాండ్, భూటాన్, ఇండోనేషియా, మలేషియా సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఎస్వీయూనివర్సిటీ తెలుగు అధ్యయనశాఖలో విశ్రాంత ఆచార్యులు పేటశ్రీనివాసులురెడ్డి.

## వాల్మీకి జయంతిలోగా ఎస్టీలుగా ఆదేశాలివ్వండి

### - రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సుకుమార్‌బాబు

**పుంగనూరు, అక్టోబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వాల్మీకుల పట్ల ప్రభుత్వ వైఖరి వాల్మీకి జయంతిలోగా ప్రకటించాలని, వాల్మీకులను ఎస్టీలుగా పరిగణిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేయాలని రాష్ట్రవాల్మీకి సంఘ గౌరవాధ్యక్షుడు కనుమకుంట సుకుమార్‌బాబు డిమాండ్‌చేశారు. ఈమేరకు ఆయన వాల్మీకి సంఘ నాయకులతో కలసి ఈవిషయమై సంఘ రాష్ట్రశాఖా నాయకులతో చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాను వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించేందుకు హామీ ఇచ్చారన్నారు, తెలుగు రాష్ట్రాలలోనే ఈపరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వాల్మీకి జయంతి నిర్వహించాలని నిర్ణయించిన నేపధ్యంలోరాష్ట్రంలో అన్ని జిల్లాలకు వర్తించే విధంగా వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించి ప్రకటన చేస్తే రెటి ్ంచిన ఉత్సాహంతో జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వానికి మద్దతుగా లక్షలాది వాల్మీకి కుటుంబాలతో రాష్ట్రంలో ఆనందోత్సాహాల రా ్యలీలు చేపట్టి పండుగా చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పులిశ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు అద్దాలనాగరాజ, రాజశేఖర్, రమణ, పాల్గొన్నారు,

# కల్తీనెయ్యి బాగోతం 'స్వతంత్రసిట్' చేతికి!

### - ఈ వారంలో విచారణకు తిరుమలకు చేరుకునే అవకాశం

**తిరుమల, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి క్షణకాలం దర్శనం తరువాత అంతే పవిత్రత ఉన్న లడ్డూప్రసాదాల తయారీలో కల్తీనెయ్యి కేసు విచారణ (సిబిఐ, రాష్ట్రపోలీసు, ఎఫ్ఎస్ఎస్ఐ విభాగం) "స్వతంత్రసిట్" అధికారుల బృందం చేతిలో కీలకంగా మారనుంది. ఇప్పటికే ఈ విషయంలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు వెలువడిన తరువాత కల్తీనెయ్యి ఘటనపై సిబిఐ చీఫ్ ప్రవీణ్‌సూద్ నేతృత్వంలో సిబిఐ విభాగం నుండి డిఐజి స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారి ఒకరు, రాష్ట్రపోలీసుశాఖ నుండి ఐజి స్థాయి అధికారి సర్వశ్రేష్టత్రిపాఠి, డిఐజి అధికారి గోపీనాధజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి కీలకహోదా అధికారి మొత్తం ఐదుమంది నియమితులయ్యారు. ఈ బృందం ఈ వారంరోజుల్లో పూర్తిస్థాయిలో తిరుమలకు చేరుకుని కల్తీనెయ్యి బాగోతంపై విచారణ సాగించనుంది. గతంలో ఇదే కేసులో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లో ఐజి, డిఐజి, ఎస్పీ, డిఎస్పీలు, సిఐలు తమతమ స్థాయిలో తిరుమల, తిరుపతిలో రెండురోజులపాటు విచారణ చేసిన విషయం విదితమే. అయితే సిట్ బృందం దర్యాప్తుపై కొందరు కీలకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో సిబిఐ చేతికి విచారణ వెళ్ళింది. ఇందులో స్వతంత్రసిట్‌గా నామకరణం చేసి బృందాన్ని ఏర్పాటుచేసింది. అయితే తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో దర్యాప్తు సవ్యంగా సాగదని, అధికారులు కూడా భక్తుల సేవలో తరించడంతో ఈ స్వతంత్రసిట్ అధికారులు తిరుమలకు రాలేకపోయారు. ఇప్పుడు నాలుగురోజుల క్రిందట దేవదేవుని బ్రహ్మోత్సవాలు ముగియడంతో కల్తీనెయ్యి ఘటన మళ్ళీ విచారణ సాగించేందుకు అధికారులు



సిద్దమవుతున్నారు. దేవుని లడ్డూప్రసాదాల తయారీలో పాటించే నియమాలు, అందులో వినియోగించే ముడిసరుకులు, నెయ్యి ఇతరత్రా వంటి పదార్థాలు ఎలా కొనుగోలు చేశారు? 2019-2024 జూన్‌నెల మధ్య కాలంలో ఎక్కడ నుండి ఎవరిద్వారా టెండర్లు పిలిచారు, ఎంతకాలం ఎవరెవరు నెయ్యి సరఫరా చేశారనే కోణాల్లో విచారణ చేయనున్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని పూర్వటిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించనున్నారు. ఏ సంస్థ కాంట్రాక్టర్ సరఫరా చేసిన నెయ్యి కల్తీజరిగింది, ఎంతకాలంగా కల్తీనెయ్యికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలించనున్నారు. ఈ వ్యవహారాల్లో కీలకంగా టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను విచారణ చేయనున్నారు. ఇంకా ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 జూన్‌నెల వరకు తిరుమలతిరుపతిదేవస్థానానికి నెయ్యిసరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొన్న సంస్థలు, సరఫరా చేసిన సంస్థలు ఉన్నవారి సమాచారంతో సిట్ విచారణకు కార్యాచరణ రూపొందించుకోనుంది. లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీయ్యి వినియోగించారు? అసలు నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారా?, తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీ నుండి సరఫరా కావాల్సిన నెయ్యి ట్యాంకర్ నెల్లూరులోని వైష్ణవి డైరీనుండి ఎందుకు సరఫరా చేశారనే కోణంలో కూడా స్వతంత్రసిట్ విచారణ సాగించే అవకాశాలు లేకపోలేదు. ఇదే సమయంలో టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ళు జిఎం మురళీకృష్ణ తిరుపతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు, కేసు వివరాలనుస్వతంత్ర సిట్ అధికారులు పునఃపరిశీలించనున్నారు. ఇదే వివరాలతో కూడిన సమగ్ర విచారణలో గత ఐదేళ్ళలో లడ్డూతయారీలో నెయ్యి, ముడిసరుకులు శనగపండి, యాలకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష ఎక్కడ నుండి దిగుమతి చేసుకున్నారనే విషయంపై దృష్టి సారించే అవకాశాలు ఉన్నాయి.

## ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం రావాలి

### - నెలాఖరులోగా మంగళగిరిలో స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలి

### - రాష్ట్ర ఐటి, విద్య శాఖల మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో విద్యపూర్తిచేసిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం లభించే విధంగా పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలోస్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్



మాట్లాడుతూ తమ హాయాంలో ఐటిఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం రావాలన్నదే తమ లక్ష్యమన్నారు. వచ్చే ఐదేళ్ళలో20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న సీఎం ఆలోచన విధానానికి అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం పనిచేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా29మోడల్ కేరీర్ సెంటర్లు మంజూరు కాగా, 12ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 63,966గృహాల్లోని 1,12,680మందికి నైపుణ్యగణన పూర్తయిందని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా రాబోయే పరిశ్రమల అవసరాలకు అనుగుణగా స్కిల్ సెన్సస్ డేటా సిద్ధం చేయాలని చెప్పారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కారొ ్పరేషన్ అధికారులతో రాష్ట్రంలోని ప్రధాన కంపెనీల హెచ్‌ఆర్‌లతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. స్కిల్‌డెవలప్‌మెంట్ విభాగం అబివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్‌ను కేంద్రప్రభుత్వం జాబ్ పోర్టల్‌తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ సూచించారు. సమావేశంలో స్కిల్‌డెవలప్‌మెంట్ కారొ ్పరేషన్ ఎండి గుమ్మల దినేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.దినేష్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఇమ్మని మోహన్ తదితరులు పాల్గొన్నారు.



గచ్చిబౌలి ప్రధాన రహదారికి సమీపంలోని అఘాయిత్యం జరిగిన ప్రదేశం

# అర్థరాత్రి యువతిపై ఆటోడ్రైవర్ అత్యాచారం

### హైదరాబాద్‌లో మరో దారుణం..

### గచ్చిబౌలి ప్రధాన రహదారిపై ఆటోలో అఘాయిత్యానికి ఒడిగట్టిన నిందితుడు పోలీసులకు

### ఫిర్యాదు చేసిన యువతి

### గోప్యంగా ఉంచి విచారిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 15, ప్రభాతవార్త:** నగరంలో మరో దారుణం చోటుచేసుకుంది. చెన్నై నుంచి నగరానికి వచ్చిన యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. గచ్చిబౌలి ఐటి కారిడార్‌లోని ప్రధాన రహదారి మీద ఆటోలో ప్రయాణిస్తున్న యువతిపై ఆటోలోనే ఆత్యాచారానికి పాల్పడిన నిందితుడు యువతిపై దాడిచేసి దారుణంగా గాయపరిచాడు. దాంతో యువతి అరుపులతో ఆ దారి గుండా వెళ్లే వాహనదారులు రావడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని యువతిని వైద పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. చెన్నై నగరానికి చెందిన బాధిత యువతి(32) నగరానికి వచ్చి నానక్‌రాంగూడలో నివాసం ఉంటూ అమీర్‌పేటలోని ఓ కార్యాలయంలో అర్కిటెక్ట్‌గా పనిచేస్తున్నది. కాగా సొంత ఊరు చెన్నై వెళ్లిన యువతి సోమవారం మధ్యాహ్నం చెన్నై నుంచి బయలుదేరింది. అర్థరాత్రి 1.30 గంటలకు లింగంపల్లిలో బస్సు దిగిన ఆ యువతి నానక్‌రాం గూడకు వెళ్లేందుకు ఆటో కోసం ప్రయత్నించింది. అక్కడే ఉన్న ఓ ఆటోడ్రైవర్ త్రిపుల్‌ఐటి జంక్షన్ వరకు తీసుకువెళ్లేందుకు అంగీకరించాడు. నానక్‌రాంగూడ వరకు ఆటోలు రావని, త్రిపుల్‌ఐటి నుంచి నానక్‌రాంగూడకు ఆటోలు ఉంటాయని, తాను త్రిపుల్‌ఐటి జంక్షన్ వద్ద దించుతానని చెప్పడంతో యువతి ఆటో ఎక్కింది. మార్గమధ్యలో మజీద్‌బండ చౌరస్తా దాటిన తరువాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు రహదారిలో ప్రయాణిస్తుండగా, అర్థరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆటోడ్రైవర్ ఒక్కసారిగా ఆటోను రహదారి పక్కకు మళ్లించాడు. రహదారికి ఆనుకొని ఉన్న జీహెచ్ ఎంసీ అద్దె ఫుడ్‌స్టాల్ వెనుక ఆటోను నిలిపిన డ్రైవర్ యువతిపై దాడి చేశాడు. బాధితురాలు కేకలు వేయకుండా నోట్లో బట్టలు కుక్కి ఆటోలో వెనుక సీటుమీద యువతిపై అత్యా చారం చేశాడు. ఆమెను ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపర్చడంతో కేకలు వేసింది. ఆ కేకలు విన్న జొమాటో డెలివరీ బాయ్, మరో ద్విచక్రవాహదారుడు అక్కడి వచ్చారు. వీరి రాకను గమనించిన ఆటోడ్రైవర్ యువతి పర్సులో ఉన్న 2400 రూపాయలను లాక్కొని యువతిని కిందకు నెట్టివేసి అక్కడి నుంచి పారిపోయాడు. యువతి పరిస్థితిని గమనించిన వాహనదారులు డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని బాధిత యువతిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి ఫిర్యాదు తీసుకున్నారు. అనంతరం యువతిని వైద్యపరీక్షల నిమిత్తం కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**ఆటోడ్రైవర్ కోసం గాలింపు..**

కాగా యువతి పిర్యాదుతో రంగంలోకి దిగిన సైబరాబాద్ ఎస్ఓటీ, స్పెషల్ టీమ్, గచ్చిబౌలి పోలీసులు నాలుగు బ ృందాలుగా ఏర్పడి ఆటోడ్రైవర్ కోసం గాలింపు చేపట్టారు. ఆటోకు ముందు, వెనుక నెంబర్ ప్లేట్ లేకపోవడంతో ఆటోను పసిగట్టడం పోలీసులకు సవాళుగా మారింది. సిసి కెమెరాలను పరిశీ లించిన పోలీసులకు లింగంపల్లిలో యువతి ఆటో ఎక్కిన ద ృశ్యాలు లభించాయని సమాచారం. సదరు వివరాల ఆధారంగా ఆటో డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. కాగా యువతిని వైద్య పరీక్షల కోసం కొండాపూర్ ఆసుపత్రికి తరలించగా యువతి తల, మెడ భాగంలో గాయాలు కావడంతో షాక్‌కు గురైన యువతి వివరాలు సరిగా వెల్లడించలేకపోతుందని తెలుస్తుంది. దీంతో గాంధీ ఆసుపత్రికి తరలించి యువతికి కౌన్సిలింగ్ ఇచ్చిన తరువాత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం. ఈ కేసు వివరాలను గోప్యంగా ఉంచిన పోలీసులు వివరాలు వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు.

## గందరగోళం మధ్య ముగిసిన డిఎస్సీ-2024 కౌన్సెలింగ్

### కలెక్టర్ల చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్లు

### నేడు స్కూళ్లలో చేరనున్న కొత్త ఉపాధ్యాయులు

### కొన్ని జిల్లాల్లో నేడు కొనసాగనున్న కౌన్సెలింగ్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో కొత్తగా డీఎస్సీ-2024లో ఎంపికైన ఉపాధ్యా యులకు గందరగోళం మధ్య మంగళవారం జిల్లాల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. కొన్ని పెద్ద జిల్లాల్లో కౌన్సెలింగ్ నేడు(బుధవారం) కూడా కొనసాగనుండగా.. చిన్న జిల్లాల్లో కౌన్సెలింగ్ పూర్తయింది. కౌన్సెలింగ్ పూర్తయిన జిల్లాల్లో కలెక్టర్ల చేతుల మీదుగా అపాయింట్ మెంట్ ఆర్డర్లను కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు తీసుకున్నారు. డీఎస్సీ-2024కి ఎంపికైన అభ్యర్థులకి మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించి స్కూల్స్ కేటాయింపు చేస్తారని పాఠశాల విద్య శాఖ అధికారులు సోమవారం ప్రకటించారు. అయితే కొన్ని జిల్లాల్లో.. ఉపాధ్యాయుల వెకెన్సీ లిస్టు ప్రకటించడం ఆలస్యం అయింది. దీంతో ఆయా జిల్లాల్లో కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తున్నట్టు అధికారులు ముందుగా ప్రకటించారు. అయితే మధ్యాహ్నం వరకు జిల్లాలోని వెకెన్సీ లిస్టు అందడంతో అక్కడ కూడా కౌన్సెలింగ్ ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం మొదట స్కూల్ అసిస్టెంట్ కౌన్సెలింగ్ నిర్వహించగా.. ఆ తరువాత సెకండరీగ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ)తోపాటు పండిట్, పీఈటీల కౌన్సెలింగ్‌ను నిర్వహించారు. అయితే ఎక్కువ పోస్టులు ఉన్న పెద్ద జిల్లాల్లో మంగళవారం కౌన్సెలింగ్ పూర్తికాకపోవడంతో.. బుధవారం కూడా కౌన్సెలింగ్‌ను కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం కౌన్సెలింగ్ పూర్తయి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు పొందిన వారు బుధవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం(ఎంఈవో)లో రిపోర్టింగ్ చేసిన అనంతరం వారికి కేటాయించిన స్కూల్‌లో చేరాల్సి ఉంటుంది. గత జూన్‌లో బదలీలు జరిగిన ఉపాధ్యాయులు పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో రిలీవ్ కాకుండా ఉండిపోయిన ఉపాధ్యాయులందరూ కూడా మంగళవారం సాయంత్రం వరకు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో రిలీవ్ అయినట్టు తెలుస్తోంది. డీఎస్సీ-2024లో 11,062 పోస్టులకి పరీక్షలు జరగగా.. వాటిలో 10,006 మందిని ఎంపిక చేశారు. వారందరూ బుధ, గురువారాల్లో పాఠశాలల్లో చేరనున్నారు. బదలీ జరిగి పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్న వారు సుమారు 7వేల మంది వరకు ఉండగా.. వారందరూ బుధవారం సాయంత్రం వరకు రిలీవ్ కానున్నారు. డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకి కొన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టరేట్‌లలో కౌన్సెలింగ్ నిర్వహించగా.. మరికొన్ని జిల్లాల్లో జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) ఆఫీసుల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించారు.

# మూసీని మూసి, సుందరీకరణకు లక్షల కోట్లా?

### దామగుండంలో రాడార్ వస్తే యమగండమే

### హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డికి అది ఓ మరణ శాసనం

### ప్రాజెక్టును వ్యతిరేకించిన బిఆర్ఎస్ నేతలు

**మొయినాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నిత్యం స్వచ్ఛమైన గాలి, నీరు ఇచ్చి, లక్షలమంది జీవితా లకు, ఎన్నో లక్షల జీవరాసులను, ప్రకృతిని పెంచి పోషించే అడవి ఇక ఉండదంటే.. వచ్చే నేవీ రాడార్ చుట్టూ 97 కిలోమీటర్ల వరకు నివసించే ప్రజల పరిస్థితి ఏమిటని, ప్రకృతి పరిస్థితి ఏమిటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అన్నంతరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అన్నంతరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం



నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, ప్రస్తుత వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి పూడూర్ మండలంలోని దామ గుండం వేలఎకరాల దేవుని భూమి, అడవి భూమిని ఎలాంటి నిపుణులతో చర్చలు జరప కుండా నేవీరాడార్ ఏర్పాటుచేశారని, మంగళ వారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించడం సరైనది కాదని, కేంద్ర ప్రభుత్వం దామగుండంలో ఏర్పాటుచేస్తున్న రాడార్‌పై పునరాలోచన చేయాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు అనుమతించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇలాంటి ప్రకృతి విరుచుకపడే వినాశనమైన ప్రాజెక్టులకు అనుమతులిచ్చిందన్నారు, పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన ప్రభుత్వమే ప్రకృతికి మరణ శాపాలుగా మారుతున్నాయన్నారు. అభివృద్ధి పేరుతో అడవులను ముఖ్యంగా మూసీ, కాగ్ననదుల పురుడుపోసుకోనే స్థలంలో ఎలా ఏర్పాటు చేస్తారన్నారు, మూసీ జన్మస్థలాన్ని మూసివేసి, మూసీ సుం దరీకరణకు ముఖ్య మంత్రి లక్షా యాభై వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు? నేవిరాడార్‌ను స్థానిక ప్రజ లు పరిసర ప్రాంతాల ప్ర జలు తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే, వారిని ఎక్కడి కక్కడ అరెస్టులు, నిర్బం ధాలు చేసి, ఈ నేవీ రాడార్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో ప్రజ లకు అర్థమవు తుంద న్నారు. నేవి కారి డార్‌కు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రపోజల్ వచ్చి నప్పుడు తీవ్రంగా వెతిరేకించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని అన్నారు. దామగుండం అడవిలో 12 లక్షల చెట్లను నరికివేస్తే అక్కడ చుట్టు అడవిపై ఆధారపడి బతికే 60 గ్రామాల ప్రజల పరిస్థితి ఏమిటన్నారు. రాడార్ స్టేషన్ గనుక ఏర్పాటుచేస్తే హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, జిల్లాలో ఉన్న భూమి, నీరు, మాత్రమే కాక ప్రజల, జీవరాసుల పరిస్థితి ఏమవుతుందో ప్రభుత్వానికి తెలియదా అంటూ ప్రశ్నించారు? స్థానిక ప్రజలతో చర్చలు జరపకుండా, మీ గ్రామలకు రోడ్లు వేస్తాం, ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. దేశరక్షణ సంస్థల్లో సామన్యులకు ఉద్యోగాలు ఎలా వస్తాయో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. పాడి పశువులు, చుట్టూ 97 కిలోమీటర్లు మేరకు నివసించే ప్రతి జీవరాశిపై మరణాశాసనం రాయడమే ఈ నేవి రాడార్ అని అన్నారు. ప్రభు త్వం తిరిగి పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు, చెరువులను, కుంటలను, నాలాలను కబ్జాచేస్తే ఉరుకోమని, హైడ్రాపేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్లాట్లుగా కొనుగోలు చేసి నివాసాలు ఏర్పాటు చేసుకుంటే వారికి పునారవసం కల్పించ కుండా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ముఖ్యమంత్రి కూల్చివేతలు చేపట్టి, ప్రకృతి జోలికోస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం అంటూ పూడూర్ దామగుండంలో 12.9 లక్షల చెట్లను ఎలా నరికివేస్తున్నారన్నారు.

## మంత్రి కొండా సురేఖకు నవ చండీయాగ రక్ష బహూకరణ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగులాంబ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలను పురస్కరిం చుకుని ఉదయాస్తమాను సేవలో భాగంగా నిర్వహించిన నవ చండీయాగ రక్షను ఆలయ అర్చకులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు బహూకరించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మంత్రి సురేఖకు అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనం చేశారు. జోగులాంబ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం వల్ల ఈవో పురేంధర్ కుమార్, సిబ్బందిని మంత్రి సురేఖ అభినందించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం : మంత్రి అనగాని సత్యప్రసాద్



బాపట్ల,అక్టోబర్15,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం,గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఏపి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా రేపల్లే మండలం వేజుల్లలంక,భేతపూడి గ్రామాలలో సిసిరోడ్లు,బోర్లు వంటి తదితర అభివృద్ధి పనులకు మంత్రి సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి మంగళవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో మారుమూల ప్రాంతాలు సైతం అభివృద్ధిలోకి రానున్నాయని అన్నారు.పల్లెలకు కావాల్సిన మౌలిక సదుపా యాలను ప్రభుత్వం కల్పిసుతనందన్నారు.కుంటుపడిన వ్యవస్థలన్ని అభివృద్ధిలోకి వస్తాయన్నారు.గ్రామాలలో సమస్యలన్ని పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.గ్రామాల అభివృద్ధికి రూ.4,500కోట్లు నిధులు వెచ్చించి 30వేల పనులు ప్రభుత్వం చేపడుతుందన్నారు.సంక్రాంతి నాటికి పనులన్ని పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రణాళికలు రచించినట్లు వివరించారు. సర్పంచ్‌లకు ఆత్మ గౌరవం కల్పించాలని 15వ ఆర్థిక సంఘన నుంచి రూ.1,900కోట్ల నిధులను నరగామాలకు కేటాయించినట్లు తెలిపారు.రేపల్లె నియోజకవర్గంలో 73పనులు మొదటి విడతగా ప్రారంభిస్తున్నట్లు అన్నారు.ప్రజలంతా కలిసికట్టుగా పనిచేస్తే గ్రామ స్వరాజ్యం,పరిపాలన సులువవుతోందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కార్యరూపం దాలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నా న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంనరతి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఇంటింటా పండుగ జరగాలని గ్రామాల అభ్యున్నతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో ప్రజా ప్రతినిధులు,నాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. నిజాంపట్నం కల్వర్టు దెబ్బతనడంతో మైనింగ్ నిధులతో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు.జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ గ్రామ పరిపాలనపై ప్రభుత్వ దృష్టి సారించిందని అన్నారు.15వ ఆర్థిక సంఘం నిధులు,ఉపాధి హామీ పథకం నిధుల అనుసందానంతో చేపడుతున్న పనులతో గ్రామాలు అభివృద్ధి జరగనున్నాయని వివరించారు.జిల్లా వ్యాప్తంగా రూ.89కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు.అభివృద్ధి పనులకు అధికారిక,సాంకేతిక అను మతులు మంజూరు చేశామన్నారు.ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్లకు పైగానే నిధులు కేటాయించామన్నారు.సిసి రోడ్లులు, డ్రైనేజీలు, బోర్లు,స్మశాన వాటికలను అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు .అలాగే పశు పోషకులకు చేయూతనివ్వడానికి 775 గోకులాల షెడ్లు నిర్మిస్తున్నామని అన్నారు.20వ తేది వరకు గ్రామాలలో పండుగ వాతావరణం కల్పించడానికి పంచాయితీ వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమాలన్నింటిలో ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని అధికారుల పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి,పిఆర్ ఎస్ ఈ హరే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట ప్రాంతంలో పలుచోట్ల గ్రామాల అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ మంగళవారం ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ భూమి పూజచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలంలోని కౌతావారి అగ్రహారం గ్రామంలో రూ.15 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో



నిర్మించతలబెట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాగే చిల్లకల్లు–తిరుమలగిరి గ్రామాల అభివృద్ధికి రూ.70 లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లు, డ్రైన్లు, తిరుమలగిరిలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు, డ్రైన్ పనులకు కూడా భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, చిల్లకల్లు, తిరుమలగిరి నాయకులు పాల్గొన్నారు.

**డాక్టర్ అబ్దుల్‌కలాంకు ఘన నివాళి:** దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా మున్సిపల్ పాత కార్యాలయం కూడలి సమీపంలోగల అబ్దుల్‌కలాం విగ్రహానికి ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టిడిపి నాయకులు మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు, గొట్టె నాగరాజు, సామినేని మన్‌హార్, పి బాబూరావు, పూసల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, సిఎంఎస్‌ఆర్ బాబ్జి, షేక్ అక్బర్, కాశినేని బుజ్జిబాబు, గింజుపల్లి కృష్ణ, నండ్రు ప్రసాద్, పల్లెబోటి దాసు, బోదాటి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పల్లెపండుగ

**మైలవరం, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాలనలో ప్రగతిబాటలో పల్లెలు గ్రామాల్లో ఘనంగా పల్లె పండుగ మైలవరం మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం



మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొని ఘనంగా జరుగుతోందన్నారు. తొలుత మైలవరం మేజర్ పంచాయతీ ఒక కోటి 60లక్షల వ్యయంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో దేవుని చెరువులోని సిసి రహదారికి, పొందుగల గ్రామానికి వెళ్లే రహదారిలో సిసి రోడ్డు నిర్మాణానికి 4 సచివాలయంలో పలు రహదారులకు నిర్మాణ భూమి పూజలు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ జనసేన నాయకులు అక్కల రామ్మోహన్‌రావు (గాంధీ) గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవితో జరిగింది. మైలవరం నియోజకవర్గానికి 22 కోట్ల 5లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. మండలంలోని పొందుగల గ్రామంలో 865 మీటర్ల పొడవున 4 సిసి రోడ్లు నిర్మాణానికి 39లక్షల వ్యయంతో భూమి పూజలు నిర్వహించారు. మండలంలోని మరుసుమిల్లి గ్రామంలో 722 మీటర్ల పొడవునా 4 రహదారులు 32 లక్షల 50వేల నిర్మాణ వ్యయంతో భూమిపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు, స్థానికప్రజా ప్రతినిధులు, ఎన్‌డిఏ పక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ నిర్మాణాలన్ని రెండు వారాల్లో పూర్తిచేయాలని కోరారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**వీరులపాడు అక్టోబరు 15 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం వీరులపాడు మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, మండల అధికారుల



ప్రజాప్రతినిదులు, కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ నిధుల కింద పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు నిదులను కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కో మండలానికి ఐదుకోట్ల మేర నిధులు మంజూరైనట్లు ఆమె అన్నారు. జుజ్జూరు గ్రామంలో సుమారు 70 లక్ష లల్లూరులో రూ.40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రామావత్ కోటీ, మండల అభివృద్ధి అధికారి అరుంధతి దేవి తాసిల్దార్ షేక్ హుస్సేన్ ఏపీఓ జనార్దన్ తెలుగుదేశం నాయకులు పార్టీ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు, కొండ్రగుంట్ల శ్రీనివాసరావు గురజాల అజయ్ కుమార్ దాములూరు మధుసూదన్ రావు కాపా రాంబాబు, కోడెల కుటుంబరావు, ఎర్రగుంట కృష్ణారావు, పత్తిపాటి రాము, నిమ్మల రాజేందర్, భారత రెడ్డి తిరుమల శెట్టి సత్యనారాయణ గురజాల హరికృష్ణ అధికారులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు బజార్లో రాయితీలపై వినియోగదారుల హర్షం

నందిగామ అక్టోబరు 15 ప్రభాతవార్త: ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నందిగామ రైతు బజార్లో అందించే నాణ్యమైన కూరగాయలకు రిటైల్ మార్కెట్లో కంటే కిలో 20 రూపాయల నుండి 25 రూపాయల తక్కువలో సరసమైన ధరలకే విక్రయిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నందిగామ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రవిబాబు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఆదేశాల మేరకు అక్టోబరు రెండో తేదీ నుండి రైతు బజార్లో సబ్సిడీపై ఉల్లిపాయలు టమాటా, పామాయిల్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు బజార్లో మంగళవారం రేట్ల ప్రకారం కిలో టమాట 45 రూపాయల, ఉల్లిపాయ 33 రూపాయలు, పామాయిల్ రూ.110, సన్ఫ్లవర్ ఆయిల్ 124 రూపాయలకు సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. వర్షాలు ఆగస్టు మూడో వారంలో వచ్చిన అధిక వర్షాలకు అన్ని ప్రాంతాల్లో కూరగాయ తోటలు



దెబ్బతిన్నాయి. తుఫాన్ ప్రభావంతో స్థానికంగా పండించే కూరగాయల దిగుబడు పడిపోవటం నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో రైతులు పండించే బెండకాయ దోసకాయ గోరుచిక్కుళ్ళు వంకాయ సొరకాయ బీరకాయ టమాట, గోరుచిక్కుళ్లు మొలగా పలు తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆకుకూరలకు పేరుగాంచిన తోటలో పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆకుకూరలకు పేరుగాంటిన తోటలో పూర్తిగా నీటి మునిగి కూరగాయల రైతాంగానికి నష్టం వాటిల్లింది. మరలా వారు సాగు చేసిన పంట చేతికి వచ్చేసరికి మరో 40 రోజులు పైగా అవకాశం ఉంది. గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు బెంబేలు పడుతున్నారు. కూరగాయ తోటలకు వర్షాల వల్ల ఇబ్బంది కలగకపోతే ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. ప్రజలకు అవసరమైన వస్తువులు రాయితీపై ప్రభుత్వం అందజేయటం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా బయట రిటైల్ మార్కెట్ కంటే రైతు బజార్లో కూరగాయలకు 10,20 రూపాయల తక్కువ ధరకు లభించడం కొంతవరకు వినియోగదారులకు ఊపిరి పీల్చుకున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పలువురు అంటున్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఎస్టేట్ ఆఫీసర్ తెలిపారు.

## కొండ చిలువ కలకలం

**కొల్లిపర, అక్టోబరు 15,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాములు, తేళ్ళు, కొండచిలువలు వంటివి జన సంచారంలోకి వస్తున్నాయి. మంగళవారం ఓ కొండ చిలువ కొల్లిపరలోని కోళ్ళ ఫారంలోకి ప్రవేశించి కోళ్ళను తింటున్న విషయాన్ని సంబంధిత యజమానులు గుర్తించారు. అయితే ఈ కొండ చిలువ గత మూడు, నాలుగు రోజుల నుంచి రాత్రి వేళ తిరుగుతూ కోళ్ళను తినేందుకు అలవాటు పడినట్లు వారు తెలిపారు. కోళ్ళు మాయం అవటాన్ని గుర్తించి యజమాని బ్రహ్మారెడ్డి కోళ్ళఫారం చుట్టూ నిఘా పెట్టించాడు. ఈ నేపథ్యంలో కొండచిలువ కోళ్ళఫారంలోకి రావడం కోడిని నోటికి కరచుకొని తినడాన్ని ప్రత్యక్షంగా చూశారు. దీంతో అక్కడి సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. ఎలాగైతేనేమి కొండచిలువను కర్రలతో మోది అంతమొందించారు. ఈ కొండ చిలువబారు సుమారు 10అడుగులు ఉన్నట్లు గుర్తించారు.



## జిల్లా తెదేపా కార్యాలయంలో కలాంకు నివాళి తెలిపిన డాక్టర్ కడియాల

**రొంపిచర్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో



మంగళవారం అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా దేశానికి అద్భుతమైన సేవలను కలాం అందించారన్నారు. మిసైల్ మ్యాన్‌ఆఫ్ ఇండియాగా ఆయన విజ్ఞాన శాస్త్ర రంగాలలో ఎంతో ఎత్తులో నిలిచారన్నారు. కృషి, పట్టుదలతో అతి సాధారణ పేద కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన కలాం అందరికీ ఆదర్శమన్నారు. కలలు కని వాటిని సాకారం చేసుకునేందుకు కలాం జీవితం నిదర్శనమని డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, రాపర్ల జగ్గారావు, రఫీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి సమీక్ష

**నరసరావుపేట టౌన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :** కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్థానిక పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పట్టణంలోని వార్డు ఇన్‌ఛార్జిలు, నాయకులు ప్రత్యేకంగా ఎమ్మెల్సీ ఓట్లపై దృష్టి సారించాలన్నారు. త్వరితగతిన ఓటర్ల నమోదును పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని గ్రాడ్యుయేట్స్ ఓట్లను చేర్పించాలన్నారు. కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.

## వైస్ చాన్సలర్లుగా బిసి ప్రొఫెసర్లను నియమించాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 17విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్ల నియామకాల్లో వెనుకబడిన తరగతులకు చెందిన ప్రొఫెసర్లును,బిసీల జనాభా దామాషా మేరకు 8మందికి తగ్గకుండా వైస్ చాన్సలర్లుగా నియమించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు కోరారు.యూనివర్సిటీల్లో నియమించే రెక్టార్,రిజిస్ట్రార్ ,ఇతర నామినేటెడ్ పోస్టులు,విశ్వవిద్యాలయాల పాలకమండలి సభ్యులుగా బిసి వర్గాలకు చెందిన వారిని 35శాతానికి తగ్గకుండా నియమించాలని కోరారు.ప్రభుత్వ కార్యాలయాలు,విశ్వవిద్యాలయాల్లో ఎసీ స్,ఎస్టీల వలె బిసి ల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి,వెంటనే భర్తీ చేయాలని కేశన కోరారు.అన్ని విధాల బీసీలకు తగు ప్రాతినిధ్యం కల్పిస్తారని శంకరరావు ఆశాభావం వ్యక్తంచేశారు.

## ఏపిజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి

**గుంటూరు విద్య,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** బిజేపి కార్యాలయంలో గుంటూరు జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ రా ష్ట్రపతి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారిని స్మరించుకొని



ఆయన జయంతోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖుద్దూస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల షేక్ గౌస్ ఫీరా జోనల్ ఇన్‌చార్జ్ షేక్ రఫీ మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హేమంత్ జైన్,షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కిచ్చిన ప్రతీహామీని నెరవేరుస్తున్న డాక్టర్ పెమ్మసాని

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రజల కిచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ఎంపి,కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నిరంతరం శ్రమిస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు.డాక్టర్ పెమ్మసాని విజ్ఞప్తి మేరకు గుంటూరు శంకర్ విలాస్ రైల్వే వంతెన విస్తరణ అనుమతులిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రూ.98కోట్ల నిధులు విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. వంతెన నిమిత్తం కేంద్ర మంత్రులతో,రైల్వే అధికారులతో పలు దఫాలుగా చర్చలు జరిపి అనుమతులు తెచ్చిన పెమ్మసాని చిత్రపటానికి శ్రీనివాసరావుతోటలో కూటమి నేతలు పాలాభిషేకం



చేశారు.ఆళ్ళ హరి మాట్లాడుతూ గుంటూరు నడిబోడ్డులోఉన్న బ్రిడ్జిపై నిరంతరం కొన్ని వేల ద్విచక్రవాహనాలు,ఆటోలు,బసు స్లు తిరుగుతాయని దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుదన్నారు.గుంటూరు ప్రజలకు కలగా మిగిలిపోయిన శంకర్‌విలాస్ వంతెనను నాలుగు లైన్లుగా నిర్మించేందుకు అనుమతులు తీసుకురావడమే కాకుండా నిధులు కూడా విడుదల చేపించాం న్నారు.ఇవేకాకండా జిజిహెచ్ సమగ్రాభివృద్ధికై తీవ్రస్థాయిలో కృషిచేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా గుంటూరు ప్రజల తరపున పెమ్మసాని కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు ధరణి,బండారు రవీంద్ర,మహబూబ్ భాష,మాదాసు శేఖర్, రాజశేఖర్,చింతకాయల సాయి,కోలా మల్లి,సుబ్బారావు,బాలకృష్ణ,ఇల్లా చిరంజీవి,ములక్కాయ్ శేషు,మస్తాన్ వలీ,కాసులుస్వామి,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు

మంగళగిరి,అక్టోబర్ 15,ప్రభాతవార్త : మండల పరిధిలోని పెదవడ్లపూడి నాగార్జున స్కూల్లో మంగళవారం మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్,దుగ్గిరాల జాగృతి భారత్ ట్రస్ట్ అధ్యక్షుడు పసుపులేటి గణేష్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ కలామ్ జీవితం నుంచి తెలుసుకొని ఒకసామాన్య పౌరుడిగా



మెలగాలన్నారు.పేదరికంలో పుట్టిన వ్యక్తి కూడా ఒక గ్రేట్ సైంటిస్ట్ గా ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో రాష్ట్రపతిగా పనిచేశారని గుర్తుచేశారు.ఆయన ఓ మిస్సైల్ మ్యాన్‌గా చరిత్రకు ఎక్కారన్నారు. అంతరిక్షంలో భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చిన ఇస్రో నిర్మాతగా అభివర్ణించారు.పసుపులేటి గణేష్ మాట్లాడుతూ కలాం శిష్యులతో ఆయనకున్న అనుబంధాన్ని ఆయన నిరాడంబరత 140కోట్ల భారత దేశం ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యేలా చేసిందన్నారు. ఆయన విద్యార్థులకు విద్యాబోధన ఓ ఫ్యాషన్ ,ఆయన ఆఖరి నిమిషం వరకు డయాస్ మీద విద్యార్థు ల బాగోగులు వారి సైన్స్ అండ్ టెక్నాలజీ నాలెడ్జి గురించి అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో నాగార్జున హైస్కూల్ డైరెక్టర్ రాఘవయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గారపాడు గ్రామంలో పల్లె పండుగ

**పెదకూరపాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని గారపాడు గ్రామంలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే




భాష్యం ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్డు, డ్రైనేజీలకు శంఖుస్థాపన చేశారు. అదే విధంగా రూ.2 లక్షలతో నిర్మించనున్న గోకులం షెడ్డులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ ఆగస్టులో జరిగిన గ్రామ సభల్లో ఆమోదం పొందిన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జరుగుతున్న అభివృద్ధికి ప్రజలందరి సహకారం అవసరమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపిజె అబ్దుల్ కలాం జయంతి

**రాజుపాలెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండలంలో ఘనంగా భారత మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, అఖిల



భారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, సర్పంచ్‌లు పసుపులేటి వెంకటస్వామి, పి.అశోక్, కె.పేతురు, గొట్టిముక్కల శివారెడ్డి, కేదారి రమేష్, పగడాల శ్రీనివాసరావు, నరసింహారావు, హనుమయ్య పాల్గొన్నారు. అబ్దుల్ కలాం జీవిత విశేషాలను వారు తెలియజేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** భారత మాత అన్నప్రసాద వితరణ పథకం లో భాగంగా భోజన ప్యాకెట్లను 50 మంది యాచకులకు మంగళవారం అందజేశారు. బుడగల సుబ్బారావు సోదరుడు బుడగల రమేష్‌బాబు జన్మదినం సందర్భంగా అన్నప్రసాద వితరణకు ఆర్థిక సహాయం చేశారు. రమేష్‌బాబు – ఈశ్వరి దంపతులు పూణేలో స్థిరపడ్డారని సీనియర్



న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో సేవలందించిన కుంచనపల్లి శ్రీనివాసరావుకు భోజన ప్యాకెట్లు అందుకున్నవారు కృతజ్ఞతలు తెలిపారు.

## నవంబర్ 6 లోగా ఓట్లు నమోదు చేయించుకోవాలి

**సత్తెనపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్స్ తమ ఓట్లను నవంబర్ 6 లోగా నమోదు చేసుకోవాలని గుంటూరు – కృష్ణా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కోరారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



2025 మార్చిలో కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఓటు నమోదుకు సంబంధించి ఏ విధంగా ముందుకు వెళ్ళాలో సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆట

# హాకీ లీగ్‌కు ముగిసిన వేలం

### అత్యధికంగా వెగ్‌సెజ్‌కు రూ.40 లక్షలు

**ఢిల్లీ:** ఏడేళ్ల విరామం తర్వాత మళ్లీ మొదలవుతున్న హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్)కు సంబంధించి పురుషుల విభాగం వేలం కార్యక్రమం ముగిసింది. హైదరాబాద్ తూఫాన్స్ జట్టు, కళింగ లాన్సర్స్ జట్టు, సూర్మా హాకీ క్లబ్ తదితర ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొన్నాయి. వేలం రెండో రోజు బెల్జియం స్టార్ మిడ్‌ఫీల్డర్ విక్టర్ వెగ్‌సెజ్‌కు అత్యధికంగా 40 లక్షల రూపాయలు లభించాయి. పంజాబ్‌కు చెందిన సూర్మా హామీ క్లబ్ విక్టర్‌ను కొనుగోలు చేసింది. 28 ఏళ్ల విక్టర్ బెల్జియం తరపున ఇప్పటి వరకూ 175 మ్యాచ్‌లు ఆడాడు. 2020 టోక్యో ఒలింపిక్స్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన బెల్జియం జట్టులో, 2018 ప్రపంచ కప్ సాధించిన బెల్జియం జట్టులో విక్టర్ కీలక సభ్యుడుగా వ్యవహరించాడు. ఇక నెదర్లాండ్స్‌కు చెందిన థియరీ బ్రింక్‌మన్, అరుధర్ వాన్ డోరెన్‌లను కళింగ లాన్సర్స్ జట్టు వరుసగా 38 లక్షల రూపాయలకు, 32 లక్షల రూపాయలకు సొంతం చేసుకుంది. భారత్ యువ ఆటగాడు మొరాంగ్‌థేమ్ రబిచంద్రను కళింగ లాన్సర్స్ జట్టు 32 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఇక భారత్‌కే చెందిన అంగద్‌బీర్ సింగ్‌ను కళింగ లాన్సర్స్ జట్టు 26 లక్షల రూపాయలకు, రాజిందర్‌ను 23 లక్షల రూపాయలకు హైదరాబాద్ తుపాన్స్ జట్టు కైవసం చేసుకుంది.



# మరో పోరుకు టీమిండియా సిద్ధం

### నేటి నుండి న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్

**ఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్ చేరడమే లక్ష్యంగా టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసిన రోహిత్ సేన, తదుపరి ఈ నెల 16వ తేదీ నుండి న్యూజిలాండ్‌తో జరిగే పోరులోనూ ఇదే తరహా ఫలితాన్ని పునరావృతం చేయాలని పట్టుదలగా ఉంది. ఇందుకోసం ఇప్పటికే భారత్ జట్టు ప్రాక్టీస్‌లో తలమునకలైంది. మరోవైపు శ్రీలంక గడ్డపై టెస్టుల్లో 0-2తో వైట్ వాష్ అయిన న్యూజిలాండ్ జట్టు కనీసం భారత్‌లోనైనా సత్తా చాలనే పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రోహిత్ సేన ప్రస్తుతం అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, న్యూజిలాండ్ ఆరో స్థానంలో ఉంది. టీమిండియా-న్యూజిలాండ్ మధ్య జరిగే టెస్టు సిరీస్‌లో తొలి టెస్టు ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకూ బెంగుళూరు చిన్నస్వామి స్టేడియంలోను, రెండో టెస్టు 24 నుండి 28 వరకూ పుణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలోను, మూడో టెస్టు నవంబరు 1 నుండి 5వ తేదీ వరకూ ముంబైలోని వాఖండే స్టేడియంలోను మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మూడు టెస్టులు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జరుగుతాయి.



# న్యూజిలాండ్‌తో భారత్ ఢీ

### 24 నుండి మహిళల వన్డే సిరీస్

**ఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో భాగంగా భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే సిరీస్ జరగనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వుమెన్స్ ఛాంపియన్‌షిప్ కింద ఈ సిరీస్ జరుగుతుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ వివరాలను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ ఈ నెల 24, 27, 29 తేదీల్లో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనుంది. మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమవుతాయి. వన్డే ప్రపంచ కప్‌కు ముందు భారత్‌కు ఈ సిరీస్ చాలా కీలకం కానుంది. మరికొద్ది నెలల్లో న్యూజిలాండ్ వన్డే వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇవ్వనుండి. కాగా తాజాగా మహిళల టీ20 వరల్డ్ కప్ మెగా టోర్నీలో భారత్ మహిళల జట్టు అనూహ్యంగా ఇంటిదారి పట్టింది. న్యూజిలాండ్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో వచ్చిన ఫలితాల ఆధారంగా భారత్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించకుండానే గ్రూప్ లీగ్ దశలోనే వెనుదిరిగింది. అంతు ముందుకు భారత్ ఆస్ట్రేలియా చేతిలో 9 పరుగుల స్వల్ప తేడాతో ఓడిపోవడంతో పాకిస్థాన్, న్యూజిలాండ్ మ్యాచ్ కీలకమైంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినట్లయితే పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న భారత్ సెమీస్‌కు వెళ్లి ఉండేది. అయితే పాకిస్థాన్‌పై 54 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. దీంతో మహిళల టీ20 వరల్డ్ కప్ పాయింట్ల పట్టికలో 3వ స్థానంలో ఉన్న న్యూజిలాండ్ రెండో స్థానానికి చేరడంతో భారత్ సెమీస్‌కు వెళ్లకుండానే కథ ముగిసింది.

# విదేశీ ఆటగాళ్లకు షాక్



### ఐపిఎల్ వేలానికి ముందు ఔట్

### ఊహించని ఫ్రాంచైజీల నిర్ణయం

**ఢిల్లీ:** త్వరలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజను ప్రారంభం కానుండగా, దీనికి ముందు ఆటగాళ్ల మెగా వేలం నవంబరులో నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇందుకోసం మొత్తం 10 ఫ్రాంచైజీలు తమ సన్నాహాలను ప్రారంభించాయి. ఈ వేలం దృష్ట్యా ఏ ఆటగాళ్లను రిటైన్ చేయాలి, ఎవరిని విడుదల చేయాలనే దానిపై ఫ్రాంచైజీలు జాబితాలను సిద్ధం చేస్తున్నాయి. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించేందుకు అన్ని ఫ్రాంచైజీలకు ఈ నెల 31వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. ఐపీఎల్ కొత్త నిబంధనల ప్రకారం అన్ని ఫ్రాంఛైజీలు తమ జట్లలో ఆరుగులు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవచ్చు. ఇందులో గరిష్టంగా ఐదుగురు క్యాప్డ్, ఇద్దరుఅన్ క్యాప్డ్ ప్లేయర్లను మాత్రమే ఉంచుకోవచ్చు. దీంతో మెగా వేలానికి ముందు విడుదల చేసే జాబితాలో ఐదుగురు దక్షిణాఫ్రికా ప్లేయర్లను ఫ్రాంచైజీలు చేర్చాయి. వారిలో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ ఎన్రిక్ నోర్కియాను ఢిల్లీ క్యాపిటల్స్ వదిలించుకునేందుకు సిద్ధమవుతోంది. ఢిల్లీ రూ.6.5 కోట్లకు నోర్కియాను కొనుగోలు చేసింది. కానీ అతని ప్రదర్శన సీజన్ తర్వాత సాధారణమైంది. ఐపీఎల్-2024లో నార్కియా ఆరు మ్యాచ్‌ల్లో 42 సగటు, ఎకానమీ రేటు 13.36 వద్ద కేవలం 7 వికెట్లు మాత్రమే తీశాడు. దీంతో అతని విడుదలకే ఢిల్లీ మొగ్గుచూపుతోంది. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్‌లో ఐడెన్ మార్క్రామ్, మార్కో జాన్సెన్ ఇరువురు విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. వీరిద్దరినీ ఇప్పుడు వదులు కోవడానికే సన్ రైజర్స్ నిర్ణయం తీసుకుంది. దక్షిణాఫ్రికా టీ20 కెప్టెన్ మార్క్రామ్ గత కొన్నేళ్లుగా సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు. దీనితో పాటు, అతను ఎస్ఎ20 లీగ్‌లో హైదారబాద్ ఫ్రాంచైజీ జట్టు తూర్పు కేఫ్‌కు కూడా కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే 2024 ఐపీఎల్‌లో అతని ప్రదర్శన జట్టుకు ప్రత్యేకమైనదిగా కనిపించ లేదు. మార్క్రామ్ 11 మ్యాచ్‌ల్లో ఒకే అర్ధ సెంచరీ, 220 పరుగులు మాత్రమే చేశాడు. ఇక ఇదే ఐపీఎల్‌లో దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలింగ్, ఆలౌరౌండర్ మార్కో జాన్సెన్ ప్రదర్శన కూడా ప్రత్యేకంగా ఏమీ లేదు. అతని నిరాశ పరిచే ప్రదర్శనను పరిగణలోకి తీసుకుని హైదరాబాద్ ఫ్రాంచైజీ మెగా వేలానికి ముందే సాగనంపనుంది. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లో హైదరాబాద్ తరపున మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడగా, ఇందులో ఒకే ఒక వికెట్ మాత్రమే తీసుకోగా, బ్యాటింగ్‌లో 18 పరుగులకే పరిమితమయ్యాడు. ఇప్పుడు సన్ రైజర్స్ ఫ్రాంచైజీ ఈ ఇరువురి విదేశీ ఆటగాళ్లను బయటకు పంపుతోంది. అలాగే దక్షిణాఫ్రికాకు చెందిన లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ నాంద్రే బెర్గర్ రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ద్వారా ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో అరంగేట్రం చేశాడు. నాంద్రేను వేలంలో రాజస్థాన్ రూ.50 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ సీజనులో ఈ బౌలర్ రాజస్థాన్ తరపున ఆరు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతను 20.71 సగటు, 8.52 ఎకానమీతో 7 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఇక దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ ఈ సీజనులో ముంబై ఇండియన్స తరపున మంచి ప్రదర్శన చేశారు. ఈ సీజనులో అతను 10 మ్యాచ్‌లు ఆడి 26.23 సగటుతో 13 వికెట్లు పడగొట్టాడు. అతని అత్యుత్తమ ప్రదర్శన 4/34గా నిలిచింది. అయితే ఇతనిని విడుదల చేయాలా వద్దా అనే సందిగ్ధంతో రాజస్థాన్ ఉంది.



# రంజీట్రోఫీలో విదర్భ విజయం

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ టోర్నీ సీజన్‌ను ఆంధ్ర జట్టు ఓటమితో ఆరంభించింది. మాజీ ఛాంపియన్ విదర్భ జట్టుతో నాగ్‌పూర్‌లో ముగిసిన గ్రూప్ బి తొలి రౌండ్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు 74 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. కాగా 318 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి ఆంధ్రా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 86.4 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోరు 1 వికెట్ నష్టానికి 79 పరుగులతో చివరి రోజు ఆటను కొనసాగించిన ఆంధ్ర జట్టు ఒక దశలో ఒక వికెట్ నష్టానికి 177 పరుగులతో పటిష్టంగా కనిపించింది. అయితే ఓపెనర్ అభిషేక్‌రెడ్డి 78 పరుగులు, 5 ఫోర్లు, 1 సిక్స్, షేక్ రషీద్ 74 పరుగులు, 7 ఫోర్లు చేసి 12 పరుగుల వ్యవధిలో ఔట్ కావడంతో ఆంధ్రా జట్టు పతనం మొదలైంది. కెప్టెన్ రికీ భుయ్ 26 పరుగులు, 1 ఫోర్, 1 సిక్స్, శశికాంత్ 25 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో కాస్త పోరాడినా కేఎస్ భరత్ 2 పరుగులు, అశ్విన్ హెబర్ 3 పరుగులు చేసి నిరాశ పరిచారు. విజయ్, లలిత్ మోహన్, సత్యనారాయణరాజు ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌడ్ అయ్యారు. చివరిగా వికెట్‌గా శశికాంత్ వెనుదిరిగాడు. విదర్భ జట్టు బౌలర్లు ఆదిత్య ధాకరే 4/47, హర్ష దూబే 4/69, అక్షయ్ వాఖరే 2/71తో ఆంధ్ర జట్టు పతనాన్ని శాసించారు.

## వాణిజ్యం

# ఇక భారత్‌లోనే డేటా సెంటర్లు: ఆకాశ్ అంబానీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ యేడాది ఢిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. ఆత్మనిర్బర్‌లో భాగంగా డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా ప్రతి రంగంలోనూ ముందు కెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటి సారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటిఎస్ఎ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3వేల మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. ది ఫ్యూచర్ ఈ నౌ థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కిపైగా దేశాల నుంచి 400కుపైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సింధియా దేశీయ టెలికం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీలో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జి నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వంచర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.



# భారీ సంఖ్యలో వాట్సప్ ఖాతాలపై నిషేధం..

**ముంబై, అక్టోబరు 15:** మెటాకు చెందిన మెసేజింగ్ యాప్ వాట్సప్‌ను మనదేశంలో కోట్లాది మంది వినియోగిస్తున్నారు. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు దీన్ని అడ్డాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా మోసాలు విపరీతంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో ఖాతాలపై వాట్సప్ నిషేధం విధించింది. ఒక్క ఆగస్టులోనే సుమారు 80 లక్షల ఖాతాలను బ్యాన్ చేసింది. తమ ప్రైవసీ పాలసీని ఉల్లంఘించినందుకుగానూ ఈచర్యలు చేపట్టినట్లు వాట్సప్ తెలిపింది. ఐటి యాక్ట్, 2021 నిబంధనలను అనుసరించిఆగస్టు నెలలో భారీ సంఖ్యలో ఖాతాలపై నిషేధం విధించినట్లు వాట్సప్ తెలిపింది. మొత్తం 84.58 లక్షల ఖాతాలపై చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ఇందులో సుమారు 16.61 లక్షల ఖాతాలను ముందు జాగ్రత్త చర్యగా బ్యాన్ చేశామని తెలిపింది. మోసానికి ఆస్కారం ఉండే బల్క్ మెసేజ్‌లు లేదా అసాధారణ మెసేజ్‌లను వాట్సప్ తన ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా ముందుగానే గుర్తించి ఈ చర్యలు చేపట్టింది. అలాగే ఆగస్టు నెలలో గ్రీవెన్స్ మెకానిజం ద్వారా యూజర్ల నుంచి 10,707 ఫిర్యాదులు అందినట్లు వాట్సప్ వెల్లడించింది. వాట్సప్ టర్మ్స్ అండ్ కండీషన్లను ఉల్లంఘించినందుకుగానూ వాట్సప్ ఈ తరహా చర్యలు తీసుకుంటుంది. మోసం లేదా తప్పుడు సమాచారం చేరవేతకు బల్క్, స్పామ్ మెసేజులుపంపించడం నిబంధనలకు విరుద్ధం స్థానిక చట్టాలకు వ్యతిరేకంగా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా వాట్సప్ చర్యలు తీసుకుంటుంది. అనుచిత ప్రవర్తన, వేధింపులు వంటి విషయాల్లో యూజర్ల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఖాతాలను వాట్సప్ బ్యాన్‌చేస్తుంటుంది.




# త్వరలో మేడిన్ ఇండియా మొబైల్స్: మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఢిల్లీలోని భారత్ మండ పంలో వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 కార్యక్రమాన్ని ప్రారం భించిన ప్రధాని మోడీ ఫోన్ల తయారీ గురించి ప్రస్తావించారు. సెమీకండక్టర్ విభాగంలో పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పిన ఆయన త్వరలోనే పూర్తిగా మేడిన్ ఇండియా మొబైల్స్ తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మొబైల్ తయారీ యూనిట్లు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. 2014లో కేవలం రెండు మొబైల్ తయారీ యూనిట్లు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 200కి చేరిందన్నారు. ఇంతకుముందు ఫోన్లకు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు ఏకంగా ఆరు రెట్లు మొబైల్స్‌ను ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచ దేశాలకు మేడిన్ ఇండియా మొబైల్స్ అందించాలని చూస్తున్నాం. సెమీ కండక్టర్స్ రంగంలో భారీ పెట్టుబడులు పెడు తున్నాం అని మోడీ వెల్లడించారు. ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయన్నారు. సాంకేతి కత వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మంచి కోసమే వినియోగించాలని హితవు పలికారు.




# టాటా గ్రూప్ నుంచి 5 లక్షల ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** రాబోయే ఐదేళ్లలో తయారీ రంగంలో టాటా గ్రూప్ 5 లక్షల ఉద్యోగాలుసృష్టించబోతోందని ఆ గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు. సెమీ కండక్టర్, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీ, సంబంధిత రంగాల్లో ఈ ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఇండియన్‌ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సింపోజియంలో ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడారు. తయారీరం గంలో పెద్దఎత్తున ఉద్యోగ సృష్టి జరగకుండా అభివృద్ధి చెందిన దేశంగా మారడం అంత సులువు కాదని చెప్పారు. సెమీ కండక్టర్, ప్రెసిషన్ మాను ఫాక్చరింగ్, అసెంబ్లీ, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీలు, సంబంధిత రంగాల్లో టాటా గ్రూపు పెట్టుబడులు రాబోయే ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు సృష్టించబోతోందని చంద్రశేఖరన్ అన్నారు. అస్సోంలోని సెమీ కండక్టర్ ప్లాంట్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలకు సంబంధించి పలు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ ప్లాంట్ల వల్ల పర్యావరణ వ్యవస్థలో మరిన్ని చిన్న చిన్న పరిశ్రమలు కూడా ఏర్పాటు కానున్నాయని చెప్పారు. తయారీ రంగంలో ఈ స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగాలంటే ప్రభుత్వ సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ వంటి తయారీ రంగాల్లో వచ్చే ప్రతీ ఉద్యోగానికి పరోక్షంగా 8-10 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రశేఖరన్ చెప్పారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు సూచీలను పడేశాయి. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ఆయిల్ రిఫైనింగ్, పెయింట్స్ స్టాక్స్ మాత్రం రాణించడం విశేషం. చివరికి సెన్సెక్స్ 152.93 పాయింట్లు నష్టపోయి 81,820.12 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 70.60 పాయింట్ల నష్టంతో 25,057.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.04గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# గూగుల్ 'న్యూక్లియర్ పవర్' కొనుగోలు!

**ముంబై, అక్టోబరు 15:** ప్రపంచ దిగ్గజ సంస్థ గూగుల్ తన కృత్రిమమేధ వ్యవస్థలకు అవసరమయ్యే ఎనర్జీ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. భవిష్యత్తులో సంస్థ అవసరాలు తీర్చడానికి వీలుగా స్మాల్ మాడ్యులర్ న్యూక్లియర్ రియాక్టర్ల నుంచి విద్యుత్ కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంది. ప్రపంచంలోనే ఒక కార్పొరేట్ సంస్థ ఈ మేరకు వివిధ ఎస్ఎంఆర్‌ల నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవడం ఇది మొదటి సారి కావడం విశేషం. గూగుల్ సంస్థ కైరోస్ పవర్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపింది. 2030 నాటికి కైరోస్ పవర్‌కు చెందిన ఎస్ఎంఆర్ ద్వారా విద్యుత్ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పింది. 2035 నాటికి మరిన్ని రియాక్టర్‌లను అందు బాటులోకి తీసుకొచ్చే దిశగా పనిచేయాలని నిర్ణయించింది. ఈ ఒప్పందం లోని అంశాల అమలు తుది దశ చేరేనాటికి ఆరు నుంచి ఏడురియాక్టర్ల ద్వారామొత్తం 500 మెగావాట్ల విద్యుత్‌ను గూగుల్ కొనుగోలు చేయనుంది. అందుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, ఏ ప్రాంతంలోని రియాక్టర్ల నుంచి కొనుగోలు చేయబోతున్నారో మాత్రం తెలియ చేయలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14